

2వ పేజీలో...

## ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ ఇలా త్రిపాఠి

వైద్య సౌకర్యాలపై ఆరా


# నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శనివారం 18, జనవరి 2025 16 పేజీలు





2 లో..



# గ్రామాల్లో.. స్థానిక సందడి

## బ్యాలెట్ పత్రాల ముద్రణ ప్రారంభం

**ప్రభాతవార్త, నడిగూడెం (సూర్యాపేట) :** గ్రామాల్లో స్థానిక ఎన్నికల సందడి ప్రారంభమైంది. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలను నిర్వహించే అవకాశాలు మెండుగా కనిపించడంతో ఎన్నికల సంఘం కూడా ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఏర్పాట్లు సిద్ధం చేసుకుంటుంది. ఇప్పటికే తుది ఓటర్ల జాబితాను విడుదల చేశారు. పోలింగ్ కేంద్రాలను సిద్ధంగా ఉంచారు. బ్యాలెట్ పత్రాల ముద్రణ ప్రారంభమైంది. సర్పంచుల ఎన్నికల నోటిఫికేషన్ విడుదల నాటికి బ్యాలెట్ పత్రాల ముద్రణ పూర్తిస్థాయిలో చేసేలా ఎన్నికల సంఘం చర్యలు తీసుకుంటుంది.




సర్పంచ్, వార్డు సభ్యుల అభ్యర్థులకు ఏఏ గుర్తులు కేటాయించాలో ఇప్పటికే నిర్ణయించారు. బ్యాలెట్ పత్రాలకు సంబంధించి రంగులను కూడా నిర్ణయించారు. ఫిబ్రవరి మాసంలో ఎన్నికలు జరుగుతాయని బలంగా వాయిస్ వినిపిస్తుంది. ప్రభుత్వం కూడా ముందుగా

- సర్పంచ్, వార్డు సభ్యుల అభ్యర్థుల గుర్తుల నిర్ణయం
- రిజర్వేషన్లపై కొరవడిన స్పష్టత
- నామినేటెడ్ పదవుల భర్తీపై ఫోకస్
- ఈనెల 27న ముగియనున్న మునిసిపాలిటీల పాలకవర్గాల పదవీకాలం
- ఇక వరుస స్థానిక ఎన్నికలు

# బట్టబయలవుతున్న.. రియల్ మాఫియా భాగోతాలు



- అక్రమార్కులకు బిగుస్తున్న ఉచ్చులు
- కూపీ లాగే పనిలో నిమగ్నమైన జిల్లా కలెక్టర్
- అడ్డదారులు తొక్కిన అధికారుల గుండెల్లో పరిగెడుతున్న రైళ్ళు
- తవ్విన కొద్దీ వెలుగులోకి వస్తున్న అక్రమాలు

**భువనగిరి, ప్రభాతవార్త :** రియల్ మాఫియా బాగోతాల చిట్టాలు బట్టబయలు అవుతుండడంతో యాదాద్రి భువనగిరి జిల్లాలో అక్రమార్కుల గుండెల్లో రైళ్ళు పరిగెడుతున్నాయి. రాజధానికి సమీపంలోనే యాదాద్రి భువనగిరి జిల్లా ఉండడంతో రియల్ మాఫియా ఈ జిల్లాపై కన్నేసి చట్టంలోని లొసుగులను అడ్డం పెట్టుకుని కొంతమంది అధికారులకు అమ్యామ్యాలు ఇస్తూ అక్రమంగా రియల్ వ్యాపారాన్ని కొనసాగిస్తూ కోట్లకు పడగలెత్తుతున్నారు.

ఫామ్ ల్యాండ్ ముసుగులో అనధికారిక వెంచర్లను నిర్వహిస్తూ ప్రభుత్వ నిబంధనలను తుంగల్లో తొక్కుతున్న రియల్ మాఫియా బాగోతాలు రైతు భరోసా పథకం అమలులో భాగంగా క్షేత్రస్థాయి భూముల పరిశీలనకు వెళితే అధికారులకు అడ్డంగా దొరికిపోతున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో 2017 నుంచి జనవరి మొదటి వారం వరకు సుమారుగా 468 వెంచర్ల నిర్వహకులు ప్రభుత్వం నుంచి అనుమతులు పొంది సుమారుగా 2917 ఎకరాల్లో రియల్ఎస్టేట్ కొనసాగుతున్నట్లు అధికారుల గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ఇదిలా ఉండగా ... జిల్లాలో 1025 వెంచర్లలో 10 శాతం

2వ పేజీలో...





# ఏసీబీ వలలో డిండి ఆర్ఐ శ్యామ్ నాయక్

- లంచం ఇవ్వందే కళ్యాణ లక్ష్మి ఫైల్‌పై సంతకం పెట్టకుండా మొరాయింపు
- విసిగిపోయి ఏసీబీని ఆశ్రయించిన బాధితుడు

**డిండి, జనవరి 17, ప్రభాతవార్త**

కళ్యాణలక్ష్మి ఫైల్‌పై సంతకం పెట్టకుండా పలుమార్లు బ్రతిమిలాడిన కనికరించని డిండి రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్యాంనాయక్. శుక్రవారం రోజున ఉదయం హైదరాబాద్ హస్తినాపూర్ లోని ఆయన నివాసంలో రూ.5వేల లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఇందుకు సంబంధిం చిన వివరాల ప్రకారం డిండి మండల పరిధిలోని పడమటి తండాకు చెందిన



2 లో..

# మఠంపల్లిలో భూముల సర్వేను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

**మఠంపల్లి జనవరి 17 ప్రభాతవార్త**

మఠంపల్లి మండలంలోని పెదవీడు, చౌటపల్లి గ్రామాలలో జరుగుతున్న సర్వేను ఆకస్మికంగా తనిఖీ చేశారు జిల్లా కలెక్టర్ తేజస్ లాల్ పవార్. శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన ఆహార



2వ పేజీలో...

# గ్రామాల్లో స్థానిక సందడి

**(మొదటి పేజీ తరువాయి..)**

గ్రామపంచాయతీ ఎన్నికలను నిర్వహించాలని దృఢ సంకల్పంతో ఉంది. 2024 జనవరి 31న సర్పంచుల పదవీకాలం ముగిసింది. అదే సంవత్సరం ఫిబ్రవరి 2 నుంచి గ్రామపంచాయతీలు అన్ని ప్రత్యేక అధికారుల పాలనలోకి వెళ్లాయి. సంవత్సర కాలం నుండి గ్రామాలు ప్రత్యేక అధికారుల పాలనలో కొనసాగుతున్నాయి. దీంతో తప్పనిసరిగా ఎన్నిక లు నిర్వహించాలని ప్రభుత్వము కంకణం కట్టుకుంది. మండల ప్రజా పరిషత్ లకు 2024 జూలై మూడవ తేదీన, జిల్లా ప్రజా పరిషత్లకు అదే సంవత్సరం జూలై 4న పదవీ కాలము ముగిసింది. ఎంపీపీ, జడ్పీటిసి ఎన్నికలు కూడా గ్రామపంచాయతీ ఎన్నికల అనంతరము నిర్వహించేందుకు ప్రభుత్వము సిద్ధమవుతుంది. ప్రస్తుతము మండల, జిల్లా ప్రజా పరిషత్తులు కూడా ప్రత్యేక అధికారుల పాలనలో కొనసాగుతున్నాయి. మున్సిపాలిటీలకు ఈనెల 27న పదవీ కాలము ముగియనుంది. ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాలకు కూడా ఫిబ్రవరిలో పదవీకాలం ముగుస్తుంది. దీంతో వరుస ఎన్నికలు జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వము ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు పథకాలన్నీ అమలకు శ్రీకారం చుట్టి స్థానిక పోరుకు సిద్ధమయ్యేందుకు కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకుంది. ఈనెల 26న ప్రతిష్టాత్మకమైన నాలుగు పథకాలను అమలు చేసేందుకు శ్రీకారం చుడుతుంది. స్థానిక ఎన్నికల నేపథ్యంలోనే ప్రభుత్వము పథకాలను అమలు చేసేందుకు చర్యలు చేపట్టిందని ప్రచారము ముమ్మరంగా జరుగుతుంది. ప్రతిపక్ష పార్టీలు కూడా ఇదే ప్రచారాన్ని చేస్తున్న సంగతి తెలిసిందే. కాగా నామినేటెడ్ పదవులను కూడా భర్తీ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వము చర్యలు తీసుకుంటుంది. కాంగ్రెస్ పార్టీ ఢిల్లీ పెద్దలు కూడా నామినేటెడ్ పోస్టుల భర్తీకి గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో ఈ నెలాఖరు నాటికి పోస్టులను భర్తీ చేసేలా ప్రణాళిక బద్ధంగా రాష్ట్ర ప్రభుత్వము ముందుకు సాగుతుంది. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు పూర్తయి ప్రభుత్వము ఏర్పడిన నాటి నుండి నామినేటెడ్ పోస్టులపై ఎంతోమంది కాంగ్రెస్ నాయకులు ఎదురుచూస్తున్నారు. మొదటినుంచి పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తూ శాసనసభ, లోక్సభ, ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థులకు గెలుపుకు ఎంతగానో కృషి చేశారు. వారంతా నామినేటెడ్ పోస్టుల కోసం కొంతకాలంగా ఎదురుచూస్తున్న నేపద్యంలో ప్రభుత్వము వారికి న్యాయం చేయాలనే ఉద్దేశంతో ఉంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా నామినేటెడ్ పోస్టుల భర్తీకి సిద్ధంగా ఉన్నారు. పార్టీని నమ్ముకొని మొదటి నుంచి పని చేస్తున్న వారికి పదవులను కట్టబెట్టి స్థానిక సంస్థల ఎన్నికల్లో వారి సేవలను ఉపయోగించుకునేలా రాష్ట్ర కాంగ్రెస్ అధిష్టానం ప్రయత్నిస్తుంది. పదవులను ఇస్తే మరింత ఉత్సాహంగా వారు స్థానిక ఎన్నికల్లో పనిచేస్తారు. అభ్యర్థుల గెలుపుకు సర్వశక్తులు ఒడ్డుతారు. ఇప్పటికే వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్లు, దేవాలయ కమిటీలను మరికొన్ని చైర్మన్ పదవులను భర్తీ చేసిన సంగతి మిగిలినవి కూడా ఈ నెల కర్ణాటక భర్తీ చేయనున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్కు ముందుగానే సూర్యాపేటలో రాహుల్ గాంధీతో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసేలా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కృషి చేస్తున్నారు. పార్టీలో మరింత జోష్ నింపేందుకు చర్యలు తీసుకుంటున్నారు. కాగా సూర్యాపేట జిల్లాలో 475 గ్రామపంచాయతీలు 23 జడ్పిటిసిలు 235 ఎంపీటీసీలు ఉన్నాయి. నల్లగొండ జిల్లాలో 844 గ్రామపంచాయతీలు 31 జడ్పిటిసిలు 350 ఎంపీటీసీలు ఉన్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో 427 గ్రామపంచాయతీలు 17 జెడ్పిటిసిలు 177 ఎంపీటీసీలు ఉన్నాయి. రిజర్వేషన్లు మారుతాయని కొంతకాలంగా ప్రచారం జరుగుతుంది. స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి రిజర్వేషన్ల విషయమై నేటికి స్పష్టత లేదు. సర్వత్ర చర్చనీయాంశమైంది. రిజర్వేషన్లకు సంబంధించి ప్రభుత్వం కూడా మోనంగానే ఉంది. కుల గణన కూడా దీంతో రిజర్వేషన్లు మారుతాయని చర్చ జరుగుతుంది. కులగనన్న ప్రకారం రిజర్వేషన్లు ప్రకటించే అవకాశం కనిపిస్తుంది. రిజర్వేషన్ల నిర్ణయం తర్వాతే నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు.ఎన్నికల సంఘం మాత్రం ఎన్నికలకు సంబంధించి తమ పరిధిలోని పనులు చక చక చేసుకుంటూ వెళ్తున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 19 మున్సిపాలిటీలు ఉన్నాయి. మున్సిపాలిటీల పాలకవర్గాల పదవీ కాలము ఈనెల 27 తో ముగియనుంది. దీంతో స్థానిక సంస్థల ఎన్నికలు కాగానే మున్సిపాలిటీల ఎన్నికలు జరుగుతాయని ఉద్దేశంతో ఆశావాహులు పరుగులు పెడుతున్నారు. ఇప్పటినుంచి వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. ఇది ఇలా ఉండగా పంచాయతీ ఎన్నికలలో భాగంగా రాష్ట్ర ఎన్నికల కమిషన్ గుర్తులను ప్రకటించింది. బ్యాలెట్ పత్రాల ముద్రణ కు సన్నాహాలు చేస్తున్నారు. ఎన్నికల నోటిఫికేషన్ విడుదలయ్యే నాటికి బ్యాలెట్ పత్రాల ముద్రణ పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు. సర్పంచ్ అభ్యర్థులకు గులాబి రంగు వార్డు సభ్యుల అభ్యర్థులకు తెలుపు రంగు బ్యాలెట్ పత్రాలు సిద్ధం చేస్తున్నారు. సర్పంచ్ అభ్యర్థులకు ఉంగరం కత్తెర ఫుట్బాల్ బ్యాట్ బ్యాట్స్మెన్ స్టంప్స్ లేడీస్ పర్స్ టీవీ రిమోట్ టూత్ పేస్టు పాన్ చక్క డబ్బా బెండకాయ కొబ్బరి చెట్టు వజ్రం నల్లబోర్డు బకెట్ డోర్ హ్యాండిల్ చేతి కర్ర మంచం బిస్కెట్ జల్లెడ పలక టేబుల్ బ్యాటరీ నైట్ బ్రష్ పడవ చైన్ చెప్పులు గాలి బుడగ గుర్తులు ఇచ్చేందుకు నిర్ణయించారు. వార్డు సభ్యులకు విద్యుత్ స్తంభం, షటిల్, బీరువా, స్టూల్, పొయ్యి, గ్యాస్ సిలిండర్, గౌన్, గరాట, కుండ, ఇల, డిష్ ఆంటీ నా, మూకుడు, గాజు గ్లాసు, ఐస్ క్రీమ్, కవర్, కటింగ్ ప్లేయర్, హాకీ స్టిక్, కర్ర బంతి, నైట్ ట్రై, బూస్ట్ డబ్బా గుర్తులు కేటాయిస్తూ నిర్ణయించారు. పరిస్థితులను గమనిస్తున్న వివిధ పార్టీల నాయకులు గ్రామపంచాయతీ ఎన్నికలు త్వరలో జరిగే అవకాశం ఉండటంతో స్థానిక పోరుపై దృష్టి సారించారు. ఇప్పటికే మండల నియోజకవర్గ స్థాయిలో సమావేశాలు నిర్వహిస్తూ కార్యకర్తలను స్థానిక పోరుకు సిద్ధం చేస్తున్నారు. అధికార పార్టీ అభివృద్ధి పనులపై దృష్టి సారించింది. పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి స్థానిక పోరులో విజయం సాధించాలని అధికార పార్టీ నాయకులు వ్యూహాత్మకంగా ముందుకు సాగుతున్నారు.

# బట్టబయలవుతున్న రియల్ మాఫియా బాగోతాలు

**(మొదటి పేజీ తరువాయి..)**

భూములలో ప్రజల అవసరాల నిమిత్తం గ్రామ పంచాయతీలకు మాటిగేజ్ చేయాల్సి ఉన్నప్పటికి ఇందులో అధిక మొత్తంలో వెంచర్లను నిర్వహించే నిర్వాహకులు మాటిగేజ్ చేయకుండా ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కడమే కాకుండా క్షేత్రస్థాయిలోకి సంబంధిత అధికారులు తనిఖీలు చేయకుండా జిల్లా స్థాయి ఆ శాఖ ఉన్నతాధికారుల పైనే తీవ్ర ఒత్తిడి తీసుకు వస్తుండడంతో ఆ శాఖ ఉన్నతాధికారులు సైతం ముందు నుయ్యి ... వెనుక గొయ్యి అన్న చందనంగా పరిస్థితి తయ్యారైందన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. జిల్లాలో ప్రస్తుతం అధికారుల గణాంకాల మేరకు 511 అనధికారిక వెంచర్లు నిర్వహిస్తున్నట్లు తెలుస్తుంది. యాదాద్రి భువనగిరి జిల్లాలో 17 మండలాల పరిధిలో 421 గ్రామపంచాయతీల పరిధిలో కేవలం 468 వెంచర్లు మాత్రమే అనుమతులు పొంది తమ వ్యాపారాలను కొనసాగిస్తున్నట్లు గణాంకాలు వెల్లడిస్తున్నప్పటికి కొంతమంది రియల్ మాఫియా నిర్వహకులు ఫామ్‌ల్యాండ్ ముసుగులో తహసిల్దార్ కార్యాలయాల్లో కుంటలుగా రిజిస్ట్రేషన్ చేసుకుంటూ అనతికాలంలోనే అవే భూములకు నాలా కన్వర్షన్ పొందుతూ తిలా పాపం తలా పిరికెడు అన్న చందంనంగా వాటాలు పంచుకుంటూ నిబంధనలకు విరుద్ధంగా కొంతమంది సబ్ రిజిష్టర్‌లు ప్రభుత్వ నిబంధనలను గాలికి వదిలేస్తూ దొడ్డిదారిన రిజిస్ట్రేషన్ పర్వాలను కొనసాగిస్తున్నారన్న ఆరోపణలు, ఫిర్యాదులు, ఏకంగా ఆ శాఖ రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులకు ఫిర్యాదులు వెళ్ళాయి. ఈ విషయంపై ఏకంగా రాష్ట్ర విజిలెన్స్ ఎన్స్‌ఫోర్స్‌మెంట్ శాఖ నిబంధనలకు విరుద్ధంగా రిజిస్ట్రేషన్ చేయడమే కాకుండా ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టిన అధికారుల నిర్వాకంపై కొరడా ఝులిపించేందుకు కూపీ లాగుతున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. ఇదిలా ఉండగా ... ప్రస్తుతం జిల్లాలో చౌటుప్పల్ మండలంలోని తుఫ్రాన్‌పేట, ఎల్లగిరి, పంతంగి, మల్కాపురం, అంకిరెడ్డి గూడెం, ధర్మోజిగూడెం, ఆలేరు మండలంలో శ్రీనివాసపురం, కొలనుపాక, రాఘవాపురం, యాదగిరిగుట్ట మండలంలోని భంగపల్లి, తాళ్ళగూడెం, సైదాపురం, రామాజీపేట, మాసాయిపేట, మల్లాపూర్, మైలారంగూడెం, దాతరపల్లి, మోటకొండూర్ మండలంలో ఇక్కుర్తి, ఇల్వాన్ పురం, ఆరెగూడెం, పోచంపల్లి మండలంలో జలాల్‌పురం, దేశ్‌ముఖ్, బీ.బీ.నగర్ మండలం, నెమరగోముల, మగ్దుంపల్లి, కొండమడుగు, జీయపల్లి, జైనపల్లి, గూడూరు, బీ.బీ.నగర్ గ్రామాల్లో అనధికారిక వెంచర్లను నిర్వహిస్తూ కొంతమంది రియలేస్టేట్ వ్యాపారులు కోట్లల్లో ప్రభుత్వ ఆదాయాన్ని గండి కొడుతూ రిజిస్ట్రేషన్‌ల పర్వాన్ని కొనసాగిస్తు న్నారని రాష్ట్ర రిజిస్ట్రేషన్‌ల స్టాంపుల శాఖ ఉన్నతాధికారులకు ఫిర్యాదులు వెళ్ళాయి. గత రెండు రోజులుగా జిల్లా వ్యాప్తంగా రైతు భరోసా అమలులో భాగంగా క్షేత్రస్థాయిలోని వ్యవసాయ భూములను తనిఖీ చేస్తున్న అధికారుల బృందాలకు రియల్ మాఫియా చేస్తున్న అక్రమాల పర్వాలు చిక్కుతుండడంతో దొడ్డిదారిన అక్రమ రిజిస్ట్రేషన్‌లను కొనసాగిస్తున్న అనధికారిక వెంచర్ల నిర్వహకుల గుండెల్లో రైళ్ళు పరిగెడుతున్నాయి. జిల్లా వ్యాప్తంగా మరో వారం రోజుల్లో ఏ మేరకు నిబంధనలను విస్మరించి ఫామ్‌ల్యాండ్ ముసుగులో ఓపెన్ ప్లాట్‌లుగా రియల్‌దందా నడిపిన అక్రమార్కులతో పాటు నిబంధనలకు విరుద్ధంగా పట్టాల మార్పిడి చేసిన అధికారుల బాగోతాలతో పాటు అనేక అక్రమాలు బయట పడే అవకాశాలు పుష్కలంగా కనిపిస్తు న్నాయి. ఈ అక్రమాల పర్వంపై జిల్లా కలెక్టర్ గత రెండు రోజులుగా ప్రతి మండలంలో పర్యటిస్తూ రియల్ మాఫియా అక్రమాల పర్వాన్ని స్వయంగా తెలుసుకుంటూ ప్రత్యేక నివేదికలు తయారు చేస్తున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది.

# ఏసీబీ వలలో డిండి ఆర్ఐ

**(మొదటి పేజీ తరువాయి..)**

బాధితుడు తన కూతురు వివాహమై 2 సంవత్సరాలు పూర్తికావస్తుంది సంవత్సరం క్రితం కళ్యాణలక్ష్మీ ఫైల్ ఆర్ఐ కు బాధితులు అప్పగించారు. అప్పటినుంచి నేటి వరకు ఫైలు ముందుకు పోకపోగా రూ.10,000లు లంచం డిమాండ్ చేశారు. బాధితుడు తాను ఆటో డ్రైవర్ని ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నానని, తన దగ్గర మీరు అనుకున్నంతగా నేను ఇచ్చుకోలేనని పలుమార్లు బ్రతిమిలాడిన ప్రయోజనం లేకపోయింది. దీంతో విసిగిపోయిన బాధితుడు ఈనెల 9వ తారీఖున ఏసీబీ నల్గొండ ఆఫీసులో పిటిషన్ ఇవ్వడంతో వారు ఎంక్వయిరీ చేసి శుక్రవారం రోజున ఉదయం 8:15 నిమిషాలకు హైదరాబాదులోని హస్తినాపూర్లో ఆర్ఐ శ్యాం నాయక్ ఇంట్లో 5000 రూపాయలు లంచం తీసుకుంటూ నల్గొండ రేంజ్ డిఎస్పి ఎసిబి ఎం.జగదీష్ చందర్ ఆధ్వర్యంలో రెడ్ హ్యాండెడ్ గా పట్టుకోవడం జరిగింది. వారి వెంట నల్గొండ ఏసీబీ రేంజ్ ఇన్స్పెక్టర్స్ బి.వెంకటరావు, బి.రామారావు, రంగారెడ్డి రేంజ్ ఇన్స్పెక్టర్ కే.సుజిత పంచులు ఇతర ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

# మఠంపల్లిలో భూముల సర్వేను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

భద్రత కార్డులు, ఇందిరమ్మఇండ్లు, లబ్ధిదారుల ఎంపికకు జరుగుతున్న సర్వే ను కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు దీనిలో భాగంగా పెదవీడు, చౌటపల్లి గ్రామాలలో రైతు భరోసా పథకంలో భాగంగా రైతులకు సంబంధించిన పట్టా భూములను, అసైన్డ్ స్థలాలను పరిశీలించారు. పెదవిడిలోని 252, 253, 540 సర్వే నెంబర్లలో ఉన్న మైనింగ్ లీస్ ఏరియా అలాగే విశ్వంబరా సిమెంట్ భూములను కలెక్టర్ ఆకస్మికంగాపరిశీలించారు. 252,253, లో ఉన్న రైతులు వ్యవసాయం చేసుకుంటున్న భూములను అలాగే వ్యవసాయం చేయని భూములను కలెక్టర్ పరిశీలించారు. చౌటపల్లి లోని 875 సర్వే నెంబర్లు లావుణి పట్టా భూములను కలెక్టర్ పరిశీలించారు. సర్వేనెంబర్ 540 లోని వ్యవసాయ,వ్యవసాయేతర భూములను కూడా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి లబ్ధిదారుల వివరాలను జాగ్రత్తగా పరిశీలించి అవసరమైన డేటాను సక్రమంగా నమోదు చేయాలని అధికారులకు ఆదేశించారు. ఎటువంటి తప్పిదాలు జరగకుండా చూడాలని కలెక్టర్ పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేటట్లుగా బాధ్యతగా, పారదర్శకంగా సర్వే నిర్వహించాలని ఆదేశించారు. సర్వేనెంబర్ 252, 253, 540 సర్వే నెంబర్లలో కొంత సాగు చేయని భూమిని గుర్తించినట్లుగా కలెక్టర్ పేర్కొన్నారు. సాగు చేయని భూములు కూడా రైతుబంధు పొందినట్లుగా క్షేత్ర పరిశీలనలో పరిశీలించడమైనదని సర్వే పూర్తి అయిన దతుపరి తగు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారుఈ కార్యక్రమంలో ఆర్డిఓ శ్రీనివాసులు, తాసిల్దార్ మంగ, డిప్యూటీ ల్యాండ్ సర్వేయర్ వంశీ, ఏ డి ఏ రవికుమార్ ,ఏఈఓ రమ్య, మండల సర్వేయర్ సమీర్, అధికారుల సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ ఇలా త్రిపాఠి

**దేవరకొండ, జనవరి 17, ప్రభాతవార్త:**
పట్టణంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని శుక్రవారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని మాత శిశు సంరక్షణ విభాగాన్ని ,క్యాజువాలిటీని, డయాలసిస్ విభాగాలను తనిఖీ చేసి అక్కడ సౌకర్యాలు, రోగుల వివరాలను సూపరింటెండెంట్ బి. మంగ్యా నాయక్ ద్వారా అడిగి తెలుసుకున్నారు. అంతేకాక ఆసుపత్రికి వస్తున్న రోగుల వివరాలను, అవుట్ పేషెంట్, ఇన్ పేషెంట్ రిజిస్టర్లను తనిఖీ చేసి పరిశీలించారు. ఆసుపత్రికి చికిత్స నిమిత్తం వచ్చిన రోగులతో ముఖాముఖి మాట్లాడి సమయానికి వైద్యులు ఆసుపత్రికి వస్తున్నారా ఎవరైనా మిమ్మల్ని వైద్యం కోసం డబ్బులు అడుగుతున్నారా వైద్య చికిత్సలు ఎలా అందిస్తున్నారు అని ఆరా తీశారు . ఆసుపత్రి సూపరింటిండెంట్, వైద్యులతో మాట్లాడుతూ ఆసుపత్రిలో అన్ని సౌకర్యాలు ఉన్నాయా ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడగగా,నీటి సమస్య ఉందని, సూపరింటిండెంట్ జిల్లా కలెక్టర్ దృష్టికి తెచ్చారు. దీంతోపాటు, రాత్రి సమయాల్లో కొంతమంది మద్యం తాగి ఆసుపత్రికి వస్తున్నారని అందువల్ల ఆస్పత్రి ఆవరణలో పోలీస్ అవుట్ పోస్ట్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేయగా, పోలీసు అధికారులతో మాట్లాడి పోలీస్ అవుట్ పోస్ట్ ఏర్పాటు చేస్తామని కలెక్టర్ తెలిపారు. అంతేకాక ఆసుపత్రిలో నెలకొన్న నీటి సమస్యను తక్షణమే తీర్చాలని మున్సిపల్ కమిషనర్ సుదర్శన్ ను ఆదేశించారు. ఆస్పత్రిలో ప్రసవాల సంఖ్య ఎలా ఉందని డాక్టర్ల పనితీరు తదితర విషయాలను అడిగారు. దేవరకొండ ప్రాంతంలో మొత్తం గిరిజనులు ఎక్కువగా ఉంటారని, వారందరికీ మంచి వైద్య సేవలు అందించాలని, ముఖ్యంగా దేవరకొండ పరిధిలో మాత, శిశు మరణాల సంఖ్య ఎక్కువగా ఉందని వీటిని తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని ఆమె డాక్టర్లను ఆదేశించారు. ఆసుపత్రిలోకి పశువులు, జంతువుల వంటివి రాకుండా గేటు వద్ద పశువుల ట్రాప్ ఏర్పాటు చేస్తామని చెప్పారు.అనంతరం జిల్లా కలెక్టర్ దేవరకొండ మున్సిపల్ పరిధిలోని తాటికోల్ రోడ్ లో నిర్వహిస్తున్న రేషన్ కార్డుల సర్వే ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా సర్వే ఎలా చేస్తున్నారని సర్వే బృందాలతో అడిగి తెలుసుకున్నారు .రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించిన మేరకు నూతన రేషన్ కార్డులకు అర్హత ఉన్న వాటిని ఎంపిక చేయాలని, ప్రత్యేకించి అర్హత జాబితా తయారులో ఆదాయం, ఇతర అన్ని అంశాలను పరిగణలోకి తీసుకొని అర్హులైన వారిని మాత్రమే ఎంపిక చేసే విధంగా చూడాలని ఆమె ఆదేశాలు జారీ చేశారు దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి, ఏరియా ఆసుపత్రి సూపరింటిండెంట్ మంగ్తా నాయక్ ,తహసిల్దార్, తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు .

# వివిధ కేసులలో సీజ్ చేసిన గంజాయి దగ్ధం చేసిన పోలీసులు

**మఠంపల్లి జనవరి 17 ప్రభాతవార్త:**

జిల్లాలోని వివిధ కేసులలో పోలీసులు సీజ్ చేసిన గంజాయి మత్తు పదార్థాలు శనివారం మండలంలోని ఎన్సీఎల్ పరిశ్రమలోని కిలన్ లో దగ్ధం చేశారు జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ పర్యవేక్షణలోసూర్యాపేట జిల్లా పోలీసు సీజ్ చేసిన 483 కేజీల గంజాయి బూడిద చేశారు జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ అధ్వర్యంలో ప్రభుత్వ, కోర్టు ఉత్తర్వుల ప్రకారం నిర్వీర్యం. పర్యావరణ రక్షణ, ప్రజా ఆరోగ్యానికి హాని కలగకుండా జాగ్రత్తలు తీసుకున్నా రునాగర్జున సిమెంట్ ఫ్యాక్టరీ నందు గల కిలన్ అనే అత్యాధునిక సాధనంతో బూడిద చేసినట్లు వారు తెలిపారు44 కేసుల్లో స్వాధీనం చేసుకున్న 1 కోటి 20 లక్షల విలువగల 483 కేజీ గంజాయినీ ప్రభుత్వ, కోర్టు ఉత్తర్వుల మేరకు జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ అధ్వర్యంలో నాగర్జున సిమెంట్ ఫ్యాక్టరీ యాజమాన్యం, సిబ్బంది సహాయంతో ప్రభుత్వ సాక్షుల సమక్షంలో ఫ్యాక్టరీకి చెందిన 1000 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత కలిగిన కిల్లన్ అనే అత్యాధునిక సాదనంతో గంజాయిని నిర్వీర్యం చేసి బూడిద చేయడం జరిగినది అని డ్రగ్ డిస్పోజల్ కమిటీ చైర్మన్ ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ తెలిపినారు. ఈ ప్రక్రియకు పూర్తి స్థాయి భద్రత, రక్షణ చర్యలు తీసుకుని నిభందనలు పాటిస్తూ పర్యావరణానికి, ప్రజల ఆరోగ్యానికి హానికలగకుండ జాగ్రత్తలు తీసుకోవడం జరిగినది అని అన్నారు. అత్యంత భద్రత గల ప్రదేశం అయినందున ఇతరులను అనుమతించలేదు అన్నారు. ప్రజల ఆరోగ్యానికి, సామాజిక భద్రతకు భంగం కలగవద్దు అనే ఉద్దేశ్యంతో నిర్వీర్యం చేశామని తెలిపినారు. ఈ గంజాయిని జిల్లా లో గత సంవత్సర కాలంలో 15 పోలీస్ స్టేషన్ ల పరిధిలో 44 కేసుల్లో సీజ్ చేశామని తెలిపారుడ్రగ్స్ నివారణ అందరి సామాజిక బాధ్యత. డ్రగ్స్, గంజాయి వినియోగించడం వల్ల యువత భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు. డ్రగ్స్ రవాణా, వినియోగం నేరం అని ఎస్పి అన్నారు. గంజాయి నివారణ లో జిల్లా పోలీసు లు కృషి చేస్తున్నారుఅన్నారు. డ్రగ్స్ అమ్మకం, రవాణా, వినియోగం కు సంభందించి పోలీసులకు, డయల్ 100 కు సమాచారం ఇవ్వాలి అన్నారు. డగ్స్, గంజాయి వియోగించే వారిని, వ్యాపారం చేసే వారిని గుర్తించి కౌన్సిలింగ్ ఇస్తున్నామని తెలిపినారు. తల్లిదండ్రులు పిల్లల అలవాట్లను గమనిస్తూ చెడు వ్యసనాలకు లోనవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ చైర్మన్ జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ గారు, అధనపు నాగేశ్వరరావు గారు, కమిటీ సభ్యులు సూర్యాపేట డివిజన్ దీలీశి రవి, కోదాడ డివిజన్ దీలీశి శ్రీధర్ రెడ్డి, మరియు దీదిళితీ దీలీశి మట్టయ్య, హుజూర్నగర్ ది। చరమంద రాజు, ఖీ। యాకూబ్, పంచులు పంచాయితీ సెక్రెటరీ లు బై సలీం, మామిడి స్వామి, విదిలి ఫ్యాక్టరీ సిబ్బంది ఉన్నారు

# ఉచిత పశువైద్య శరీరం

**నడిగూడెం, జనవరి 17, ప్రభాతవార్త**



మండలం లోని శ్రీరంగాపురంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరాన్ని నడిగూడెం సహకార సంఘం చైర్మన్ కొల్లు రామారావు శుక్రవారం ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహిస్తున్న ఉచిత శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శిబిరాలు అందు బాటులో ఉన్న నేపథ్యంలో రైతులు తమ పశువులకు ఎలాంటి వ్యాధులు సోకకుండా జాగ్రత్త పడటానికి ఉచిత శిబిరాలు ఉపయోగపడతాయన్నారు. కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది స్థానిక రైతులు పాల్గొన్నారు.

# మండల వాసికి డాక్టరేట్ ప్రధానం

**నడిగూడెం, జనవరి 17, ప్రభాతవార్త**



మండలం లోని చెన్నకేశవపురం గ్రామానికి చెందిన పేరెల్లి కోటి కి ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి వ్యాయామ విద్యా విభాగంలో హిస్టారికల్ డెవలప్మెంట్ ఆఫ్ కబడ్డీ ఇన్ ఇండియా విత్ ఏ స్పెషల్ రిఫరెన్స్ టు తెలంగాణ స్టేట్ స్టడీ అనే అంశంపై పరిశోధన చేశారు. ఉస్మానియా రిటైర్డ్ ప్రొఫెసర్ కే సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో పరిశోధన నిర్వహించి విజయవంతం చేసినందుకు గాను ఉస్మానియా విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రధానం చేసింది . తన పరిశోధన కు సహకరించిన కుటుంబ సభ్యులకు మరియు స్నేహితులకు ప్రత్యక్షంగా పరోక్షంగా తనకు సహకరించిన అందరికీ ధన్యవాదాలు తెలియజేశాడు. డాక్టరేట్ స్వీకరణ సందర్భంగా స్నేహితులు ,అధ్యాపకులు ,కుటుంబ సభ్యులు ,బంధుమిత్రుల అభినందించారు. మరిన్ని పరిశోధనలు చేసి డాక్టరేట్స్ సాధించాలని ఆకాంక్షించారు.

# షోరూంల డీలర్లు, యజమానులు రోడ్డుభద్రతపై అవగాహన కల్పించాలి

**జనగామ టౌన్, జనవరి 17 ప్రభాతవార్త :**

జాతీయరోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా శుక్రవారం జనగామ జిల్లాలో గల ట్రాక్టర్ షోరూమ్స్, కార్ల షోరూంలు, టువీలర్ షోరూం డీలర్లు, యజమానులతో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని జనగామ జిల్లా రవాణా అధికారాఇ జీవీ శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా రవాణాధికారి జీవి శ్రీనివాస్ గౌడ్‌రతోపాటు సమద్, కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు

# రోడ్డు ప్రమాదంలో రైల్వే ఉద్యోగి మృతి





**భువనగిరి రూరల్ జనవరి 17 ప్రభాతవార్త :** మండల పరిధిలోని అనాజిపురం స్టేజి వద్ద ద్విచక్ర వాహనాన్ని లారీ ఢీ కొట్టడంతో రైల్వే ఉద్యోగి మృతిచెందిన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలిలా వలిగొండ మండలం వెలువర్తి గ్రామానికి చెందిన బూడిద యాదగిరి(50) రైల్వే ఉద్యోగి కావడంతో శుక్రవారం డ్యూటీలో భాగంగా వెలువర్తి నుండి పగిడిపల్లి స్టేషన్ కు ద్విచక్ర వాహనంపై వెళుతుండగా మార్గ మధ్యలో అనాజిపురం స్టేజి వద్ద వెనుక నుండి అతివేగంగా వచ్చిన లారీ ఢీకొట్టడంతో తీవ్ర గాయాలు కాగా స్థానికుల సమాచారంతో108 వాహనంలో భువనగిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్య సేవల నిమిత్తం లాలాగూడ రైల్వే హాస్పిటల్ కి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు వారి కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడి బావ బొల్లెపల్లి మహేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్సై సంతోష్ కుమార్ తెలిపారు.

# గ్యాస్ సిలిండర్ల దొంగ అరెస్ట్

**కోదాడ, జనవరి 17, ప్రభాతవార్త:**



ద్విచక్ర వాహనాలను దొంగిలిస్తూ అదే ద్విచక్ర వాహనాలపై గ్యాస్ సిలిండర్లను దొంగతనం చేస్తున్న వ్యక్తిని పట్టుకున్న సంఘటన శుక్రవారం పట్టణంలో చోటుచేసుకుంది. పట్టణ పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సీఐ రాము మాట్లాడుతూ శుక్రవారం ఉదయం పట్టణ ఎస్సై రంజిత్ రెడ్డి ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా ద్విచక్ర వాహనంపై గ్యాస్ సిలిండర్ను తీసుకువెళుతూ పోలీసులను చూచి బండి పక్కదారి పట్టించడంతో అనుమానం వచ్చిన పోలీసులు వెంబడించి సదరు వ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు ఆ వ్యక్తి పేరు మామిడి శ్రీకాంత్ అని, పట్టణంలో పలు ప్రాంతాలలో 39 సిలిండర్లను దొంగలించి 23 మందికి విక్రయించినట్లుగా తెలిపాడన్నారు విక్రయించిన 39 సిలిండర్లను స్వాధీనం చేసుకొని శ్రీకాంతను రిమాండ్కు పంపినట్లు ఆయన తెలిపారు సీఐ రాము,ఎస్సై రంజిత్ రెడ్డి ఇతర సిబ్బందిని డీఎస్పీ శ్రీధర్ రెడ్డి అభినందించారు.

## నేరాలు-దారుణాలు

# అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ పట్టివేత

**మద్దిరాల /జనవరి 17: ప్రభాత వార్త:**



ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ ను శుక్రవారం ఉదయం 10 గంటల సమయంలో మద్దిరాల ఎక్స్ రోడ్డు వద్ద పట్టుకున్నట్లు ఎస్ ఐ వీరన్న తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని జి కొత్తపల్లి గ్రామానికి చెందిన పులిగిల్ల లింగయ్య తండ్రి మల్లయ్య అను అతను తన సొంత ట్రాక్టర్ తో ఇంజన్ నెంబర్ క్లీత్రీ5వి4తిదీ548 గల ట్రాక్టర్ జి కొత్తపల్లి పాలేరు వాగు నుండి మద్దిరాల ఎక్స్ రోడ్ వద్దకు ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తుండగా ఎక్స్ రోడ్డు వద్ద పట్టుకొని డ్రైవర్ నిమ్మ యశ్వంత్ తండ్రి బక్కయ్య ట్రాక్టర్ యజమాని పులిగిల్ల లింగయ్య పై కేసు నమోదు చేసినట్లు ఎస్ ఐ తెలిపారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వ అనుమతులు లేకుండా మండలంలో ఎవ్వరైనా అక్రమంగా ఇసుక రవాణా చేసినట్లయితే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోబడునని అన్నారు.

# మనస్థాపానికి గురై వ్యక్తి ఆత్మహత్య

**రాజాపేట, జనవరి 17 ప్రభాతవార్త**



రాజాపేట మండలం రఘునాథపురం గ్రామానికి చెందిన బొంత వెంకటేశం (35) మనస్థాపానికి గురై గురువారం రాత్రి ఆత్మహత్య చేసుకున్నాడు. శుక్రవారం ఏఎస్ఐ మైసయ్య మృతుడు వెంకటేష్ భార్య రజని ఫిర్యాదు మేరకు వివరాలు చెప్పాడు. ఇంట్లో ఎవరు లేని సమయంలో ఫ్యాన్ కు చీరతో ఉరేసుకున్నట్లు మనస్థాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడినట్లు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు చెప్పారు. మృతునికి ముగ్గురు ఆడపిల్లలు.

# గ్రామపంచాయతీ కార్యదర్శి పై గుర్తు తెలియని వ్యక్తులు దాడి

**మోటకొండూర్ ప్రభాత వార్త జనవరి 17**



మండల పరిధిలోని చాడ గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ పై చాడ పరిసర ప్రాంతంలో గుర్తు తెలియని 5 గురు వ్యక్తులు దాడి చేసి గాయపరిచారు .చుట్టు ప్రక్కల బాటసారులు చూసి 108 అంబులెన్స్ కు పోన్ చేయగా అంబులెన్స్ సంఘటన స్థలానికి చేరుకుని గాయపడిన పంచాయతీ కార్యదర్శిని భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించి వైద్య సేవలు అందిస్తున్నట్లు, ప్రాణాపాయం తప్పినట్లు,కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ పాండు తెలిపారు. గాయపడిన కార్యదర్శి రాజశేఖర్ ను పంచాయతీ కార్యదర్శులు,జిల్లా పంచాయతీ అధికారి పరామర్శించారు

# ఉరి వేసుకుని యువకుడి ఆత్మహత్య

**ఆలేరు జనవరి 17 ప్రభాతవార్త**



ఆలేరు పట్టణం కు చెందిన పర్వతం సాయికుమార్(20) శుక్రవారం ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడని ఎస్సై కె. రజనీకర్ చెప్పారు. స్థానిక బీసీ కాలనీలో తల్లితండ్రులతో కలిసి ఉంటున్న సాయికుమార్ కొంతకాలంగా ఏమీ పనిచేయకుండా తిరుగుతున్న క్రమంలో బతుకుదెరువు కోసం ఏదైనా ఉపాధి పని చూసుకోమంటూ తల్లితండ్రులు మందలించారు. మనస్థాపం చెందిన సాయికుమార్ మధ్యాహ్నం రెండు గంటల సమయంలో బీసీ కాలనీ సమీపంలోని ఒక వెంచర్లోకి వెళ్లి చెట్టుకు ఉరి. వేసుకున్నాడు. రాత్రి అయినప్పటికీ ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు చుట్టుపక్కల వెతకగా వెంచర్లో ఉరి వేసుకుని మృతి చెందినట్లు గుర్తించారు. మృతుని తండ్రి అంజయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసునమోదు చేశామని ఎస్సై చెప్పారు. మృతదేహాన్ని పోస్టుమార్టమ్ నిమిత్తం ఆలేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామన్నారు.

# రుణమాఫీ అమలులో విఫలం

నడిగూడెం, జనవరి 17, ప్రభాతవార్త

మండల కేంద్రంలో శుక్రవారం మండల బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పల్లా నర్సిరెడ్డి ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తలు సమావేశం నిర్వహించడం జరిగింది . ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా కోదాడ నియోజకవర్గం మాజీ శాసన సభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ హాజరై కార్యకర్తల కు దిశ నిర్దేశం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరకాలమైన 6 గ్యారంటీలు హామీలతో అధికారంలోకొచ్చి ఒక పథకం కూడా కొలిక్కి రాలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని అన్నారు. పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి ఒక్క కార్యకర్తకు ప్రాధాన్యత ఉంటుందన్నారు . రైతు రుణమాఫీ కూడా పూర్తిస్థాయిలో చేయలేదన్నారు.కేసీఆర్ ప్రవేశపెట్టిన రైతుబంధు పథకము కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వలేకపోతుందన్నారు. అమలు కానీ హామీలతో అధికారం లోకి వచ్చిప్రజలను మభ్య పెడుతున్నా రన్నారు. కమిటీలతో కాలయాపన చేస్తున్నది అని దుయ్యబట్టారు. రానున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో కార్యకర్తలు నాయకులు అందరు సమిష్టిగా పనిచేసి నడిగూడెం మండలంలో ఎక్కువ గ్రామపంచాయతీలు లలో బిఆర్ఎస్ జెండాను ఎగరేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల సమన్వయ సమితి కమిటీ సభ్యులు అనంతుల ఆంజనేయులు. గార్లపాటి శ్రీనివాస్ రెడ్డి జిల్లా ఉద్యమకారులు అనంతుల మహేష్ గౌడ్. మాజీ జెడ్పిటిసి మారుతి ఉపేందర్. ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు దాసరి



శ్రీనివాస్.గ్రామ శాఖ అధ్యక్షులు. బోనగిరి ఉపేందర్. పోలపల్లి వెంకటేశ్వర్లు. గార్లపాటి సురేందర్ రెడ్డి.యలగొండ నాగేశ్వర్రావు. నిలకంఠ వెంకటేశ్వర్లు నాగేందర్. కాసాని ఉపేందర్. బొల్లేపల్లి వెంకన్న బడేటి శీను. మాజీ సర్పంచులు దున్న సుధాకర్ దొడ్డ నరసింహారావు బృందావనపురం మాజీ ఎంపీటీసీ గోలి సునీత.మండల సీనియర్ నాయకులు బొల్లం శ్రీనివాస్. కలకొండ పిచ్చయ్య.రామకృష్ణ. నాగిరెడ్డి కూరాకుల కృష్ణమూర్తి మేకల గంగరాజు దున్న ప్రవీణ్.ఎస్ కే రఫీ. నల్లమదా నారాయణరావు. కొల్లు పాపారావు. పోటు ప్రసాద్ ఎస్కే జలీల్ మండల ఉపాధ్యక్షులు దున్న రవి మండల యూత్ నాయకులు మేకల వీరబాబు. కన్నెబోయిన మురళీకృష్ణ. బడుగుల వెంకటేష్. కన్నెబోయిన మురళి అన్ని గ్రామాల కార్యకర్తలు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ సైబర్ నేరాలపై అవగాహన

నడిగూడెం, జనవరి 17, ప్రభాతవార్త



ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు మండలంలోని వేణుగోపాలపురం గ్రామం లో సైబర్ నేరాలపైన, గంజాయి, డ్రగ్స్ మత్తుమందులపై, పోలీసు కళా బృందంతో ప్రజలకు శుక్రవారం అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. ఏఎస్ ఐ జగన్నాథం మాట్లాడుతూ జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ అధ్వర్యంలో సైబర్ నేరాలపై, గంజాయి డ్రగ్స్ మత్తు మందులు, గుట్కాపై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రతి గ్రామంలో, స్కూల్లో, కళాశాలలో చదువుకునే విద్యార్థులు, యువతి యువకులు ఇంట ర్నెట్ ను సద్వినియోగం చేసుకోవాలి, సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దు, బ్యాంక్ ఖాతా, ఏటీఎం కార్డ్ వివరాలు, ఓటిపి వివరాలు ఇతరులకు తెలపవద్దు, ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావొద్దు. మెసేజ్ లలో వచ్చే బ్లూ లింకు అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని కోరినారు. సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు. అలాగే రోడ్డు నియమ నిబంధనలు తెలుసుకోవాలని అతివేగం ప్రయాణించవద్దు అని వేధింపులపై 100 కు సమాచారం ఇవ్వాలని తెలిపినారు.వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్ నెంబర్లు, సోషల్ మీడియాలో బహిర్గతం చేయొద్దన్నారు. వ్యక్తిగత ఫోటోలను డిపి లుగా పెట్టుకోవద్దని చెప్పారు.మొబైల్ యాప్ లలో వచ్చేటు వంటి అనవసరమైన బ్లూ లింకులను క్లిక్ చెయ్యొద్దు అని తెలిపారు. యువత చెడు వ్యసనాల బారిన పడొద్దు అన్నారు.గంజాయి మత్తు మందులకు సంబంధించిన సమాచారం ఎవరికైనా తెలిస్తే తప్పకుండా పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని తెలియజేశారు. యువత లోన్ యాప్ లకు దూరంగా ఉండాలన్నారు. ..సామాజిక మాధ్యమాలకు రక్షణగా బలమైన ..పాస్వర్డు పెట్టుకోవాలని అన్నారు. అనంతరం పోలీసు కళాబృందం వారు చక్కటి సాంస్కృతిక, పాటలతో ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది కానిస్టేబుల్ ప్రతాప్,గ్రామ పెద్దలు, కళాబృందం ఇంచార్జ్ యల్లయ్య, గోపయ్య, నాగార్జున,గురులింగం క్రిష్ణ,చారి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి కార్యకర్త పార్టీ ప్రతిష్టతకు కృషి చేయాలి

కోదాడ, జనవరి 17, ప్రభాతవార్త:



ప్రతి కాంగ్రెస్ కార్యకర్త గ్రామాలలో పార్టీ పటిష్టతకు కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తూమాటి వరప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు మండల పరిధిలోని కూచిపూడి గ్రామంలో శుక్రవారం ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన మాట్లాడారు కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు ఐక్యంగా ఉంటూ గ్రామంలోని సమస్యలను తెలుసుకొని పరిష్కార మార్గాలను సూచించాలని ఆయన తెలిపారు కాంగ్రెస్ కార్యకర్తలు ఐక్యంగా ఉంటూ ఇతర పార్టీల కుట్రలను మోసాలను తెలుసుకుంటూ వాటిని ప్రజలకు అర్థమయ్యేలా తెలియ చేస్తూ పార్టీ ప్రతిష్టను పెంచాలని ఆయన సూచించారు కార్యకర్తలకు ఎలాంటి సమస్యలు ఉన్నా గ్రామ నాయకులు, మండల నాయకుల దృష్టికి తీసుకువచ్చినట్లయితే ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయ ఢంకా మోగించాలన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన వారందరికీ చేరువయ్యేలా కార్యకర్తలు ప్రయత్నించాలన్నారు అనంతరం ఎన్ఆర్ఈజీఎస్ రూ ఐదు లక్షల నిధులతో నిర్మించనున్న సిసి రోడ్డుకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు రెడ్డిపూడి అనంతరామయ్య మండల పార్టీ ఉపాధ్యక్షుడు ఇర్ల సీతారామిరెడ్డి నాయకులు మందలపు శేషు, సుందర్ రావు వెంకటేశ్వర్లు శెట్టి భాస్కరరావు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రణాళిక పక్కాగా అమలు చేయాలి

నడిగూడెం, జనవరి 17, ప్రభాతవార్త




ఇంటర్ వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాల సాధనకు అధ్యాపకులు ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలని ఇంటర్ బోర్డు నిర్ణయించిన 90 రోజుల ప్రణాళికలను కచ్చితంగా అమలు చేయాలని సూర్యాపేట జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారి భాను నాయక్ కోరారు శుక్రవారం నడిగూడెం కేఎల్ఎన్ ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు అధ్యాపకుల టీచింగ్ డైరీలు విద్యార్థుల హాజరు నమోదు మార్కుల రిజిస్టర్లను పరిశీలించారు త్వరలో ఇంటర్ విద్యార్థులకు ప్రయోగ పరీక్షలు నిర్వహించనున్నందున ప్రయోగశాలలను పరిశీలించి తగిన సూచనలు చేశారు అనంతరం ఏర్పాటుచేసిన అధ్యాపకుల సమావేశంలో మాట్లాడుతూ కళాశాలలో విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచాలని వార్షిక ఫలితాల్లో గత ఏడాది కంటే మెరుగైన ఫలితాలు సాధించాలన్నారు కళాశాలకు రాని విద్యార్థుల ఇండ్లకు వెళ్లి తల్లిదండ్రులతో మాట్లాడి కళాశాలకు హాజరయ్యేలా ప్రతి అధ్యాపకుడు కృషి చేయాలన్నారు. లాంగ్ ఆబ్సెంటీస్, డ్రాప్ అవుట్ విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. కళాశాలలో ప్రయోగశాలలను పలు సూచనలు చేశారు.ప్రిన్సిపాల్ డి విజయ నాయక్ అధ్యాపకులు జానీ పాషా శ్రీధర్ మహేష్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.




# కలకలం రేపుతున్న కొత్త రేషన్ కార్డుల లిస్ట్

వదంతులు నమ్మొద్దు అంటున్న అధికారులు

అనంతగిరి జనవరి 17 ప్రభాత వార్త:




తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 26న కొత్త రేషన్ కార్డులు జారీ చేయడం జరుగుతుందని ప్రక టించడంతో ఏళ్ల తరబడి కొత్త రేషన్ కార్డుల కోసం ఎదురుచూస్తున్న వారికి ఊరట లభించింది.ఇది ఇలా ఉండగా శుక్రవారం సోషల్ మీడియా వేదికగా కొత్త రేషన్ కార్డు లిస్టు పిడిఎఫ్ ద్వారా హల్చల్ చేస్తుంది. గ్రామాలు వారిగా ఉన్న లిస్టులో అత్యధికంగా ప్రభుత్వ ఉద్యోగుల కుటుంబాలు,అనర్హుల ఉండడంతో అర్హులైన వారి పేర్లు లేక అసహన వ్యక్తం చేస్తున్నారు.స్థానిక అధికారులు,నాయకులపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.కొత్త రేషన్ కార్డు లిస్టును ఏ ప్రాతిపదికన తయారు చేశారని స్థానికుల నుండి ప్రశ్నల వర్షం కురుస్తుంది.ఒక్కసారిగా గ్రామాల్లో కొత్త రేషన్ కార్డు లిస్టులో కలకళ రేపడంతో నాయకులు తలలు పట్టుకొని ప్రజలకు ఏమని సమాధానం చెప్పాలో అర్థం కాక అయోమయ స్థితిలో ఉన్నారు.అధికారులు సోషల్ మీడియాలో వస్తున్న లిస్టు అధికారికంగా ప్రకటించింది కాదని చెప్పుకోస్తున్నప్పటికీ ఆ లిస్ట్ ఎవరు తయారు చేశారనేదని పై అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

# పార్టీ పటిష్టతకు కృషి

నడిగూడెం, జనవరి 17, ప్రభాతవార్త



గ్రామాల్లో పార్టీ పటిష్టతకు కృషి చేస్తానని మండల బిజెపి అధ్యక్షుడు బండారు వీరబాబు అన్నారు. మండలంలోని సిరిపురం గ్రామంలో పలువురు శుక్రవారం బిజెపిలో చేరగా వారికి పార్టీ కండవాలను కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యాలను ప్రజలకు వివరించి చైతన్య వరచనున్నట్లు తెలిపారు. గ్రామాల్లో బిజెపి పుంజుకుంటుందన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రౌతు కళ్యాణ్, కేశగాని పాపయ్య, బిక్షపతి, రామకృష్ణ, శ్రీధర్, శ్రీకాంత్, శబరి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# నవోదయ ప్రవేశ పరీక్షకు ఏర్పాట్లు పూర్తి

కోదాడ, జనవరి 17, ప్రభాతవార్త:



శనివారం పట్టణంలో జరగనున్న నవోదయ ప్రవేశ పరీక్షకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు బాలుర ఉన్నత పాఠశాల చీఫ్ సూపరింటెంట్ గుడి బోయిన రాజు సెంటర్ అబ్జర్వర్ డి మార్కండే యులు తెలిపారు. శుక్రవారం బాలుర ఉన్నత పాఠశాలలో పరీక్ష నిర్వహణకు సంబంధించి ఇన్విజిలేటర్లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉదయం 11:30 గంటల నుండి మధ్యాహ్నం ఒకటిన్నర గంటల వరకు ప్రవేశ పరీక్ష జరుగుతుందన్నారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు హాల్ టికెట్ తో పరీక్ష కేంద్రానికి ఉదయం 10 గంటల వరకు చేరుకోవాలని తెలియజేశారు. కోదాడలోని రెండు కేంద్రాలలో బాలికల ఉన్నత పాఠశాల యందు 218 మంది, బాలుర ఉన్నత పాఠశాల యందు 170 విద్యార్థులు పరీక్షకు హాజరుకానున్నట్లు తెలిపారు.

# రైళ్లను మండల కేంద్రంలో ఆపాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి వినతి

*రామన్నపేట, జనవరి 17 ప్రభాతవార్త*

రామన్నపేట మండల కేంద్రంలోని రైల్వే స్టేషన్లో నారాయణాద్రి ఎక్స్ప్రెస్ రైలు, ఫలక్నామా, డెమో ట్రైన్లను ఆపించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ శుక్రవారం బిజెపి మాజీ జిల్లా అధ్యక్షుడు పివి శ్యాంసుందర్రావు ఆధ్వర్యంలో కేంద్ర మంత్రివర్యులు జి కిషన్ రెడ్డిని వారి నివాసంలో కలుసుకొని వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా శ్యాంసుందర్రావు మాట్లాడుతూ రామన్నపేట పట్టణ కేంద్రంలో ఆపాల్సిన నారాయణాద్రి, ఫలక్నామా కాచిగూడ నుండి మిర్యాలగూడ వరకు వెళ్లాల్సిన డెమో రైళ్లను ఇక్కడ ఆపకపోవడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వీటిని తక్షణమే పునరుద్దరించేలా చర్యలు తీసుకోవాలని మంత్రిని కోరినట్లు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పందిస్తూ రైల్వే అధికారులతో చర్చించి రైళ్లను ఆపే విధంగా చూస్తానని సానుకూలంగా స్పందించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ ఇన్చార్జి ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి



నగరికంటి మొగులయ్య జిల్లా ఉపాధ్యక్షులు మండల వెంకన్న జిల్లా కార్యదర్శి తాటిపాముల శివకృష్ణ మండల అధ్యక్షులు బండ మధుకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ప్రజా బస్తీ దవాఖానాలో నర్సింగ్ ఆఫీసర్ నియామకం

*హుజూర్నగర్టౌన్ జనవరి 17 ప్రభాతవార్త*

హుజూర్నగర్ మున్సిపాలిటీపరిధిలోని 12వ వార్డులో గల మగ్దూంనగర్ గ్రామంలో నర్సింగ్ ఆఫీసర్ లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్న విషయం పౌరసరఫరాలు, భారీ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్కుమార్రెడ్డి దృష్టికి కౌన్సిలర్ వెలిదండ సరిత వీరారెడ్డి తీసుకు వెళ్లగా మంత్రి స్పందించి వెంటనే బస్తీ దవాఖానాకు స్టాఫ్నర్స్ గుండు సునీతను నియామకం చేస్తూ ప్రభుత్వం ద్వారా ఉత్తర్వులు ఇవ్వడం జరిగింది. శుక్రవారం బస్తీదవాఖానాలో నర్సింగ్ ఆఫీసర్లుగా నియమింపబడిన సునీత, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అష్రఫ్ ను కలిసి నియామకపత్రం అందించి విధుల్లో చేరారు. దీంతో గ్రామస్థులకు బస్తీదవాఖానాలో స్టాఫ్నర్స్ కొరత తీరినట్లయింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మైనార్టీ సెల్ నియోజకవర్గ



అధ్యక్షులు షేక్ సైదా, వెలిదండ వీరారెడ్డి, గౌడ సొసైటి అధ్యక్షులు వల్లపుదాసు కృష్ణగౌడ్ పాల్గొన్నారు.

# కార్యకర్తలకు అన్ని వేళలా అండగా బిఆర్ఎస్ పార్టీ

**- రూ.2 లక్షల పార్టీ బీమా చెక్కు అందజేత**

**- బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంఛార్జ్ ఒంటెద్దు నర్సింహారెడ్డి**

*హుజూర్నగర్టౌన్ జనవరి 17 ప్రభాతవార్త*

నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు పార్టీతోపాటు తాను అన్నివేళలా అందుబాటులో ఉండి ఆదుకుంటానని బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంఛార్జ్ ఒంటెద్దు నర్సింహారెడ్డి అన్నారు. శుక్రవారం హుజూర్నగర్ మున్సిపాలిటీ పరిధిలోని మగ్దూంనగర్ గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన జడ నాగయ్య భార్య రమాదేవికి రూ.2 లక్షల పార్టీ బీమా చెక్కును అందజేసి మాట్లాడుతూ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు వెన్నంటి ఉంటూ వారిని ఆదుకోవడానికి ముందుంటానని ఆయన తెలిపారు. పార్టీ సభ్యత్వం పొందిన ప్రతి ఒక్కరికి బీమా సౌకర్యం ఉంటుందని, ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు వారికి రూ.1 లక్ష నుంచి రూ.2 లక్షల వరకు మొత్తాన్ని కుటుంబ అవసరాలకు అందజేయడం జరుగుతుందని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల



ఎన్నికలకు పార్టీ నాయకులు, కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని, గ్రామ పంచాయితీల్లో, మున్సిపాలిటీల్లో గులాబి జెండా ఎగురవేసి పూర్వ వైభవం తీసుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు, డాక్టర్ లక్ష్మీనర్సింహారెడ్డి, బెల్లంకొండ అమర్గౌడ్, నగేష్ రాథోడ్, భూక్యా చంద్రమౌళి, వీరమళ్ల సుందరయ్య, సాముల బ్రహ్మారెడ్డి, రెక్కల శంభిరెడ్డి, పల్లె నాగిరెడ్డి, సారెడ్డి భాస్కర్రెడ్డి, మాద్గుల పరుశురాం, జడ కృష్ణ, జడ పెదవెంకన్న, భానుప్రకాష్, బోనాల లక్ష్మారెడ్డి, రెడపంగు నాగేష్, సోమగాని మట్టయ్య, కోటా భిక్షం, మల్లేపల్లి నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడిగా మన్నెం సీతారాంరెడ్డి

*హుజూర్నగర్టౌన్ జనవరి 17 ప్రభాతవార్త*

సూర్యాపేట జిల్లా వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం (టిజిపిఈటిఏ) జిల్లా అధ్యక్షుడిగా వ్యాయామ ఉపాధ్యాయుడు మన్నెం సీతారాంరెడ్డిని ఆ సంఘం నాయకులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శుక్రవారం హుజూర్నగర్ పట్టణంలోని ఎన్ఎస్పీ క్యాంప్ ఉన్నత పాఠశాలలో జరిగిన సంఘం సర్వ సభ్య సమావేశంలో పాల్గొన్న పలువురు వ్యాయామ ఉపాధ్యాయసంఘం నాయకులు నూతన జిల్లా కమిటీని ఎన్నికల అధికారి, నల్లగొండ జిల్లా అధ్యక్షుడు బి.సురేందర్రెడ్డి సమక్షంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మన్నెం సీతారాంరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఎస్.రామ్మోహనాచారి, కోశాధికారిగా డి.రవి, ఉపాధ్యక్షులు ఎం.సునీత, బి.హుస్సేన్, ఎస్.వెంకటేశ్వరరావులను అలాగే జాయింట్ సెక్రటరీలుగా డి.సరళ, కార్తీక్రెడ్డిలను, కార్యవర్గసభ్యులుగా క్రాంతికుమార్, నరేష్, సైదిరెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈసందర్భంగా నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన మన్నెం సీతారాంరెడ్డి మాట్లాడుతూ వ్యాయామ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడల అధికారి కుంభం నర్సిరెడ్డి, ఎస్జిఎఫ్ సెక్రటరీ ఎండి.ఆజాంబాబా, మాజీ సెక్రటరీ తాటికొండ కృష్ణారెడ్డి, జిల్లా నాయకులు బాలునాయక్, రాజశేఖర్రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.






# మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

*గుండాల ,జనవరి 17 ప్రభాతవార్త*



: మండలంలోని సుద్దాల గ్రామంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు దంతూరి మల్లయ్య తండ్రి దంతూరు బాల నర్సయ్య గౌడ్ ఇటీవల చనిపోవడంతో మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్ పరామర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అలాగే సీతారాంపురం గ్రామంలో ఇటీవల చనిపోయిన సీతారాంపురం గ్రామం గత ఆరు రోజుల క్రితం ప్రమాదవశాత్తు, మరణించిన వనమోజు సందీప్ కృష్ణ తండ్రి వనమోజు శ్రీధర్ కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. హైదరాబాదులో పాలిటెక్నిక్ చదువుతున్న సందీప్ కృష్ణ చిన్నతనంలోనే మరణించడంతో, తల్లిదండ్రులు గ్రామస్తులు కన్నీరు మున్నీరవుతున్నారు. ఈ బాధను ఎవరు తీర్చలేరని అన్నారు. ఈ కార్యక్రమంలో, మాజీ జెడ్పిటిసి లు గడ్డమీద పాండరి , మండడి రామకృష్ణారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు మాటూరి కాశయ్య, మాజీ ఉప సర్పంచ్ పాలడుగు మల్లేష్, నాయకులు మిరియాల ఐలయ్య, కాసం నగేష్ ,కుమార్, వేణుగోపాల్ రెడ్డి, గడ్డమీది మహోదయ, కాలి దర్గా మల్లేష్, వలందాస్ ప్రభాకర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు

# హెల్మెట్ వాడితే రోడ్డు ప్రమాదాల్లో రక్షణ

**- ఎస్ఐ జి.ముత్తయ్య**

*హుజూర్నగర్టౌన్ జనవరి 17 ప్రభాతవార్త*



హుజూర్నగర్ పట్టణంతోపాటు వివిధ గ్రామాలకు చెందిన ప్రతి ఒక ద్విచక్ర వాహనదారుడు విధిగా హెల్మెట్ ధరించి రోడ్డుప్రమాదాలు జరిగినప్పుడు ప్రాణాలు పోకుండా రక్షణ పొందాలని ఎస్ఐ జి.ముత్తయ్య అన్నారు. శుక్రవారం హుజూర్నగర్ పట్టణంలోని ఇందిరాచౌరస్తా వద్ద వాహనదారులకు రహదారి భద్రత, ట్రాఫిక్ నిబంధనల విషయమై సాయంత్రం వేళ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్షలు వెచ్చించి ద్విచక్రవాహనం కొన్న ప్రతి ఒక్కరు విధిగా హెల్మెట్ను ప్రయాణాలలో ఉపయోగించాలని లేని ఎడల రోడ్డు ప్రమాదాలు జరిగితే తలకు గాయం కావడం వల్ల చనిపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ప్రతి ఒక్కరు రహదారులపై ప్రయాణించే సమయంలో విధిగా ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని లేనిఎడల ట్రాఫిక్ జరిమానాలు చెల్లించడంతోపాటు రాంగ్రూట్లో వెళ్లడం వల్ల ప్రమాదాల బారిన పడే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

# యువత లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలి

**క్రమశిక్షణ, అంకిత భావంతో కృషి చేస్తే ఏ రంగంలోనైనా విజయం ఖాయం**

**విద్యా, క్రీడా రంగాల్లో యువతను ప్రోత్సహించడమే నా లక్ష్యం**

**యువజన నాయకుడు, సామాజిక కార్యకర్త వల్లంల సంతోష్ యాదవ్**

**ఘనంగా ముగిసిన సంక్రాంతి వైపిఎల్ టోర్నమెంట్**




*మర్రిగూడ ప్రభాతవార్త 17*

యువత లక్ష్యాన్ని నిర్దేశించుకుని క్రమశిక్షణ, అంకితభావంతో కృషి చేస్తే విజయం తప్పకుండా దరిచేరుతుందని యువజన నాయకుడు, సామాజిక కార్యకర్త వల్లంల సంతోష్ యాదవ్ అన్నారు. మండలంలోని యరగండ్ల పల్లిలో సంక్రాంతి పండుగ సందర్భంగా శ్రీ ముత్యాలమ్మ రియల్ ఎస్టేట్ ఆధ్వర్యం లో వారం రోజుల నుంచి వైపీఎల్ క్రికెట్ టోర్నమెంట్ ను నిర్వహించారు. శుక్రవారం సాయంత్రం ఫైనల్ మ్యాచ్ ముగియడంతో సంతోష్ యాదవ్ విజేతలకు నగదు తో పాటు ట్రోఫీలను అందజేశారు. ప్రథమ బహుమతి కింద శ్రీరామ్ టీమ్ కు రూ.25,000, సాయిశ్వర్ టీమ్ కు రూ. 15,000, అభి టీమ్ కు రూ. 10,000 నగదు తో పాటు ట్రోఫీలను మాల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దంటు జగదీశ్వర్ తో కలిసి ఆయన అందజేశారు. టోర్నమెంట్ లో పాల్గొన్న మిగతా టీమ్ లకు ప్రోత్సాహక బహుమతులను, ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు ప్రత్యేక బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా సంతోష్ యాదవ్ మాట్లాడుతూ యువతను విద్య, క్రీడా రంగాల్లో ప్రోత్సహించేందుకు సిద్ధంగా ఉన్నానని గ్రామంలోని యువతీ యువకులు అవకాశాన్ని అందిపుచ్చుకోవాలని కోరారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా యువతకు కావలసిన మెటీరియల్ ను అందిస్తానని హామీ ఇచ్చారు. రాజకీయంగా, ఉద్యోగాల పరంగా ఎదిగిన వారిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. యువతలో స్ఫూర్తిని నింపేందుకు గ్రామంలో ఇటీవల ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన యువతి యువకులను శాలువాతో సన్మానించి మెమోంటోలను అందజేశారు. సంతోష్ యాదవ్ తండ్రికి రోడ్డు ప్రమాదం జరిగినప్పటికీ యువతను నిరుత్సాహపరచకుండా టోర్నమెంటును విజయవంతంగా నిర్వహించినందుకు గాను గ్రామ పెద్దలు సంతోష్ యాదవ్ ను అభినందించారు. కార్యక్రమంలో రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు కుక్కడపు యాదయ్య గౌడ్, డా. రమణ, నాయకులు, ఆర్గనైజర్ లు పాల్గొన్నారు.








## చర్లగూడ భూ నిర్వాసితులకు ప్రభుత్వ పథకాలు అమలు చేయాలి

*మర్రిగూడ ప్రభాతవార్త 17*




చర్లగూడ ప్రాజెక్టు నిర్మాణంలో ముంపు గ్రామాల గురైన అర్హత గల నిర్వాసితులకు ప్రభుత్వం నుండి సంక్షేమ పథకాలు అన్నింటిని అమలు చేయాలని సిపిఐ మర్రిగూడ మండల కార్యవర్గ సభ్యులు ఎరుకల నిరంజన్ గౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని శుక్రవారం మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్లు ,వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12 వేల రూపాయలు, కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని, అదేవిధంగా భూ నిర్వాసితులకు అందవలసిన నష్టపరిహారము ఇండ్ల స్థలాలు యువతి యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించి ఆర్థికంగా ఆదుకోవాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు

## కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

..ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ప్రమోద్ రెడ్డి పిలుపు

**మునుగోడు జనవరి 17 ప్రభాత వార్త** కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శంకర కంటి ఆసుపత్రి మరియు క్లినిక్స్ ఫౌండేషన్ వారు ఆదివారం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని యువజన కాంగ్రెస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు మేకల ప్రమోద్ రెడ్డి శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మునుగోడు,చండూరు,గట్టుప్పల్ మండల ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల నుండి కంటి వైద్య శిబిరానికి వచ్చే వారి ప్రయాణ సౌకర్యార్థం ఉచిత బస్సు సదుపాయం



కల్పించడం జరిగిందని తెలిపారు.కంటి సమస్యలు ఉన్న ప్రతి ఒక్కరు ఉచిత వైద్య శిబిరాన్ని సందర్శించి కంటి పరీక్షలు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మునుగోడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బీమనపల్లి సైదులు, జిల్లా యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు పాల్వాయి జితేందర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వేమిరెడ్డి జితేందర్ రెడ్డి, మండల నాయకులు చెరుపల్లి వెంకన్న,మాదగోని రాజేష్ గౌడ్,నడిపల్లి యాదగిరి, మునుగోటి సాయి కుమార్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే ప్రజాప్రభుత్వం

*బచ్చన్నపేట, జనవరి 17 ప్రభాతవార్త :*

కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే ప్రజా ప్రభుత్వమని, తమ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ఓర్వలేక జనగామ ఎమ్మెల్యే ప్రజల బాగోగులు చూడకుండా తనసొంత యూనివర్సిటీని కాపాడుకోవడానికి పాకులాడుతున్నారని మాజీ ఎమ్మెల్యే, డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. మండలంలోని బండనాగారం గ్రామంలో పలుఅభివృద్ధి కార్యక్రమాలకు డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి భూమిపూజ చేశాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేసింది తమ ప్రభుత్వం అని తెలిపారు. అభివృద్ధి పేరుతో లక్షలకోట్లు అప్పుగా తెచ్చి కల్వకుంట్ల కుటుంబం లాభపడిందని, తెలంగాణ ప్రజలకు ఎలాంటి ఉపయోగం జరగలేదని పేర్కొన్నారు. జనగామ, చేర్యాలప్రాంత రైతులకోసం తపాస్‌పల్లి కి దేవాదుల నీళ్లు తీసుకువస్తే గత ప్రభుత్వంలో తన అధికార బలంతో పక్క నియోజకవర్గానికి నీళ్లు మళ్లించిన వ్యక్తి హరీష్‌రావు అని, ఇక్కడ ఉన్న స్థానిక ఎమ్మెల్యే ముత్తిరెడ్డి కబ్జాలతో ఈ ప్రాంత రైతు నోట్లోమట్టి కొట్టారని పేర్కొన్నారు. జనగామ ప్రాంత అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితోనే సాధ్యమవుతుందని పేర్కొన్నారు. నియోజవర్గంలోని ప్రతీకార్యకర్తకు అండగా ఉంటానని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే ప్రజా ప్రభుత్వమని, తమ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ఓర్వలేక, జనగామ ఎమ్మెల్యే ప్రజల బాగోగులు చూడకుండా తన సొంత యూనివర్సిటీని కాపాడుకోవడానికి పాకులాడుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నూకలబాల్ రెడ్డి, కొమురవెల్లి దేవస్థానం డైరెక్టర్ విప్లవ్ రెడ్డి, పూజారి ఆంజనేయులు, జిల్లా సీనియర్ నాయకులు ఇజ్జగిరి రాములు, చల్లా సురేందర్ రెడ్డి, ఇజ్జగిరి శేఖర్, పరుశరాములు, గండిసురేష్, మసూద్, ఆరేళ్ల భాస్కర్, జంగిలిస్వామి, కనకయ్య, ఆల్వాలఎల్లయ్య, నిమ్మ కరుణాకర్‌రెడ్డి, బందారపు క్రాంతి, గంగం బుచ్చిరెడ్డి పాల్గొన్నారు.

## అన్నివర్గాలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం..

### - ఎంపీ కడియం కావ్య

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

బీజెపి బీఆర్‌ఎస్‌ల మధ్య జైలు, బెయిలు బంధం కొనసాగుతుందని ఎంపీ డా. కడియం కావ్య ఆరోపించారు. స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గం రఘునాథపల్లి మండలం నిడిగొండ సత్యసాయి గార్డెన్స్‌లో శుక్రవారం నిర్వహించిన స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్యకార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, జనగామ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఎంపీ కడియం కావ్య మాట్లాడుతూ కేంద్ర బీజేపీపాలనలో భారతదేశంలో రాజ్యాంగం, ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉన్నాయని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య తీవ్రస్థాయిగా ధ్వజమెత్తారు. బీజేపీ మతతత్వపార్టీ అని కులాలు మతాల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతూ రాజకీయ పబ్బంగడుపుతోందని విమర్శించారు. నరేంద్రమోడీ, అమిత్‌షాలు రాజ్యాంగాన్ని రద్దు చేసే కుట్రలు చేస్తున్నారని, బిజెపి, బీఆర్‌ఎస్‌ల మధ్యజైలు, బెయిలు బంధం కొనసాగుతుందని ఎంపీ డా.కడియం కావ్య ఆరోపించారు. తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని దెబ్బతీయడానికి బీఆర్‌ఎస్, బీజేపీ కూటమి ప్రయత్నిస్తుందని విమర్శించారు. రాష్ట్రంలో బీఆర్‌ఎస్ నిరంకుశ పాలన నుండి కాంగ్రెస్ ప్రజాస్వామ్య పాలన కొనసాగుతుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రజాపాలనలో పేదబడుగు బలహీన వర్గాలన్నింటికీ రేవంత్ రెడ్డి సర్కార్ అండగా నిలుస్తుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలకు కట్టుబడి ఉందని, దశలవారీగా వాటి అమలు ప్రక్రియను చేపడుతోందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు వివిధ శాఖల మంత్రులను కలిసి ఒక్క ఏడాదిలోనే నియోజకవర్గ అభివృద్ధికి 750కోట్లు మంజూరు తీసుకొచ్చిన ఘనత ఎమ్మెల్యే కడియం శ్రీహరికి దక్కుతుందని తెలిపారు. స్టేషన్‌ఘనపూర్‌ను మున్సిపాలిటీగా చేసుకోవడంతోపాటు, యాంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, ప్రభుత్వ ఇంటిగ్రేటెడ్‌ఆఫీసుల కాంప్లెక్స్, 100పడకల ఆసుపత్రితో పాటు, ప్రతీఎకరానికి సాగునీరు అందించే దిశగా అభివృద్ధి చేస్తున్నారని ఎంపీ డా. కడియం కావ్య పేర్కొన్నారు. స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గ అభివృద్ధిలో తనవంతు సహకారంలో అందించడంలో ముందుంటానని ఎంపీ తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వరంగల్ జిల్లా అభివృద్ధికి 6వేల కోట్లు కేటాయించారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై సోషల్ మీడియా వేదికగా ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను తిప్పి కొట్టాలన్నారు. రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపేలక్ష్యంగా ప్రతిఒక్కరు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో సభ అధ్యక్షులు కోళ్ల రవి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాంబాబు, మార్కెట్ కమిటీ చైర్మన్‌లు లావణ్య, బనుక శివరాజ్, గుడి వంశీధర్‌రెడ్డి, బొల్లంనాగేందర్, దూసరి గణపతి, బోయిని రాజు, మండల పార్టీ అధ్యక్షులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జిల్లా మండల యువజన నాయకులు సమన్వయ కమిటీ సభ్యులు మహిళా కాంగ్రెస్ సభ్యులు మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పిటిసిలు, ఎంపీపీలు, పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి ఉద్యోగికి బదిలీ తప్పనిసరి

**నల్లబెల్లి, జనవరి 17, ప్రభాతవార్త** ప్రభుత్వ ఉద్యోగికి కర్తవ్య నిర్వాహణలో ఒక చోటునుండి మరొక చోటుకి బదిలీ తప్పనిసరి అని స్థానిక ఎస్ఐ గోవర్ధన్ పేర్కొన్నారు. నల్లబెల్లి పోలీస్‌స్టేషన్‌లో గత నాలుగు సంవత్స రాలుగా విధులు నిర్వహించిన హెడ్‌కానిస్టేబుల్ రవీందర్ బదిలీపై పరకాల పోలీస్‌స్టేషన్‌కు వెళ్లగా స్థానిక పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం సన్మాన కార్యక్రమం ఎస్ఐ అధ్యక్షతన చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రభుత్వంలోని ఏ శాఖలో పనిచేసినా ఉద్యోగులకు ఒక చోటు నుండి మరొక చోటుకు బదిలీ తప్పనిసరి అని వారు పనిచేసినా కార్యాలయంలో ప్రజల ద్వారా గుర్తింపు పొందిన ఉద్యోగికి మంచి గుర్తింపు ఉంటుందని గుర్తు చేశారు. అనంతరం వివిధ సంఘాలు, వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# యాదయ్య మృతి సీపీఎం పార్టీకి, ప్రజా నాట్యమండలికి తీరని లోటు

### యాదయ్య మృతదేహానికి సీపీఎం నాయకుల ఘన నివాళి

**చిట్యాల రూరల్, జనవరి 17, ప్రభాతవార్త :** చిట్యాల మండలంలోని నేరడ గ్రామానికి చెందిన సీపీఎం సీనియర్ నాయకుడు, ప్రజానాట్యమండలి జిల్లా కళా కారుడు కామ్రేడ్ మందుగుల యాదయ్య (47) అనారోగ్యంతో మృతి చెందగా శుక్రవారం ఆపార్టీ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంక రయ్యలు పార్టీ నాయకులతో కలిసి ఆగ్రామంలోని యాదయ్య నివాసానికి వెళ్లి మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. యాదయ్య కుటుంబ సభ్యులను ఓదార్చి, ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ యాదయ్య మృతి సీపీఎం పార్టీకి, ప్రజానాట్యమండలికి తీరని లోటని అన్నారు. బాల్యం నుండే ఎర్రజెండా అభిమానిగా, డప్పు కళాకారుడిగా పాటలు, నాటికలతో ప్రజల్ని చైతన్యవంతులను చేశారని తెలిపారు. యాదయ్య చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. అనంతరం జరిగిన అంతిమ యాత్రలో పాల్గొన్నారు. ప్రజా నాట్యమండలి కళాకారుల డప్పు, కోలాట నృత్యాలు, పాటలు పాడుతూ కన్నీటి వీడ్కోలు పలికారు. నివాళులర్పించిన వారిలో



సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట సరోజ, మల్లం మహేష్, నాయకులు పామనగుళ్ళ అచ్చాలు, అరూరి శ్రీను, కత్తుల లింగస్వామి, కల్లూరి కుమారస్వామి, కందగట్ల గణేష్, నాంపల్లి చంద్రమౌళి, గంటెపాక శివ, జిట్ట స్వామి, విజయ, ఐతరాజు నర్సింహా, పంది నరేష్, మాదరబోయిన వెంకన్న, వడ్డేపల్లి ఎల్లయ్య, కల్లూరి లక్ష్మయ్య తదితరులు ఉన్నారు.




# బయోచార్,వర్మి కంపోస్టు , సేంద్రీయ ఎరువులపై అవగాహన

*నార్కట్‌పల్లి, జనవరి 17 ప్రభాతవార్త*



సేంద్రాయ పద్ధతిలో చేసే వ్యవసాయం భూమిని సారవంతం చేయడంతో పాటు మంచిదిగుబడిని కూడా అందిస్తుందని దేశ్ పాండే ఫౌండేషన్ జొన్నల హరిష్ వివరించారు. శుక్రవారం నల్గొండ క్లస్టర్ ఐఎన్‌టిఎల్ 18 పియు మండలంలోని చౌటబావి గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని రైతులతో మాట్లాడారు. రైతులందరికీ దేశ్ పాండే ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేస్తున్న వివిధ కార్యక్రమాలను గురించి వివరించడం జరిగింది. క్రాప్ మేనేజ్మెంట్ గురించి, నేలలో కలియదున్నడం వలన ఉపయోగాల గురించి అలాగే బయోచ్చార్ చేయడం వలన వెలువడిన బొగ్గును పెంటతో కలిపి చల్లుకోవడం వలన కలిగే లాభాలు మరియు నేల సాంద్రత గురించి వివరించారు. పత్తి కట్టెను మామూలుగా కాల్చినట్లయితే పర్యావరణం కాలుష్యం అవుతుంది అని వివరించడంతో పాటు రసాయన ఎరువులను తగ్గించి సేంద్రియ ఎరువులను వాడినట్లయితే భూసారంలో పెరుగుదలకు, అదేవిధంగా బయోడైవర్సిటీ జీవవైవిద్యాన్ని రక్షించిన వాళ్ళం అవుతామని తెలిపారు. వర్మీ కంపోస్ట్ ప్రిపరేషన్ గురించి దానివలన నేల సారవంతంగా తయారవుతుంది అని తెలియజేయడం జరిగింది. బొటానికల్స్ లో భాగంగా , నీమ్‌ఆయిల్, పుడ్ స్ప్రే, అజ్ఞాస్త్రం, పచ్చే రొట్టె ఎరువుల గురించి మరియు వాటి ఉపయోగాల గురించి వివరించారు. మహిళల సమానత్వం స్వేచ్ఛ సాధికారత వంటి విభిన్న అంశాలపై రైతులందరికీ, కో ఫార్మర్స్ కి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫీల్డు ఫెసిలిటేటర్ మామిడి. నాగయ్య జాగంటి శ్రీధర్ గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నాడు

# ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను కలిసిన శ్రీశైలం ప్రజాపతి

*చిట్యాల రూరల్, జనవరి 17, ప్రభాతవార్త :*



శాసనమండలి సభ్యుడు తీన్మార్ మల్లన్న జన్మదినం సందర్భంగా చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ నాయకుడు అరూరి శ్రీశైలం ప్రజాపతి శుక్రవారం హైదరాబాద్ లో మల్లన్నను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ఆయన మల్లన్నకు శాలువాతో ఘనంగా సన్మానించి, మొక్కను అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నిండు నూరేళ్ల సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో వర్ధిల్లుతూ ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని ఆయన ఆకాంక్షించారు.

# బ్రతికుండగానే చంపేసిన అధికారులు

### అందని రేషన్, వితంతు పింఛను

**నార్కట్‌పల్లి, జనవరి 17 ప్రభాతవార్త** అధికారుల నిర్లక్ష్యమా లేక సామాన్యుని అగత్యమా అన్న విధంగా మారిన నిర్వాకం. మండలంలోని గోపలాయిపల్లి గ్రామానికి చెందిన తిరుగుడు పద్మ బ్రతికుండగానే చనిపోయిందని రేషన్ కార్డు నుంచి తొలగించడం జరిగింది ,ఈమెకు అందుతున్న వితంతు పెన్షన్ కూడా దూరం కావడం జరిగింది. ఈ విషయమై స్పందించిన గ్రామస్థులు ఇప్పుడే కాదు గత చాలా సంవత్సరాలుగా తమ గ్రామంలో ఇటువంటి ఘనటలు చోటు చేసుకుంటున్నాయని, నిజమైన అర్హులకు కాకుండా ఒక వర్గానికి అనుకూలమైన వారికే అన్ని ప్రభుత్వ పథకాలు అదంఉతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సర్వేలలో అర్హులుగా పేర్కొన్నా గ్రామ కమిటీలు ఇష్టా రాజ్యంగా వ్యవహరించడంవల్లే ఇటువంటి సంఘటనలు జరుగుతున్నాయని, ఇప్పటికైనా వెంటనే స్పందించి అర్హులకు మాత్రమే ప్రభుత్వ పథకాలు అందే విధంగా చర్యలు చేపట్టాలని విన్నవిస్తున్నారు. శుక్రవారం మండల పరిషత్



కార్యాలయంలో ఈ మేరకు వినతి పత్రాన్ని అందించి తమ ఆవేదనను అధికారులకు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ యువకులు ముఖ్యంగా రాజకీయ నాయకులు మన ఊరు మన సమాజం అన్న చందంగా గ్రామాభివృద్ధికి పాటుపడాలని , ఎవరికి తెలియకుండానే డెత్ సర్టిఫికేట్లు వస్తున్నాయని, ఎవరికీ తెలియకుండానే ఒకరినొకరు అమ్మేసుకుంటున్నారని వాపోయారు.

# మహా గర్జనను విజయవంతం చేయాలి

*చిట్యాల, జనవరి 17, ప్రభాతవార్త*



జనవరి 19న హైదరాబాదులో జరిగే మాదిగల మహా గర్జన విజయవంతం చేయాలని లీళిశిలీ నల్గొండ జిల్లా అధ్యక్షులు రామాంజి సైదులు మాదిగ పిలుపునిచ్చారు. శుక్రవారం మహాగర్జనకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ముఖ్య అతిథులుగా లీళిశిలీ నియోజవర్గం అధ్యక్షుడు పోలేపల్లి సత్యనారాయణ హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అవురండి సోములు మాదిగ బరాల యాదగిరి మాదిగ పొన్నాల రాంబాబు మాదిగ నాగిళ్ల ప్రసాద్ తదిరులు పాల్గొన్నారు.

# మతిస్థిమితం లేని మహిళ మృతి

*నార్కట్‌పల్లి, జనవరి 17 ప్రభాతవార్త*



తేదీ 16.01. 2025 రోజు రాత్రి సుమారు 08:00 గంటల ప్రాంతంలో చెరువుగట్టు గుట్టపైన ఘాట్ రోడ్డు మధ్యలో గల శివుని విగ్రహం వద్ద గల షెడ్డు పక్కన గల చెట్టుకు, గుర్తు తెలియని, మతిస్థిమితం లేని, సుమారు 40 సంవత్సరాల వయసు గల మహిళ ఉరి వేసుకుని చనిపోయినది. మహిళ మృతి చెందిన విషయాన్ని గమనించిన గౌరీ సదన్ వద్ద విధులు నిర్వహిస్తున్న రూమ్స్ బుకింగ్ క్లర్క్ చీర నరేష్ , చెరువుగట్టు దేవస్థానం సీనియర్ అసిస్టెంట్ ఎన్. ఇంద్రసేనారెడ్డికి తెలుపగా, ఆయన పిఎస్ నందు ఇంద్రసేనారెడ్డి ఫిర్యాదుపై నార్కట్‌పల్లి ఎస్సై డి క్రాంతి కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు.


## అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయాలి

*దుగ్గొండి, జనవరి 17, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పథకాల అమలు కోసం అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయడానికి క్లస్టర్ అధికారులు గ్రామస్థాయి అధికారులు సర్వే చేశారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మంగ్యానాయక్, ఎంపివో మోడెం శ్రీధర్‌గౌడ్, రంజిత్‌కుమార్, రాజేందర్, రజిని, శరత్, శ్రీనివాస్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

# చంద్రశేఖర్‌ను పరామర్శించిన ఉషయ్య

*నార్కట్‌పల్లి, జనవరి 17 ప్రభాతవార్త*



వ్యవవసాయ పనుల నిమిత్తం వ్యవసాయ బావి వద్దకు వెళ్ళిన మండలంలోని అక్కెనపల్లి గ్రామ మాజి సర్పంచ్ మాదాసు చంద్రశేఖర్ గారు తన వ్యవసాయ బావి వద్ద పాముకాటుకు గురై నల్గొండ లోని ప్రభుత్వ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. ఆయనను పరామర్శించిమండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య ఆస్పత్రిలో పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోండి

### ఏఎంసీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం

**చిట్యాల రూరల్, జనవరి 17, ప్రభాతవార్త :** ఉచిత కంటి వైద్య శిబిరాలను ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ ( ఏఎంసీ) మాజీ చైర్మన్ కాటం వెంకటేశం అన్నారు. చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామంలో డీసీఎం ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శాస్త్ర సహస్ర ఫౌండేషన్ సౌజన్యంతో శుక్రవారం ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. దృష్టిలోపం ఉన్నవారంతా తప్పకుండా కంటి పరీక్షలు చేయించుకోవాలని కోరారు. ఉచితంగా కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించిన నిర్వాహకులకు ఆయన ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ శిబిరంలో 150 మందికి కంటి పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మారగోని యాదయ్య, సుర్కంటి సత్తిరెడ్డి, శ్రీశైలం, ఖాజాపాషా, గోలి గణేష్, అంశల సత్యనారాయణ, అరూరి నరసింహా, అంతటి వెంకటేశం, మంకాల లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.



# రేషన్ కార్డుల సర్వే ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్ ఇలా త్రిపాఠి

**కొండమల్లేపల్లి, జనవరి 17 ప్రభాత వార్త :**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న నూతన రేషన్ కార్డుల జారీలో భాగంగా నిర్వహిస్తున్న సర్వే కార్యక్రమాన్ని పక్కగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సర్వే బృందాలను ఆదేశించారు. శుక్రవారం మండల కేంద్రంలోని గుమ్మడపల్లి గ్రామంలో నూతన రేషన్ కార్డుల జారీ కై నిర్వహిస్తున్న సర్వే ప్రక్రియను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తుల జాబితా ఆధారంగా దరఖాస్తుదారుల ఆదాయం, ఆర్థిక పరిస్థితి, కుటుంబ వివరాలు, తదితర అన్ని విషయాలను పరిగణలోకి తీసుకొని అర్హులను రేషన్ కార్డులకు ఎంపిక చేయాలని, జాబితాను గ్రామసభలో ఆమోదం తీసుకుని పంపించాలని ఆదేశించారు. ఎట్టి పరిస్థితులలో అనర్హులు రేషన్ కార్డులకు ఎంపిక కావద్దని ఆమె తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం క్షేత్రస్థాయిలో పరిశీలన పూర్తి చేయాలని జనవరి 21 నుండి 24 వరకు నిర్వహించే గ్రామ సభలలో అర్హుల జాబితాను చదివి వినిపించి



ఆమోదం తీసుకొని పంపించాలని అధికారులకు సూచించారు. వారి వెంట దేవరకొండ ఆర్డీఓ వై.రమణారెడ్డి, బాలరాజు రెడ్డి, ఆర్ఐ శ్రీనివాస్, పంచాయతీ సెక్రటరీ శ్రవణ్ కుమార్ తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.




## టి ఎస్ ఎస్ ఓ డివిజన్ అధ్యక్షుడిగా రహీముద్దీన్

**చింతపల్లి జనవరి 17ప్రభాత వార్త :**



తెలంగాణ సామాజిక స్టూడెంట్ ఆర్గనైజేషన్ టి ఎస్ ఎస్ ఓ దేవరకొండ డివిజన్ అధ్యక్షుడిగా చింతపల్లి మండల కేంద్రానికి చెందిన రహీముద్దీన్ ను తెలంగాణ సామాజిక స్టూడెంట్ అండ్ సేవా ఆర్గనైజేషన్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కలకొండ లక్ష్మణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశం లో శుక్రవారం టి ఎస్ ఎస్ ఓ దేవరకొండ డివిజన్ అధ్యక్షుడిగా రహీముద్దీన్ ను ఏకగ్రీవంగా నియమిచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా రహీముద్దీన్ మాట్లాడుతూ ప్రతి సమస్య పైన పాలు పంచుకునే విధంగా తన యొక్క కర్తవ్యాన్ని నిర్వహిస్తానని అన్నారు. టి ఎస్ ఎస్ ఓ ఆర్గనైజేషన్ దేవరకొండ డివిజన్ అధ్యక్షుడిగా నియమించి నందుకు టి ఎస్ ఎస్ ఓ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కలకొండ లక్ష్మణ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టి ఎస్ ఎస్ ఓ నాయకులు క్రాంతి కుమార్, వికేందర్ రెడ్డి, సీలం సైదేశ్వర్, విష్ణు ఖాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధికి దాతలు ముందుకు రావాలి


**నార్కట్‌పల్లి, జనవరి 17 ప్రభాతవార్త**



గ్రామంలోని ఆలయ అభివృద్ధికి దాతలు ముందుకు వచ్చి అవసరమైన వసతులను కల్పించేందుకు సహకరించాలని అన్నారు మండల కేంద్రంలోని శ్రీశ్రీ వారిజాల వేణుగోపాలస్వామి దేవాలయ అభివృద్ధి కమిటి అధ్యక్షుడు దోసపాటి ప్రసాద్, కమిటి సభ్యులు. శుక్రవారం పట్టణ కేంద్రంలోని సన్‌షైన్ అవెన్యూ కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు కొప్పు రాము స్వరూప దంపతులు తమ తల్లిదండ్రులు కొప్పు నర్సింహ్మా ఉత్తరమ్మల జ్ఞాపకార్థం ఆలయంలో నత్యం నిర్వహించే అభిషేకములకు ఉపయోగపడే రూ.12,500/- అభిషేక పాత్రను ఆలయ కమిటీకి అందజేశారు. ఈ సందర్భంగా ఆలయంలో దాతలతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి వారు అందించిన అభిషేక పాత్రను ఆలయ కమిటి సభ్యులు, అర్చకులకు అందించారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు కారంపూడి వెంకటాచారి, కమిటి సభ్యులు దోసపాటి విష్ణుమూర్తి, రమేష్, శ్రీనివాస్, భక్తులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## రైతుభరోసా పథకంపై ముమ్మరంగా సర్వే

**మునగాల జనవరి 17 ప్రభాతవార్త**



రైతు భరోసా పథకం పై మునగాల మండలంలో ముమ్మరంగా జరుగుతున్న సర్వేను కోదాడ ఆర్డీవో సూర్యనారాయణ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వే అంశాలు స్పష్టంగా చేయాల్సిన బాధ్యత ఉందన్నారు. సాగుకు యోగ్యం కాని భూములను సర్వేలో గుర్తించాలన్నారు. సర్వే టీములు ఈ నెల 20 లోగా పూర్తి చేసేందుకు అధికారులకు రైతులు పూర్తి సహకారం అందించాలన్నారు. ఈ సర్వే ను మండల పరిధిలోని వెంకటరాంపురం గ్రామం లో పరిశీలించడం జరిగింది. కొక్కిరేణి తాడువాయి కలకోవా రేపాల రెవెన్యూ పరిధిలో సర్వే టీంలు తిరుగు తున్నట్లు చెప్పారు. వీరితోపాటు కోదాడ ఏడిఏ ఎల్లయ్య పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో తాసిల్దార్ వలిగొండ ఆంజనేయులు ఏవో బి .రాజు వ్యవసాయ విస్తీర్ణ అధికారులు నాగు రమ్య తేజ, భవాని, రేష్మకార్యదర్శులు రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కొర్ర చిన్న నాయక్ మృతి బాధాకరం

**కొండ మల్లె పల్లి ప్రభాత వార్త జనవరి 17**



బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ గారు కొండమల్లేపల్లి మండలం కొర్రోని తండాకు చెందిన కొర్ర చిన్న నాయక్ మృతి బాధాకరం అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. శుక్రవారం కొర్రోని తండాలో కొర్ర చిన్న నాయక్ మృత దేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం చిన్న నాయక్ కుటుంబ సభ్యులకు మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ......చిన్న నాయక్ ఆత్మకు శాంతి చేకూర్చాలని అన్నారు. చిన్న నాయక్ కుటుంబ సభ్యులకు ఆయన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రమావత్ దశ్రు నాయక్, యువజన విభాగం మండల అధ్యక్షులు రమావత్ తులిసిరామ్, కొర్ర బీమా, హరికృష్ణ, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## మహిళాల చైతన్యానికి పోటీలు దోహదం

డాక్టర్ పసునూరి రవీందర్



**మునగాల జనవరి 17 ప్రభాతవార్త** మహిళల చైతన్యానికి పోటీలు దోహదపడతాయని డాక్టర్ పసునూరి రవీందర్ అన్నారు. మండల పరిధిలోని విజయ రామపురం గ్రామంలో సంక్రాంతి సంబరాలు అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత పసునూరి రవీందర్ మాట్లాడుతూ మహిళల్లో చైతన్యాన్ని నింపేందుకు పోటీలు ఏర్పాటు చేయడమే గాక అక్షరాస్యతకు ప్రాముఖ్యత తెలిపే విధంగా కార్య క్రమాలు నిర్వహించడం అభినందనీయం అన్నారు. రాజ్యాంగ పలాలను అందరికీ దక్కే విధంగా అంబేద్కర్ యువజన సంఘం వారు పలు రకాల కార్య క్రమాలు ఏర్పాటు చేయాలని కోరారు. అనంతరం వాగ్గేయ కళాకారుడు చుక్క రామ నర్సయ్య పాడిన పాటలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో, ఎం.ఈ.ఎఫ్. జాతీయప్రధానకార్యదర్శి కత్తి వెంకటేశ్వర్లు, బహుజన విద్యార్థి సంఘంరాష్ట్రఅధ్యక్షులు డాక్టర్ కత్తి వీరన్న, ఎం.ఎస్.పి.జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి అంజయ్య మాదిగ, మాజీ సర్పంచ్ సోమపంగు సైదులు, మాజీఉపసర్పంచ్ కత్తి కోటయ్య, అంబేద్కర్ యువజన సంఘం గౌరవసలహాదారులు రెమిడల లింగయ్య, సోమపంగు రమేష్, అంబేద్కర్ యువజన సంఘంఉపాధ్యక్షులు పగడాల మునీందర్, కొత్తపల్లి సాయిరాం, సోమపంగు శివకృష్ణ, సోమపంగు నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## కుంచం ఇద్దయ్య ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్

**కొండ మల్లె పల్లి ప్రభాత వార్త జనవరి 17**



కొండమల్లెపల్లి మండలం చింతకుంట్ల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు కుంచం ఇద్దయ్య ఇటీవల అనారోగ్యానికి గురై యున్నారు. శుక్రవారం చింతకుంట్ల గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ గారు కుంచం ఇద్దయ్య ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....... త్వరగా కోలుకోవాలని అన్నారు. ఈ కార్య క్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రమావత్ దస్రు నాయక్, యువజన విభాగం మండల అధ్యక్షుడు రమావత్ తులిసిరామ్, పంది హరిక్రిష్ణ, కావాటి వెంకటేష్, వంగ లాలయ్య, యాదయ్య, రాధాకృష్ణ, వెంకులు, యాదయ్య, తదితరులు ఉన్నారు.

## ప్రత్యేక పూజలలో పాల్గొన్న చిరుమర్తి

**నార్కట్‌పల్లి, జనవరి 17 ప్రభాతవార్త**



నార్కెట్‌పల్లి మండలం షాపల్లి గ్రామంలో నిర్వహించిన కమలాద్రి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాలకు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య. శుక్రవారం ఆలయంలో స్వామి వారి ప్రత్యేక పూజలలో పాల్గొని అందరికీ శుభం కలిగేలా దీవించాలని స్వామి వారిని కోరినట్లు తెలిపారు.

# వాహనదారులు ప్రయాణంలో జాగ్రత్తలు పాటించాలి

## మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ జయప్రకాశ్ రెడ్డి

మోతె జనవరి 17, ప్రభాతవార్త..

వాహనదారులు ప్రయాణంలో జాగ్రత్తలు పాటించాలని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ జయప్రకాశ్ రెడ్డి అన్నారు .శుక్రవారం మండల కేంద్రంలో ప్రయాణం లో వాహనదారులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కళాజాత కళాకారుల అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. రోడ్ల మీద ప్రయాణం చేసే ప్రతి ఒక్కరు ద్విచక్ర వాహన దారులు, కారు, లారి వాహనం ఏదైనా సీట్ బెల్ట్, హెల్మెంట్, లైసెన్స్ అర్ సి తో పాటు ఇన్స్ రెన్స్. పొల్యూషన్ సర్టిఫికెట్స్ తీసుకొని ఉండాలన్నారు. మైనర్ల కు ద్విచక్ర వాహనం ఇచ్చి ప్రమాదానికి కారణం అయితే వాహనం ఇచ్చిన వారిపై కూడా కేసు నమోదు చేసి, జరిమానా విధించి శిక్ష వేయడం జరుగుతుందన్నారు.



వాహనదారులు అతివేగంతో ప్రయాణించడం వలన ప్రమాదాలకు గురైతే కుటుంబాలు రోడ్డున పడతాయన్నారు. ఈ కార్యక్రమం లో యం వి ఐ లు విక్రమ్ కుమార్, సతీష్ కుమార్, వెంకటేష్, తెలంగాణ సాంస్కృతిక సారధి కళా కారులు వేముల శవణ్, ఈర సెదులు,

# అర్హులైన వారందరికీ ప్రభుత్వ పథకాలు అందజేయాలని తహసిల్దార్ కు వినతి

నేరేడుచర్ల జనవరి 17 ప్రభాతవార్త

అర్హులైన వారందరికీ ప్రభుత్వ పథకాలు అందజేయాలని శుక్రవారం పట్టణ బిజెపి అధ్యక్షుడు కొణ తం నాగిరెడ్డి ఆధ్వర్యంలో నేరే డుచర్ల తాసిల్దార్ సురగి సై దులు కు వినతి పత్రాన్ని అందజేశారు, నేరేడుచర్ల పట్టణంలోని అర్హులైన నిరుపేదలకు ఇల్లు మంజూరు చేయాలని, రేషన్ కార్డులు ఇవ్వాలని, ఇళ్లస్థలం లేని నిరుపేదలకు ఇంటి స్థలం కేటాయించి ఇంటిని మంజూరు చేయాలని, అర్హులను ఎంపిక చేయటంలో అధికార పార్టీ జోక్యం లేకుండా చూడాలని వినతి పత్రంలో కోరారు, ఈ కార్యక్రమంలో పట్టణ బిజెపి ఉపాధ్యక్షులు జూలూరు అశోక్ కిసాన్ మోర్చా అధ్యక్షులు తాళ్ల నరేందర్ రెడ్డి , బిజెపి నాయకులు అంబటి నాగేశ్వరావు , రమణ



గారు, బూత్ అధ్యక్షులు ఏమిరెడ్డి శంకర్ రెడ్డి , కాలం నాగయ్య , ఎడవల్లి సైదిరెడ్డి , దేవిరెడ్డి నాగిరెడ్డి తదితరులు ఉన్నారు

# వార్త కాలమానిని ఆవిష్కరించిన ఎమ్మెల్యే

మాడుగులపల్లి, జనవరి 17 ప్రభాతవార్త.

మన ఊరు మన ఎమ్మెల్యే కార్యక్రమం లో భాగంగా, మిర్యాలగూడ నియోజకవర్గం లోని, మాడుగులపల్లి మండలం లోని, కల్వల పాలెం, పాముల పాడు, చిరుమర్తి, ఆగమోత్కూర్, చర్ల గూడెం, బొమ్మకల్, తోపుచర్ల కుక్కడం గ్రామాలలో పర్యటించారు, ఈ సందర్భంగా ఆగమోత్కూర్ గ్రామంలో, శాసన సభ్యులు బత్తుల లక్ష్మా రెడ్డి చేతుల మీదుగా వార్త కాలమాని ని ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమం లో మాడుగులపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గడ్డం వేణుగోపాల్ రెడ్డి, యూత్ ప్రెసిడెంట్ చింత కాయల



సురేష్ యాదవ్, అందెం యాదయ్య,గడ్డం పురుషోత్తం రెడ్డి, మండల తహసీల్దార్ సురేష్, ఎమ్ పి డి ఓ తిరుమల స్వామి మొదలగు వారు పాల్గొన్నారు.

# గ్రామ సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే కు వినతిపత్రం అందచేత

మాడుగులపల్లి, జనవరి 17 ప్రభాత వార్త



మన ఊరు మన ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నాడు ఆగామోత్కూర్ గ్రామానికి విచ్చేసిన మిర్యాలగూడ నియోజకవర్గ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డికి సిపిఎం పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా సీపీఎం మండల కమిటీ సభ్యుడు పతాని శ్రీను మాట్లాడుతూ నూతన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజాపాలనలో రేషన్ కార్డు కొరకు దరఖాస్తు చేసుకున్న వారందరికీ కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాలన్నారు,వయా ఆగామోత్కూర్ మీదుగా ఉదయం,సాయంత్రం బస్సు సౌకర్యం కల్పించాలన్నారు,ఇటీవల ప్రమాదవశాత్తు ట్రాక్టర్ పల్టీ కొట్టి మరణించిన ఆగామోత్కూర్ గ్రామ పంచాయతీ వర్కర్ గంజి పాపయ్య కుటుంబాన్ని ప్రభుత్వం తరుపున అన్ని విధాలుగా ఆదుకోవాలన్నారు,గ్రామంలోని ప్రధాన కూడళ్ళలో సీసీ కెమెరాల నిఘా ఏర్పాటు చేయాలని తెలిపారు.నూతన గ్రామ పంచాయతీ భవనం నిర్మించాలన్నారు.నిర్మాణంలో ఉన్న పల్లె దావఖానాను వెంటనే పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు.ఆగామోత్కూర్ బొమ్మకల్ వాగుల మధ్యలో చెక్ డ్యాం నిర్మించాలన్నారు..ఈ అంశాలపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే వినతి పత్రాన్ని పరిశీలించి గ్రామ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

# 20న అపరెంటీస్ జాబ్ మేళా

మిర్యాలగూడ. జనవరి 17 ప్రభాతవార్త

ఐ టి ఐ ఉత్తీర్ణులైన విద్యార్థిని విద్యార్థులకు ఈ నెల 20 న ప్రధాన మంత్రి జాతీయ అప్రెంటిసిషిప్, జాబ్ మేళ నిర్వహిస్తున్నట్లు అనుముల ప్రభుత్వ ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. మల్లిఖార్జున్ శుక్రవారం తెలిపారు. ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలో గల అన్ని ప్రభుత్వ ప్రైవేటు ఐ.టి.ఐల్లో ఉత్తీర్ణులైన అన్ని ట్రేడ్ల అభ్యర్థులు ఈ నెల 20వ తారీఖ ఉదయం 10:00 గంటలకు ప్రభుత్వ ఐ టి ఐ కళాశాలలో పేర్లు నమోదు చేసుకొని విద్యార్హత ధ్రువీకరణ పత్రాలతో హాజరు కావాలని కోరారు. వివరాలకు సెల్ నెంబర్లు. 8686880100, 8341 38786 0.సంప్రదించవచ్చని అన్నారు

# నేడు గనుల విస్తరణ, సున్నపురాయి ఉత్పత్తి పెంపుపై ప్రజాభిప్రాయ సేకరణ

దామరచర్ల. జనవరి 17 ప్రభాతవార్త

దామరచర్ల మండలం గణేష్‌పాడు వద్ద గల పెన్నా సిమెంట్(అంబుజా) కంపెనీ గనుల విస్తరణ, సున్నపురాయి ఉత్పత్తి పెంపుపై ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించనున్నారు. 2002లో పెన్నా సిమెంట్స్ ను నెలకొల్పగా రెండు నెలల క్రితం ఈ ప్లాంట్‌ను అదాని గ్రూప్ కొనుగోలు చేసింది. పలువురు ప్రభుత్వానికి ఫిర్యాదులు చేయడంతో నేడు ప్లాంట్‌కు సమీపంలో అధికారులు సమావేశాన్ని నిర్వహించి ప్రజల అభిప్రాయాలు స్వీకరించనున్నార్లు మండలంలో గణేష్‌పాడు పరిధిలో 304 హెక్టార్ల భూమిని సూర్యాపేట జిల్లా పాలకవీడు మండలం శూన్యపహాడ్ పరిధిలో 50 హెక్టార్లలో మైనింగ్ లీజు ఉంది. 354 హెక్టార్ల సున్నపురాయి గనులను విస్తరించి ఉత్పత్తి సామర్థ్యాన్ని ఏడాదికి 1.5మిలియన్ టన్నుల నుంచి 1.8 మిలియన్ టన్నులకు పెంచేందుకు అనుమతికై పరిశ్రమ యాజమాన్యం దరఖాస్తు చేసుకుంది. పీసీబీ నిర్వహించే సమావేశానికి ప్రభావిత గ్రామాల ప్రజలు హాజరుకానున్నారు.

# సర్వేను పారదర్శకంగా నిర్వహించాలి

## అదనపు కలెక్టర్ పి. రాంబాబు

మోతె.. జనవరి 17, ప్రభాత వార్త



...సర్వేను పారదర్శకంగా నిర్వహించి అర్హులైన ప్రతి లబ్ధిదారునికి సంక్షేమ పథకాలు అందేలా చూడాలని జిల్లా అదనపు కలెక్టర్ పి. రాంబాబు అన్నారు. శుక్రవారం మండలం లోని రాఘవపురం,నామవరం గ్రామాలలో జరుగుతున్న నాలుగు సంక్షేమ పథకాల సర్వేలను పరిశీలించారు. రాఘవపురం లోని సర్వే నెంబరు 161 లో గల భూములను అదనపు కలెక్టర్ పరిశీలించారు. క్వారీ ఉన్న ఏరియా కూడా గతంలో రైతుబంధు వచ్చినట్లుగా గుర్తించడం జరిగిందని, ప్రస్తుతం జరుగుతున్న సర్వేలో వ్యవసాయేతర భూములను పరిశీలించి అట్టి వారి పేర్లను జాబితా నుంచి తొలగించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సంఘమిత్ర, ఎంపీడీవో ఆంజనేయులు,ఆర్ ఐ నిర్మల , ఏ ఎస్ ఓ శ్రీనివాస్ రెడ్డి ,ఏఈఓ ప్రియాంక ,పంచాయతీ సెక్రెటరీలు, రెవిన్యూసిబ్బంది పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలపై పకడ్బందీగా సర్వే పూర్తి చేయాలి

## యాదాద్రి భువనగిరి జిల్లా అదనపు కలెక్టర్ గంగాధర్

రామన్నపేట జనవరి 17 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్లు,రైతు భరోసా ,ఆత్మీయ భరోసా ,రేషన్ కార్డుల సర్వే పనులు పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ గంగాధర్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం మండలంలోని సిరిపురం గ్రామంలో చేపట్టిన సర్వే పనులను ఆయన ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అధికారులందరూ సమన్వయంతో అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందేలా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సి లాల్ బహుదూర్, ఎంపీడీవో భూక్యా యాకూబ్ నాయక్, ఏపీఓ వెంకన్న, గ్రామపంచాయతీ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ను మర్యాద పూర్వకంగా కలసిన కాంగ్రెస్ యూత్ ప్రెసిడెంట్ సురేష్ యాదవ్

మాడుగులపల్లి, జనవరి 17 ప్రభాతవార్త.

కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన, మన ఊరు మన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మా రెడ్డి ని, వారి నివాసం లో మర్యాదపూర్వకంగా కలసిన, కాంగ్రెస్ పార్టీ మాడుగులపల్లి యూత్ ప్రెసిడెంట్ చింత కాయల సురేష్ యాదవ్ వారి కుటుంబ సభ్యులు, చింత కాయల వెంకటయ్య, సతీష్ యాదవ్, వెంకటమ్మ మొదలగువారు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మా రెడ్డి మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలనీ, పార్టీ అండగా ఉంటుందని మాట్లాడారు.



## ఘనంగా తీన్మార్ మల్లన్న జన్మదిన వేడుకలు

*తుర్కపల్లి, జనవరి 17 ప్రభాతవార్త*



తుర్కపల్లి మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, జిల్లా ఉపాధ్యక్షుడు ఏలగల రాజయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి కొమ్మిరి శెట్టి నరసింహులు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు రాజారాం నాయక్, మాజీ సర్పంచ్ సోమొల్ల వెంకటేష్, నాయకులు సుంకరి సెట్టయ్య , కోడూరి కొమరయ్య, బాలు యాదవ్ , పలుగుల శ్రీనివాస్, సోన్నాయిల రఘు, ఎరుకల వెంకటేష్ గౌడ్, గడ్డమీది నిఖిల్, మోహన్ బాబు నాయక్, బాబు నాయక్ ,నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## పేద కుటుంబానికి గ్రామస్తుల ఆర్థికసాయం

*మిర్యాలగూడ. జనవరి 17 ప్రభాతవార్త*



మండలం పరిధిలోని తక్కెళ్ళపాడు పంచాయతీ మైనవారిగూడెం గ్రామ ప్రజలు పేద కుటుంబనికి ఆర్థిక సాయం చేసి మానవత్వం చాటుకున్నారు. గ్రామానికి చెందిన గట్టే బోయిన శ్రీనివాస్ కుటుంబం కూలీ చేసుకుంటా జీవిస్తున్నారు. ఇటీవల శ్రీనివాస్ సహా తన ఇద్దరు కుమారులు క్యాన్సర్ బారినపడి మరణించారు. వృద్ధాప్యంతో దుర్భర జీవితం గడుపుతున్న శ్రీనివాస్ తల్లి లక్ష్మీదేవమ్మ కు న్యాయవాది మల్లేపల్లి లక్ష్మణ్ ఆధ్వర్యంలో రూ. 35700ల నగదు సేకరించి శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో జానకి రాములు భాస్కర్, శ్రీనివాస్,మున్నా, సైదులు,మట్టపల్లి సైదులు మరియు మల్లేపల్లి శోభన్ బాబు,మార్త సతీష్ మల్లేపల్లి లక్ష్మణ్ (అడ్వకేట్) తదితరులు పాల్గొన్నారు.

## ఏఐవైఎఫ్ 2025 క్యాలెండర్ ఆవిష్కరణ

*భూపాలపల్లి టౌన్, జనవరి 17, ప్రభాతవార్త:*



అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్ ను జిల్లా కేంద్రంలో రావి నారాయణ రెడ్డి భవన్ లో ఆవిష్కరించడం జరిగింది... ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వేముల శ్రీకాంత్ మాట్లాడుతూ యువజనుల హక్కులకై ఏఐవైఎఫ్ ఉద్యమిస్తుందని అన్నారు.... కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని చెప్పి మాట తప్పిందని మండిపడ్డారు ...గత బిఆర్ఎస్ ప్రభుత్వం కూడా ఇంటికో ఉద్యోగం మరియు నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇవ్వక జీవితాలతో చెలగాటం ఆడుకున్నారని అన్నారు.. కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ విడుదల చేసింది కానీ ఉద్యోగాల భర్తీ లో జాప్యం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేసారు.... కొత్తగా వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇకనైనా ఉద్యోగాలన్నీ భర్తీ చేసి యువతి యువకులను ఆదుకోవాలని అన్నారు... ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి సోతుకు ప్రవీణ్ కుమార్ మాజీ ఏఐవైఎఫ్ నాయకులు క్యాతరాజు సతీష్, నేరెళ్ల జోసఫ్, కూనూరి భగత్, పంగ మహేందర్, జోగేష్,సింహాద్రి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తీన్మార్ మల్లన్న జన్మదిన వేడుకలు

*మోటకొండూర్ ప్రభాతవార్త జనవరి 17*



ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న జన్మదిన వేడుకలను డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరబోయిన మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ,యువజన కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ శ్రేణులతో కలిసి టపాసులు కాలుస్తూ కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా సీరబోయిన మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని కోరారు మీడియా రంగంలో తనదైన శైలిలో ముందుకెళ్తూ ఎంతోమంది మీడియా సోదరులకు ఆదర్శంగా నిలిచారన్నారు భవిష్యత్తులో మరిన్ని ఉన్నతమైన పదవులు అందుతాయని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బుగ్గ శ్రీశైలం, డీసీసీ జాయింట్ సెక్రెటరీ భాస్కరుని రఘునాథరాజు పంతులు, గ్రామ శాఖ అధ్యక్షులు అనంతల నవీన్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ వంగపల్లి శ్రీనివాస్,సేవాదళ్ ఆలేరు నియోజకవర్గ అధ్యక్షులు భూమండ్ల బంగారి, మాజీ వార్డు సభ్యులు కాంబోజు,నాగరాజు కొల్లూరి మహేందర్, మరియు యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రేగు రమేష్, అసెంబ్లీ ప్రధాన కార్యదర్శులు భూమండల మహేష్,జల్తారు రాజు యాదవ్,ఎరుకల గణేష్, మరియు యువజన కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ కాంబోజి పరశురాం, మరియు పల్లె శ్రీను,గాజుల వెంకటేష్,బీరకాయల రాములు, వాళ్ల మహేష్, బుగ్గ మహేందర్,వడ్డబోయిన కృష్ణ, మరి కుక్కల మహేష్ గడ్డం మహేష్,గిరబైన వినోద్ కుమార్, బైరపకా సాయి,భూమండ్ల మధు,మరి కుక్కల గణేష్ వంగపల్లి నరేష్ తదితరులు పాల్గొన్నారు

## ఇంటి పైకప్పు కోసం రేకులు అందజేసిన స్వాతి చికెన్ సెంటర్ కేదారి.

*రాజాపేట జనవరి 17 ప్రభాతవార్త*



రాజపేట గ్రామంలో ఎస్సీ కాలనిలో ని సిరిపంగ బలనర్సమ్మ ఇల్లు కి శుక్రవారం స్వాతి చికెన్ సెంటర్ నమిల కేదారి గౌడ్.... గారు 11000/ రూపాయల విలువైన రేకులు రేకులు ఇప్పించారు. ఈ సందర్భంగా ఎస్సీ కాలనీవాసులు నమిల కేదారికి కృతజ్ఞతలు చెప్పారు. ఈ కార్యక్రమంలో రంగల్ల శ్రీనివాస్, కోయ మల్లికార్జున్, కోయ కనుకెయ్య, పెద్దోళ్ల కరుణాకర్, కోయ రాజు , సగ్గు లక్ష్మన్ ,కోయ మధు, కోయ జాన్ , గోళ్లేన ప్రశాంత్ ,అవినాష్, చింటూ, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనం నడిపితే కఠిన చర్యలు

*టేకుమట్ల జనవరి 17 ప్రభాతవార్త*



మద్యం సేవించి వాహనం నడిపితే కఠిన చర్యలు తప్పవని టేకుమట్ల ఎస్సై దాసరి సుధాకర్ హెచ్చరించారు. శుక్రవారం ఎస్సై సుధాకర్ రాఘవ రెడ్డి పేట బ్రిడ్జి వద్ద వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ వాహనదారులు మద్యం సేవించి వాహనంలో నడపరాదు, డ్రైవింగ్ చేసే క్రమంలో సెల్ఫోన్లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదు, మైనర్ పిల్లలు వాహనాలు నడపరాదు. వాహనములకు బండి కాగితాలు సక్రమంగా ఉండేలా ఉండాలి. వాహనమునకు ముందు, వెనుక భాగంలో నెంబర్ ప్లేట్ అగుపడే విధంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ మల్లయ్య, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడ వార్త

## ట్రాన్స్ పోర్ట్ చార్జీలు పెంచాలని లారీ యజమానుల సమ్మె

### కోల్ బెల్టులో నిలిచిపోయిన బొగ్గు రవాణా.

### 8వ రోజుకు చేరిన లారీల సమ్మె

*భూపాలపల్లి టౌన్, జనవరి 17, ప్రభాతవార్త:*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో భూపాలపల్లి, గణపురం మండలాల లారీ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 8వ రోజు కూడా సమ్మె కొనసాగుతుంది. డీజిల్,మెంటనేన్స్ ఖర్చులు భారీగా పెరిగిపోయాయని, దీనికి తోడు ఫైనాన్స్ కిస్తీలు కూడా కట్టలేని పరిస్థితి నెలకొందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.లారీల నిర్వహణ భారం పెరగడం, కిస్తీలు కట్టలేక అప్పుల బాధతో పలువు యజమానులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని వాపోయారు.పెరిగిన ఖర్చులు దృష్టిలో పెట్టుకొని కోల్ ట్రాన్స్పోర్ట్ యాజమాన్యాలు టన్ను బొగ్గు కు రు.300,బ్రిక్స్ కు రు.400 పెంచాలని డిమాండ్ చేస్తున్నారు.ట్రాన్స్పోర్ట్ చార్జీలు పెంచేవరకు సమ్మె విరమించేది లేదని,ఆందోళన ఉధృతం చేసి సింగరేణి జిఎం కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు.సమ్మె కారణంగా ఒక వేయి లారీలు ఎక్కడికక్కడ నిలిచిపోవడం తో బొగ్గు రవాణా ఆగిపోయింది. లారీల సమ్మె లో భూపాలపల్లి మరియు గణపురం లారీ అసోసియేషన్ అధ్యక్షులు మేకల చంద్రయ్య ,జగ్గారావు, టిప్పర్ అసోసియేషన్ అధ్యక్షుడు పుట్ట రవి, అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అన్వర్ పాషా, నాయకులు చెరుకుతోట శ్రీరాములు, కావటం సురేందర్, ఎనగంటి రమేష్, తిరుపతిరావు, రోడ్డు రవి, బాలచంద్ నాయక్ లారీల యజమానులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి విజిలెన్స్ మరియు మానిటరింగ్ కమిటీ కొరకు దరఖాస్తులు

*భూపాలపల్లి రూరల్, జనవరి 17, ప్రభాతవార్త:*

జిల్లా కలెక్టర్ జయశంకర్ భూపాలపల్లి ఆదేశానుసారము జిల్లా స్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ ఎస్సీ/ఎస్టి, పి సి ఆర్/పి ఓ ఏ యాక్ట్1989 జయశంకర్ భూపాలపల్లి నందు. కేటగిరి (1) నందు ఐదుగురు అనధికార సభ్యులు షెడ్యూల్డ్ కులముల/ షెడ్యూల్డ్ తెగలకు చెందిన వారు సభ్యత్వము కొరకు ధరఖాస్తు కోరనైనవనీ. కావున ఆసక్తి గల షెడ్యూల్డ్ కులముల / షెడ్యూల్డ్ తెగలకు చెందిన వారు (షెడ్యూల్డ్ కులముల / షెడ్యూల్డ్ తెగలకు చెందిన ఆర్గనైజేషన్ / అసోసియేషన్ కు చెందిన వారై ఉండవలెను మరియు వారు షెడ్యూల్డ్ కులముల/ షెడ్యూల్డ్ తెగల వారికి చేసిన సేవా కార్యక్రమములతో) తేది 22012025 సాయంత్రము 05.00 గం++. ల లోపు జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి గారి కార్యాలము ఐ డి ఓ సి., జయశంకర్ భూపాలపల్లి జిల్లా నందు దరఖాస్తు చేసుకొనగలరు, ఈ కమిటీ నందు ఎన్నికైన సభ్యులకు ఎలాంటి రిక్రూమెంట్ లు, టిఏ డిఏలు ఉండవని తెలియజేశారు.

## అర్హులకు సంక్షేమ పథకాలు అందాలి

*మరిపెడ,జనవరి17,ప్రభాతవార్త:*

కాంగ్రెస్ ప్రభుత్వం జనవరి 26న ప్రవేశపెట్టబోయే రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేసన్‌కార్డులు, రైతుకూలీలకు రైతుభరోసా సంక్షేమ పథకాలు అర్హులకు అందజేయాలని సిపిఐ మండలపార్టీ నాయకులు మారగాని బాలకృష్ణ అన్నారు. శుక్రవారం వారు మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలులో అధికారులు పారదర్శకత పాటించాలని అన్నారు. పార్టీలకు అతీతంగా క్షేత్రస్థాయిలో పరిశీలించి లబ్దిదారుల ఎంపిక జాబితను గ్రామసభలో ప్రవేశపెట్టాలన్నారు. రైతుభరోసాలో రెండు పంట కాలాలకు చెందిన డబ్బులను రైతుల ఖాతాలో జమచేయాలన్నారు. భూమిలేని కూలీల అందరికి రైతుభరోసా పథకాన్ని వర్తింపజేయాలన్నార

# ప్రజలందరికి కంటి చూపు అందించడమే లయన్స్ క్లబ్ లక్ష్యం

### లయన్స్ క్లబ్ వైస్ డిస్టిక్ గవర్నర్ కె.వి.ప్రసాద్

*నేరేడుచర్ల జనవరి 17 ప్రభాతవార్త*

ప్రజలందరికీ కంటి చూపు అందించడమే లయన్స్ క్లబ్ లక్ష్యం అనిలయన్స్ క్లబ్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ కె.వి.ప్రసాద్ అన్నారు. శుక్రవారం నేరేడుచర్లలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సూర్యాపేట లైన్స్ క్లబ్ ఐ హాస్పిటల్ సహకారంతో నిర్వహించిన ఉచిత కంటి పరీక్ష కేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ లయన్స్ సేవే మార్గంగా పనిచేస్తుందని పేర్కొన్నారు, లయన్స్ క్లబ్ వంద సంవత్సరాలుగా ప్రపంచంలోని అన్ని దేశాలలో విశిష్ట సేవలు అందిస్తుందని అన్నారు. సేవా భావంతో తమ సమయాన్ని, ధనాన్ని వెచ్చించి పేదలకు సేవ చేస్తున్న లయన్స్ సభ్యులందరూ అభినందనీయులు అన్నారు. నేరేడుచర్ల లైన్స్ క్లబ్ చిన్న పట్టణంలో ఉన్న సేవలలో మాత్రం ముందుందన్నారు. మిర్యాలగూడ, సూర్యాపేట పట్టణంలో సొంత భవనాలతో వేలాదిమందికి కంటి వైద్య సేవలు అందిస్తుందని, అర్హతలను బట్టి పూర్తి ఉచిత ఆపరేషన్లు చేస్తున్నారని పేదలందరూ వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సమావేశానికి లయన్స్ క్లబ్



అధ్యక్షుడు జీలకర్ర రామస్వామి అధ్యక్షత వహించగా రీజినల్ చైర్మన్, ఐ హాస్పిటల్ సూర్యాపేట వైస్ చైర్మన్ వుడి పూరి వెంకటేశ్వరరావు, జోన్ చైర్మన్ చల్లా ప్రభాకర్ రెడ్డి, ఐ హాస్పిటల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఉప్పల రాజేంద్రప్రసాద్ ,కార్యదర్శి గుండ్రెడ్డి సైదిరెడ్డి, కోశాధికారి యూసుఫ్, చార్టర్ ప్రెసిడెంట్ కొణతం సీతారాంరెడ్డి, మాజీ అధ్యక్షులు పో రెడ్డి శ్రీరామ్ రెడ్డి, సుంకర క్రాంతి కుమార్, కంది బండ శ్రీనివాస్, సభ్యులు రాచకొండ శ్రీనివాస్, వల్లం చెట్ల రమేష్ బాబు, సైదా నాయక్, విశ్వనాథం, వెంకటరెడ్డి, కోటేశ్వరరావు , కర్రీ సూర్యనారాయణ రెడ్డి, ఎడవల్లి సత్యనారాయణ రెడ్డి , ఉప్పల లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ మార్కెటింగ్ జాతీయ విధానాన్నిఉపసంహరించుకోవాలి

*నేరేడుచర్ల జనవరి17 ప్రభాతవార్త*

వ్యవసాయ మార్కెటింగ్ పై జాతీయ విధానాన్ని ఉపసంహరించుకోవాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాల ధనంజయ నాయుడు కోరారు, శుక్రవారం నేరేడుచర్లలో మాట్లాడుతూ ఎన్ పి ఎఫ్ ఏ ఎం ను తిరస్కరించడానికి అసెంబ్లీలో తీర్మానాన్నిఆమోదించాలని కోరారు, గత 52 రోజులుగా రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర కావాలని పంజాబు హర్యానా సరిహద్దుల్లోని ఖనౌరి ప్రాంతంలో రైతు నేత జగ్జీత్ సింగ్ దల్లే వాల్ ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్నారని దీర్ఘకాలికంగా ఉన్న డిమాండ్లపై అన్ని డిమాండ్లపై కిసాన్ సంస్థలతో వెంటనే చర్చలు జలపాలని, ఎస్.కె.ఎం అన్ని రాష్ట్రాలలో కిసాన్ మోర్చా మహా పంచాయతత్ నిర్వహిస్తుందని రైతు డిమాండ్లకు మద్దతుగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, ట్రేడ్



యూనియన్లు పాల్గొంటారని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రావలసత్యం, సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# పట్టణంలో దెబ్బతిన్న అంతర్గత రహదారులను నిర్మించాలి

### పల్లె వెంకటరెడ్డి, సిపిఎం పట్టణ కార్యదర్శి

*హుజూర్ నగర్ టౌన్, జనవరి 17, ప్రభాతవార్త*

: హుజూర్నగర్ మున్సిపాలిటీ పరిధిలో దెబ్బతిని గుంతల మయంగా మారిన అంతర్గత రహదారులను నాణ్యతతో కూడిన సీసీ రహదారులు గా నూతనంగా నిర్మించాలని సిపిఎం పట్టణ కార్యదర్శి పల్లె వెంకటరెడ్డి అన్నారు.శుక్రవారం పట్టణంలో పూర్తిగా దెబ్బ తిన్న రహదారులు నిర్మించాలని కోరుతూ పార్టీ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ కమిషనర్ కె.శ్రీనివాస్ రెడ్డికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణం లోని బాబు ఆస్పటల్ కి వెళ్లే దారిలో సత్యవతి హోటల్ నుంచి మఠంపల్లి, లక్కవరం కు వెళ్లే బైపాస్ రహదారి పూర్తిగా ధ్వంసం అయిపోయిందని దీనివల్ల వాహనాల రాక పోక లకు ఇబ్బందులు తలెత్తు తు న్నాయని తెలిపారు. అలాగే గ్రంథాలయం నుండి స్మశాన వాటికి వెళ్లే రహదారి, కోదాడ మెయిన్ రోడ్డు నుండి ఏవీఎం అపార్ట్మెంట్ వెళ్లే అంతర్గత రహదారి,ఎన్ఎస్పి క్యాంపు స్కూలు నుండి సాయిబాబా దేవాలయాలకు వెళ్లే రహదారి సైతం అధ్వా నంగా ఉన్నాయన్నారు. పట్టణంలో మున్సిపాలిటీ పాలకవర్గం ఆధ్వర్యంలో టెక్నికల్ సిబ్బంది



నిర్మించే రహదారులను పూర్తి పరిశీలన చేసి అనుమతి ఇచ్చి ప్రాధాన్యత క్రమంలో రహదారులు నిర్మించా లని కోరారు. స్పందించిన కమి షనర్ రహదారుల నిర్మాణా నికి పాలకవర్గం దృష్టికి తీసు కొచ్చి తనవంతు సహాయ సహకారం అందిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి బ్రహ్మం,14 వ వార్డు కౌన్సిలర్ ఇందిరాల త్రివే ణి,పట్టణ కమిటీ సభ్యులు తుమ్మకొమ్మ యోన, రేపాకుల మురళి,తురక వీర య్య, పాశం వెంకట నారాయణ శీలం వెంక న్న,దుగ్గి వేణు, తదిత రులు పాల్గొన్నారు.

# అపరిస్కృతంగా ఉన్న ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

### టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రాములు

*నేరేడుచర్ల జనవరి 17 ప్రభాతవార్త*

అపరిస్క ృతంగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ రాములు డిమాండ్ చేశారు, శుక్రవారం నేరేడుచర్ల లోని టీఎస్ యుటిఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో నేరేడుచర్ల పాలకవీడుగరిడేపల్లి మండలాల ప్రాంతీయ సమావేశం సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగుల వయోపరిమితిని పెంచడం సమంజసం కాదన్నా రు,రిటైర్మెంట్ బెనిఫిట్స్ వీలైనంత త్వరగా అందించాలని,ఖాళీగా ఉన్న గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల ఖాళీలను భర్తీ చేయాలని కోరారు పెండింగ్ లో ఉన్న నాలుగు డిఏలను వెంటనే విడుదల చేయాలని అన్నారు, పిఆర్ సి నివేదికను తెప్పించుకొని వెంటనే అమలు పరచాలని అసంపూర్తిగా ఉన్న ఏ ఏ పి సి పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని డిమాండ్ చేశారుఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శిఏస్ అనిల్ కుమార్ జిల్లా కార్యదర్శులు వీరారెడ్డి బాలసైదిరెడ్డి జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ ఏన్.సాంబయ్య జిల్లా ఓట్ కన్వీనర్అర్.శ్రీనయ్యబి సైదులు నాయక్ కెవెంకటేశ్వరరావు టి రాఘవ రెడ్డి వైరామాన్నుజ. పి.వెంకటేశ్వర్లు ఏ.వెంకటేశ్వర్లు బి.అక్కయ్య బాబు.తదితరులు పాల్గొన్నారు



## హుజూర్ నగర్ వార్త

# వాసవి జిల్లా ఆరోగ్య చైర్మన్ గా రాచకొండ శ్రీనివాసరావు

*నేరేడుచర్ల జనవరి 17 ప్రభాతవార్త*



వాసవి క్లబ్ జిల్లా ఆరోగ్య శిబిరాల చైర్మెన్ గా నేరేడుచర్లకు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త ఆర్యవైశ్య సంఘం నాయకుడు రాచకొండ శ్రీనివాసరావు నియవి ుతులైనారు, ఆయన గతంలో వాసవి క్లబ్ నేరేడుచర్ల అధ్యక్షుడిగా, జోన్ చైర్మెన్ గా, డిస్ట్రిక్ట్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ గా, ప్రముఖ శైవ క్షేత్రం సోమప్ప ఆలయ కమిటీ చైర్మెన్ గా పని చేశారు, ప్రస్తుతం జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షుడిగా పనిచేస్తున్నారు, ఆయన వాసవి క్లబ్ ఆర్యవైశ్య సంఘాలకు చేసిన సేవలను గుర్తించి వాసవి క్లబ్ గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి జిల్లా ఆరోగ్య శిబిరాల చైర్మెన్ గా నియమించారు, ఈ సందర్భంగా రాచకొండ శ్రీనివాసరావు మాట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లా ఆరోగ్య ఇన్ చార్జి గా నియమించినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ వాసవి క్లబ్ కు గతంలో కన్నా ఇంకా మెరుగైన సేవలందిస్తానని అన్నారు, ఆయన నియమకం పట్ల స్థానిక వాసవి వనిత క్లబ్ సభ్యులు ఆర్యవైశ్య సంఘ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు,

# తెలంగాణ మైనారిటీ గురుకుల అడ్మిషన్లకు జనవరి 18 నుంచి దరఖాస్తులు

*హుజూర్ నగర్ టౌన్, జనవరి 17, ప్రభాతవార్త*



: తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో నడుస్తున్న తెల ంగా ణ మైనార్టీ గురుకుల పాం శాలలు, కళాశాలల్లో 202526 విద్యా విద్యా సంవత్సరం కు అడ్మిషన్ ప్రక్రియ జనవరి 18 నుండి ప్రారంభమై ఫిబ్రవరి 28న ముగుస్తుందని హుజూర్ నగర్ మైనార్టీ బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ ఎస్కే రెహనా బేగం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 5వ తరగతి నుంచి 8వ తరగతి వరకు పాఠశాలతో పాటు ఇంటర్మీడియట్ అనుమతి ఉన్న కళాశాలల్లో ప్రవేశం పొందాలను కునే అర్హత గల విద్యార్థులు తమ దరఖాస్తు వివరాలను ఆన్లైన్లో నమోదు చేసుకోవాలని తెలిపారు. అడ్మిషన్లు 75 శాతం సీట్లు మైనారిటీలకు (ముస్లింలు, క్రిస్టియన్లు, పార్సీలు, జైనులు, సిక్కులు, బౌద్ధులు ), 25 శాతం నాన్ మైనారిటీలకు ( ఎస్సీ, ఎస్టీ బీసీ, ఓసి ) లకు అలాగే ,3 శాతం అనాథలకు వికలాంగులు, వితంతువులు మరియు సైనిక సేవ/విశ్రాంత ఉద్యోగుల పిల్ల లకు అవకాశాలుంటాయని తెలిపారు. అడ్మిషన్లు మీసేవ లేదా ఇతర ఆన్లైన్ సేవల ద్వారా మైనార్టీ గురుకుల పాఠ శాలకు చెందిన వెబ్సైట్ లో నమోదు చేసుకోని మెరిట్ ఆధారంగా సీట్లు పొందాలని తెలిపారు..

# బూరుగడ్డ దేవాలయంలో ఘనంగా గోపూజ

*హుజూర్ నగర్ రూరల్, జనవరి 17, ప్రభాతవార్త:*



మండలంలోని బూరుగడ్డ గ్రామంలోని శ్రీ ఆదివరాహ లక్ష్మి నరసింహ వేణుగోపాల స్వామి దివ్య క్షేత్రము లో కేసరి దేవేంద్రచారి కరుణ, గడ్డికొప్పుల మధుసూదన్ రెడ్డి సునీత , నాగం శ్రీనివాసరావు రమణ లు ప్రత్యేక పూజలు చేశారు. గోవును పూజిస్తే ముక్కోటి దేవతారాధన చేసిన ఫలితం లభిస్తుందని, గ్రహదోషాలు తొలగిపోతాయని ఆలయ అర్చకులు హరీష్ కుమారా చార్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ యరగాని గురవయ్య గౌడ్ , ధర్మకర్తలు, ఈ వో ఎంపీ లక్ష్మణరావు, మధుసూద నా చార్యులు, భక్తులు యరగాని పూర్ణ, పిల్లల మర్రి వెంకటరమణ, మాడుగుల కనకయ్య, ఉమా మల్లిక, పద్మ. రజిని, సక్కుబాయమ్మ, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాల అమలులో అధికారులు సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

మోటకొండూర్ ప్రభాతవార్త జనవరి 17



తెలంగాణ ప్రభుత్వ పథకాల అమలులో అధికారులు సర్వేలో రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,నూతన ఆహార భద్రతా కార్డులు, ఇందిరమ్మ ఇండ్లకు లబ్ధిదారుల ఎంపిక నాలుగు ప్రతిష్టాత్మక పథకాల అమలుకు సంబంధించిన సర్వే లను అధికారులు క్షేత్రస్థాయిలో పగడ్బందీగా నిర్వహించాలని ఆర్డీవో కృష్ణారెడ్డి అన్నారు .ఆయన మండల కేంద్రంలోని సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని శుక్రవారం ఆకస్మికంగా సందర్శించి సర్వే చేసిన గ్రామాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మండలంలోని చామాపూర్, చంద పల్లి గ్రామాలను సందర్శించి సర్వేలను ఆయన పరిశీలించారు. రైతు భరోసాకు సాగులో ఉన్న భూముల వివరాలు నమోదుకు వ్యవసాయ,రెవెన్యూ అధికారులు సర్వేలను పగడ్బందీగా నిర్వహించాలని అన్నారు . వ్యవసాయానికి అనువుగా లేని భూములు నాలాలు,కన్వర్షన్ అయిన భూములు,రియల్ ఎస్టేట్ భూములు, గుట్టలు తదితర వివరాలను ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పకడ్బందీగా నమోదులు చేయాలని అన్నారు. 16 తేదీ నుండి 20వ తేదీ వరకు సర్వే జరుగుతుందని, 21నుండి 24వ తేదీ వరకు గ్రామసభలు నిర్వహించి అర్హుల జాబితాను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఇందిరా,సబ్ రిజిస్టర్ తాసిల్దార్ శాంతి లాల్, మండల ప్రత్యేక అధికారి శ్రీధర్, ఆర్ ఐ ఆసిఫ్ సీనియర్ అసిస్టెంట్ ప్రదీప్ కుమార్, సర్వేయర్ శివకుమార్, మండల వ్యవసాయ అధికారిని రమాదేవి, ఏ ఈ ఓ లు సంధ్య, శివాని, తదితరులు పాల్గొన్నారు

## ఇంజనీర్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

.ఆలేరు జనవరి17 ప్రభాతవార్త

ఇంజనీర్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ జనరల్ సెక్రెటరీ కామ్రేడ్ శంకర్రావు పిలుపుమేరకు ఆలేరు బ్రాంచ్ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా బ్రాంచ్ చైర్మన్ తిరుపతిరావు మాట్లాడుతూ. వంగపల్లి నుండి ఇప్పగూడ వరకు అన్ని స్టేషన్లో యూనిట్లలో సమస్యలు పరిష్కరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సెక్రటరీ డి.ఎల్లేందర్, మద్దూరు రమేష్, శ్రీశైలం, తిరుపతి,సుధాకర్, కిరణ్, స్వర్ణలత, రాజ్యలక్ష్మి, రమేష్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

## ఉండేటి ప్రతాప్ మరణం బాధాకరం

హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 17 ప్రభాతవార్త

సుతారీ మేస్త్రీగా పని చేస్తూ మాల సంఘం నాయకుడిగా ఉన్న ఉండేటి ప్రతాప్ గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందటం బాధాకరమని మాల మహానాడు ని యోజకవర్గ అధ్యక్షులు దగ్గుపాటి బాబూరావు అన్నారు. శుక్రవారం పట్టణంలోని గోవిందపురంలో ఉండేటి ప్రతాప్ నివాసగృహంలో ఆయన భౌతిక కాయానికి పూ లమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపి మాట్లాడుతూ ప్రతాప్ కుటుంబానికి అన్ని వేళలా సహాయ సహకారాలు అందజేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు సంఘం నాయకులు ఇట్టిమళ్ల శ్రీను,బెంజిమన్,గొట్టెముక్కల రాములు,పాశం కోటమ్మ,దాసరి పున్నయ్య,కంకణాల పుల్లయ్య,గొబ్బి రాము,కామళ్ల రాజా,ఉండేటి ప్రభు,బల్లెద్దు అంబేద్కర్,నారాయణ,బాబు,పాశం నర్సింహారావు,వినోద్,రంజిత్,కిషోర్,బెనర్జీ,నగేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా సంకష్ట హర చతుర్థి మహాపూజ

మేళ్లచెరువు జనవరి 17 ప్రభాతవార్త



స్థానిక అరకల గణపతి దేవాలయంలో, సువర్ణ కాలనీలో వేంచేసియున్న శ్రీవిఘ్నేశ్వరస్వామి దేవాలయంలో, ప్రియానగర్‌లో వేంచేసియున్న శ్రీవిజయగణపతి దేవాలయంలో శుక్రవారం సంకష్ట హరచతుర్థి సందర్భంగా మహాపూజ కార్యక్రమాలు, పంచామృత అభిషేకములు, సహస్ర నామ అర్చనలు, హారతులు, దైవనామస్మరణ భజనలు, గుడిసేవలు, విశేష అర్చనలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ,యాతవాకిళ్ల భాన కిరణ్‌శర్మ,స్వర్ణయాజి వెంకట నారాయణ,వామదేవ శివాచార్యతోపాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఎస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు ప్రారంభం

.నాగారం జనవరి 17 ప్రభాతవార్త



మండల కేంద్రంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మాజీ మంత్రి సూర్యాపేట శాసనస భ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి తల్లి గుంతకండ్ల సావిత్రమ్మ జ్ఞాపకార్థంగా సావిత్రమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న క్రీడలలో భాగంగా శుక్రవారం క్రికెట్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ క్రీడల పోటీల ద్వారా గ్రామీణ క్రీడాకారుల ప్రతిభ వెలికి తీయవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో గుండ గాని అంబయ్య ఎలుక సైదులు చిప్పలపల్లి చిరంజీవి కూరం వెంకన్న కన్నెబోయిన భద్రయ్య దేవరకొండ మురళి బాలస్వామి మల్లేష్ శోభన్ వందు అజయ్ పవన్ తదితరులు పాల్గొన్నారు.

## ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

తుర్కపల్లి, జనవరి 17 ప్రభాతవార్త



ఈనెల 20వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న ధర్నాను విజయవంతం చేయాలని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కొక్కొండ లింగయ్య గౌడ్ అన్నారు. శుక్రవారం తుర్కపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గీత కార్మిక వృత్తిని చేస్తూ ప్రమాదవశాత్తు తాడి, ఈత చెట్లపై నుండి పడి ప్రమాదానికి గురి అయిన కార్మికులకు వెంటనే ప్రభుత్వం ఎక్స్గ్రేషియా అందజేయాలని డిమాండ్ చేశారు. కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న ధర్నాకు గౌడ సంఘం నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం మండల అధ్యక్షుడు రామగోని శ్రీరామ్ మూర్తి గౌడ్, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా నాయకులు ఎరుకల వెంకటేష్ గౌడ్, మండల నాయకులు కొక్కొండ నరసింహులు, పాముల రాజు, నారా నాగరాజు, కర్రే కరుణాకర్, కొక్కొండ పోచయ్య, దొంకెన కిష్టయ్య, తదితరులు పాల్గొన్నారు

## వాసవి అమ్మకు గౌరవం జిల్లా చైర్మన్ గా కందిబండ

నేరేడుచర్ల జనవరి 17 ప్రభాతవార్త



వాసవి క్లబ్ అమ్మకు గౌరవం జిల్లా చైర్మన్ గా నేరేడుచర్లకు చెందిన ప్రముఖ ఆర్యవైశ్య సంఘం, వాసవి క్లబ్ ల నాయకుడు కందిబండ శ్రీనివాసరావు నియమితులయ్యారు, ప్రస్తుతం జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షుడిగా పనిచేస్తున్నారు, ఆయన గతంలో చేసిన సేవలను గుర్తించి వాసవి క్లబ్ గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి అమ్మకు గౌరవం జిల్లా చైర్మెన్ గా నియమించారు, వాసవి క్లబ్ కు వాసవి మాతకు విశిష్ట సేవల నందిస్తానని పేర్కొన్నారు, కందిబండ శ్రీనివాసరావు నియామకం పట్ల ఆర్యవైశ్య సంఘం వాసవి క్లబ్ వనిత క్లబ్బుల సభ్యులు నాయకులు హర్షం ప్రకటించారు




## గోపాల్ చెరువులోనికి సాగునీరు అందించాలని రైతుల నిరసన

రాజపేట, జనవరి 17 ప్రభాతవార్త



రాజపేట మండల రైతులకు సాగునీరు అందిస్తూ, గొలుసు కట్టు చెరువులన్నీ నింపాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం రాజపేట రైతులు, గోపాల్ చెరువు పరివాహక రైతులు నిరసన వ్యక్తం చేశారు. గోపాల్ చెరువు వద్దకు వెళ్లి తమ కన్నీటి గోస ను వెలిబుచ్చారు. ఎన్నికల ముందు హామీలు ఇచ్చి ఎన్నికల తర్వాత విస్మరిస్తున్నారని రైతులు విమర్శించారు. మండలంలోని గొలుసు కట్టు చెరువులన్నీ నీటితో నింపి, పంట పొలాలకు సాగునీరు అందించాలని డిమాండ్ చేస్తూ రైతుల ఐక్యత వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. అఖిలపక్షం మద్దతు ఇవ్వాలని కోరారు. బుజ్జగింపులకు మాయమాటలకు వినేది లేదని కేవలం సాగునీరే తమ లక్ష్యమని రైతులు హెచ్చరించారు. తమ ఆందోళన కార్యక్రమాలు అంచలంచలుగా ఉధృతి చేయనున్నట్లు రైతులు తేల్చి చెప్పారు. ఈ సందర్భంగా రైతులు నినాదాలు చేశారు. సాగునీరు అందించాలంటూ ఫ్ల కార్డుల ప్రదర్శన చేశారు.

## ఆలయ అర్చక స్వాములు రామకృష్ణ దంపతులకు సత్కారం

రాజపేట, జనవరి 17 ప్రభాతవార్త



రాజపేటలోని మహిమాన్విత సకల దేవతా నిలయమైన అతి పురాతన శ్రీ రామకృష్ణ సాయి మందిరం ఆలయ అర్చక స్వాములు చెలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ దంపతులను శుక్రవారం రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు రాపోలు రామచంద్రారెడ్డి అంజలి దంపతులు సత్కరించారు. 18 సంవత్సరాల పాటు శ్రీమద్భగవద్గీత జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించినందుకు ఆలయ అర్చక స్వాములను గీత జయంతి ఉత్సవాలు నిర్వహించిన రాపోలు రామచంద్ర రెడ్డి సత్కరించి కృతజ్ఞతలు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్టు అభివృద్ధి సేవా కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## సాగునీటి ఉద్యమ కమిటీ కన్వీనర్ కో కన్వీనర్ల ఎన్నిక

రాజాపేట జనవరి 17 ప్రభాతవార్త

రాజపేట మండలానికి సాగునీరు దక్కేవరకు కలిసికట్టు ఉద్యమించాలని ఏకగ్రీవంగా తీర్మానించిన రైతులు కన్వీనర్ కో కన్వీనర్ లను ఎన్నుకున్నారు. శుక్రవారం రాజపేట మహాత్మా గాంధీ విగ్రహం వద్ద రిలే దీక్ష నిర్వహించి కమిటీ గౌరవ అధ్యక్షులుగా ఊట్కూరు అశోక్ గౌడ్ గుంటి మధుసూదన్ రెడ్డిలను ఎన్నుకొని సాగు నీటి ఉద్యమ కమిటీ కన్వీనర్ గా ఎర్ర గోకుల జస్వంత్, కోకన్వీనర్గా కాయితి బాల్ రెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మండల రైతులు, గ్రామ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాజపేట మండలం గాంధీ కూడలిలో రైతులు జేపీసీ నాయకులు రిలే నిరాహార దీక్ష చేపట్టారు . ఈ రిలే నిరాహార దీక్షను రాజాపేట బిజెపి మండల పార్టీ అధ్యక్షులు మేకల రమేష్.. టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సట్టు తిరుమలేష్ లు సంఘీభావం తెలిపారు ఈ కార్యక్రమం రాజాపేట మండలంలో గొలుసుకట్టు చెరువులన్నీ కూడా నిండే వరకు ఈ రిలే నిరాహార దీక్ష కొనసాగుతుందని మండల కన్వీనర్ కో కన్వీనర్ కమిటీ సభ్యులు తెలిపారు . రాష్ట్ర . కాంగ్రెస్ ప్రభుత్వం మొద్దు నిద్ర లేసి ఈ సమస్య పరిష్కరించాలని ప్రజలందరూ కోరుచున్నారన్నారు .. ఈ కార్యక్రమంలో భాగంగా.. మండల కన్వీనర్ కు జస్వంత్, కాయితి బాల్రెడ్డి లని రైతులందరూ కలిసి కమిటీ సభ్యులందరూ కలిసి సన్మానించారు

# రైతుబంధు ఇందిరమ్మ ఇండ్లపై అధికారులతో సమీక్ష సమావేశం

*తిరుమలగిరి జనవరి 17 ప్రభాతవార్త.*

తిరుమలగిరి మండల కేంద్రం లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో ఎమ్మెల్యే మందుల సామేలు తిరుమలగిరి, నాగారం, జాజిరెడ్డిగూడెం, తుంగతుర్తి, మద్దిరాల, నూతనకల్, మోత్కూర్, అడ్డ గూడూరు, శాలిగౌరారం 9 మండలాలకు సంబంధించిన తహసిల్దార్లు మరియు సూర్యాపేట ఆర్డిఓ వేణు మాధవరావు తో కలిసి 26న ప్రజలకు అందించే రేషన్ కార్డులు మరియు ఇందిరమ్మ ఇండ్లు మరియు రైతులకు అందించే రైతుబంధు తదితర అంశాలపై తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు శుక్రవారం నాడు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఎలాంటి పరిస్థితులలో ప్రజలకు మరియు రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. నియోజకవర్గంలో ఏదైనా సమస్య



ఉంటే ఎప్పటికప్పుడు తనతో మాట్లాడి సమస్యలను పరిష్కరించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో 9 మండలాల తాసిల్దార్లు మరియు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇరుముడి మహోత్సవ కార్యక్రమానికి హాజరైన తాడోజు వాణి శ్రీకాంత్ రాజ

*..నూతనకల్.. జనవరి 17 ప్రభాతవార్త.*

.మండల పరిధిలోని తాళ్ళసింగారం గ్రామానికి చెందిన ఆరాధ్య ఫౌండేషన్ మండల సభ్యులు బాసిపాక శ్రీకాంత్ స్వామి ఇరుముడి మహోత్సవ కార్యక్రమానికి ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్, తెల.ంగాణ ఉద్యమకారులు తాడోజు వాణి శ్రీకాంత్ రాజ్ హాజరై మండల కేంద్రంలోని శ్రీ శ్రీ శ్రీ పార్వతీ సమేత శంభు లింగేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆరాధ్య ఫౌండేషన్ తెలంగాణ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షులు జయపాల్ నాయక్,మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు



శ్రీకాంత్ నాయక్, జిల్లా నాయకులు తునికి బద్రి గౌడ్,నియోజకవర్గ నాయకులు బానోతు వెంకన్న,దుర్గరాజు, యూత్ సభ్యులు నవీన్,సుమన్, మహేందర్,మహేష్,ఫౌండేషన్ సభ్యులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# బాలల హక్కుల పరిరక్షణకు కృషి చేయాలి

*ప్రభాతవార్త, నడిగూడెం (సూర్యాపేట)*




బాలల హక్కుల పరిరక్షణ కొరకు న్యాయవాదులు, పారా లీగల్ వాలంటీర్లు కృషి చేయాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి గోవర్ధన్ రెడ్డి కోరారు. శుక్రవారం స్థానిక జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యాలయంలో జరిగిన శిక్షణ కార్యక్రమంలో ఆయన సభికులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల, బాలికలు, మనో వైకల్యం ఉన్న బాలలకు కూడా హక్కులు ఉంటాయని మానసిక వికలాంగుల రక్షణకు ఎవరైనా విఘాతం కలిగిస్తే వెంటనే జిల్లా న్యాయ సేవా సంస్థ ను ఆశ్రయించాలని కోరారు. జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి పి. శ్రీవాణి గారు మాట్లాడుతూ ప్రజలలో న్యాయ పరిజ్ఞానాన్ని పెంపొందించడం కొరకు జిల్లాలోని అనేక ప్రాంతాలలో న్యాయ విజ్ఞాన సదస్సులు నిర్వహిస్తున్నామని చెప్పారు. బాల, బాలికల హక్కుల పరిరక్షణ కొరకు తమ సంస్థ ఎల్లవేళలా సిద్ధంగా ఉంటుందని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్స్ లీగల్ ఏడ్ డిఫెన్స్ కౌన్సిల్ మెంబర్స్ సత్యనారాయణ పిళ్లే, డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ బొల్లెద్దు వెంకటరత్నం, డిస్టిక్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ బి. రవికుమార్, సి.డబ్ల్యు.సి. చైర్మన్ రమణారావు, జే.జే.బి. మెంబర్ జి. మోహన్ రావు, సైకియాట్రిస్ట్ డాక్టర్ ఎన్ .స్రవంతి, ఎన్. యాదగిరి ప్రిన్సిపల్ అరోరా లా కాలేజ్ , నల్గొండ, టూ టౌన్ ఎస్ఐ ఆంజనేయులు, తదితరులు వివిధ చట్టాల ద్వారా మైనర్ బాల బాలికలకు, మానసిక వికలాంగుల కొరకు రూపొందించిన కమిటీ మెంబర్లకు అనేక హక్కులను వివరిస్తూ పారా లీగల్ వాలంటీర్లు, పానెల్ న్యాయవాదులకు ఆయా చట్టాలలో శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ జ్యుడీషియల్ ఆఫీసర్ నరసింహ చారి, ప్యానల్ న్యాయవాదులు, లీగల్ ఏడ్ డిఫెన్స్ కౌన్సిల్ మెంబర్స్, పారా లీగల్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## పదోన్నతి పొందిన ఏఎస్ఐ సైదులుకు ఘన సన్మానం

నేరేడుచర్ల జనవరి 17 ప్రభాతవార్త నేరేడుచర్ల పోలీస్ స్టేషన్ లో ఏ ఎస్ ఐ గా పనిచేస్తున్న ఏ సైదులు ఎస్ఐ గా పదోన్నతి పొందగా శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎస్ ఐ రవీందర్ ఆధ్వర్యంలో పూలమాలలతో శాలువాలతో జ్ఞాపక తో ఘనంగా సన్మానించారు, ఈ సందర్భంగా గత సంవత్సరం నుండి నేరేడుచర్ల పోలీస్ స్టేషన్లో ఆయన చేసిన సేవలను కొనియాడారు, ఈ సన్మాన కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది లక్ష్మయ్య, శ్రీలత,సురేష్, వీరాంజనేయులు, వెంకన్న గౌడ్ ,హనుమాన్ నాయక్, గోపి, అన్వర్, జ్యోతి ,స్పందన తదితరులు పాల్గొన్నారు



# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే.

*తిరుమలగిరి జనవరి 17 ప్రభాతవార్త.*



తిరుమలగిరి మండల పరిధిలో తొండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు జెరిపోతుల సుధాకర్ మృతి చెందగా వారి భౌతికయానికి తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 10000 రూపాయలు హార్దిక సాయం అందజేసి వారి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చిన, ఈ కార్యక్రమంలో తొండ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎల్లముల నాగరాజు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సుంకరిజనార్ధన్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ప్రెస్ కన్వీన కందుకూరిలక్ష్మయ్య జేరుపోతుల యాదగిరి కేశవులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఆర్థిక సహాయం చేసిన దిర్శనపల్లి గ్రామస్తులు.

*.నూతనకల్.. జనవరి 17 ప్రభాతవార్త*



..మండల పరిధిలోని దిర్శనపల్లి గ్రామానికి చెందిన గంట అవిలయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. వారిది నిరుపేద కుటుంబం కావడంతో వారి ఆర్థిక పరిస్థితులను గమనించిన గ్రామస్తులంతా కలిసి 19500 రూపాయలను మృతుడు అవిలయ్య కుటుంబానికి శుక్రవారం ఆర్థిక సహాయంగా అందజేసి ఆ కుటుంబానికి ఆసరాగా నిలిచారు.ఈ విధంగా గ్రామంలో పేద కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేస్తున్న వారిని ప్రజలు కొనియాడారు. ఇలాంటి నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సాయం చేయడానికి యువకులు ఎల్లప్పుడూ ముందుకు వస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో నల్లెడ జలంధర్ రెడ్డి,గంట గంగ ప్రసాద్,బాదావత్ రంజిత్, పాండవుల లింగయ్య,బానోతు రమేష్, అశోక్, అయోధ్య, మహేష్, రామకృష్ణ,ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట వార్త

# సమాచార హక్కు చట్టం పకడ్బందీ అమలుకు కృషి

*ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)*

సమాచార హక్కు చట్టం ఆక్టీవిస్ట్స్ ఫోరమ్ సూర్యాపేట జిల్లా జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులు గా తుంగతుర్తి మండలం, బండరామారం గ్రామానికి చెందిన బైరోజు రామక్రిష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శిగా పాలకీడు మండలం, మూసిఒడ్డు సింగారం గ్రామానికి చెందిన జానకి రాములు నియమితులయ్యారు. ఈ మేరకు శుక్రవారం రాష్ట్ర అధ్యక్షులు బత్తుల గణేష్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైయినా రామకృష్ణ,జానకిరామ్ లు మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులను సమన్వయం చేసుకుంటూ జిల్లాలో సమాచార హక్కు చట్టం పకడ్బందీగా అమలుకు కృషి చేస్తానని, ఆర్టీఐ పై అవగాహన కార్యక్రమాలు చేపడతానని, సొసైటి బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. సహా చట్టం విషయంలో ప్రజలకు అందుబాటులో ఉంటామని తెలిపారు. సహ చట్టం ద్వారానే ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకత, జవాబుదారితనం సాధ్యమన్నారు. తమ పైన ఉన్న నమ్మకంతో తమకు బాధ్యతలను అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు మరియు కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు.

# సుధా బ్యాంక్ రజతోత్సవ వేడుకలు ప్రారంభం

*ప్రభాతవార్త, నడిగూడెం (సూర్యాపేట)*



సూర్యాపేట లో సుధా బ్యాంక్ ప్రారంభించి 25 సంవత్సరాలు పూర్తి ఐనా సందర్భంగా శుక్రవారం సుధా బ్యాంకులో రజతోత్సవ వేడుకలను బ్యాంక్ చైర్మన్ మీలా మహదేవ్, మేనేజింగ్ డైరెక్టర్ పెద్దిరెడ్డి గణేష్ లు ప్రారంభించారు. బ్యాంకులోని మినీ ఆడిటోరియంలో జరిగిన వేడుకల కార్యక్రమం లో చైర్మన్ మీలా మహదేవ్ కేక్ కట్ స్వీట్స్ పంపిణీ చేశారు.సూర్యాపేట సర్వీస్ బ్రాంచ్ లో కొత్తగా నిర్మించిన స్ట్రాంగ్ రూమ్ లాకర్లను ప్రారంభించి మొదటి లాకర్ ను భాగ్యశ్రీ వెంకన్న కు అందజేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ రజతోత్సవ వేడుకలు సందర్భంగా 3 రోజుల పాటు వేడుకలు నిర్వహిస్తునట్లు ఇస్తున్నట్లు వారు తెలిపారు.అందులో భాగంగా ఈనెల 18 శనివారం పుష్య బహుళ పంచమి సందర్భంగా 22వ త్యాగరాజ ఆరాధన ఉత్సవాలు సూర్యాపేటలోని త్రివేణి గార్డెన్లో ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎన్ఆర్ఐ ఆప్త ఫౌండర్ చిమట శ్రీనివాస్ పాల్గొంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సంగీత విధ్వంసురాలు డాక్టర్ ద్వారం లక్ష్మీ ని సన్మానించనున్నట్లు తెలిపారు. పోపూరి పల్లవి చే కర్ణాటక గాత్ర కచేరి తో పాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు అందులో బాగంగా రజతోత్సవ, త్యాగరాజ ఆరాధన ఉత్సవాల కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో బ్యాంక్ వైస్ చైర్మన్ పొనుగోటి నిర్మల డైరెక్టర్లు బొనగిరి భాస్కర్, కక్కిరేని చంద్రశేఖర్, శంకర్ లాల్, ఏపూరి శ్రవణ్ కుమార్, బానావత్ సుజాత, డాక్టర్ మీలా సందీప్ పుర ప్రముఖులు పెద్దిరెడ్డి రాజా ,తోట శ్యామ్ ,గుడిపూడి వెంకటేశ్వరరావు, అప్పంశ్రీనివాసరావు గాలి శ్రీనివాస్, భాగ్యశ్రీ వెంకన్న, తోట సత్యనారాయణ, లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ లక్ష్మారెడ్డి ఫాస్ట్ ప్రెసిడెంట్ రవీందర్ రెడ్డి, రాచకొండ శ్రీనివాస్, మేనేజర్లు సైదులు, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. .

# పరిశీలించిన ఆర్డీవో వేణుమాధవరావు

*తిరుమలగిరి జనవరి 17 ప్రభాతవార్త.*



తిరుమలగిరి మండలంలోని అనంతారం, వలావిండాల గ్రామాలలో వ్యవసాయ ఇతర భూములను శుక్రవారం సూర్యాపేట ఆర్డిఓ వేణు మా హరిప్రసాద్ తో కలిసి వ్యవసాయతర భూవలను పరిశీలించారు.రైతలు సాగు చేస్తున్న భూమి వివరాలను మండల వ్యవసాయ అధికారికీ తెలియజేసి నమోదు చేసుకోవాలన్నారు. ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నాగేశ్వరరావు, ఏవో లక్ష్మీ చైతన్య,సర్వేయర్ అలెన్ జోసెఫ్, కార్యదర్శి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలి

*బయ్యారం,జనవరి17,ప్రభాతవార్త:*

రోడ్డుభద్రత నిబంధనలు పాటించి వాహనాలు నడిపితే ప్రమాదాలకు ఆస్కారమే ఉండదని బయ్యారం ఎస్సై తిరుపతి అన్నారు. రోడ్డు భద్రతా మాసోత్స వాలను పురస్కరించుకొని శుక్రవారం బయ్యారంలోని ఆటో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వెంట పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## జనవరి 21 చలో హైదరాబాద్

### టీఏజీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పోలం రాజేందర్

*కాటారం, జనవరి 17, ప్రభాతవార్త*




ఆదివాసీల సమస్యల పరిష్కారానికై ఛలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం (టీఏజీఎస్ ) జిల్లా ప్రధాన కార్యదర్శి పొలం రాజేందర్ తెలిపారు. శుక్రవారం కాటారం మండలంలోని మద్దులపల్లి గ్రామంలో జిల్లా కమిటీ సమావేశం జిల్లా కమిటీ సభ్యులు మద్దుకూరి శ్రీను అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పోలం రాజేందర్ మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ఆదివాసి వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కేంద్ర ప్రభుత్వం ఉద్యోగాలలో ఆదివాసీల రిజర్వేషన్ తొలగింపుకు వ్యతిరేకంగా, ఆదివాసి చట్టాలను అమలు చేయాలని, ఆదివాసి ప్రాంతంలోని ఆదివాసీల అభివృద్ధి విద్య, వైద్యం, భూములకు పట్టాలు, ఉద్యోగ కల్పనా, బ్యాక్ లాగ్ పోస్టులను భర్తీ చేయాలని జనవరి 21న ఛలో హైదరాబాద్ ఇందిరా పార్క్ ఎదుట జరిగే ఆదివాసీలా మహాగర్జనకు ఆదివాసీలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలనీ పిలుపునిచ్చారు.

## పూర్వ విద్యార్థులకు సంఘమిత్ర ట్రస్ట్ ఆర్థిక సహాయం అందజేత

*భూపాలపల్లి రూరల్, జనవరి 17, ప్రభాతవార్త:*



పూర్వ విద్యార్థుల కుటుంబాలకు సంఘమిత్ర ట్రస్ట్ అండగా ఉంటుందని సంఘమిత్ర డిగ్రీ అండ్ పీజీ కళాశాల కరస్పాడెంట్, సంఘమిత్ర ట్రస్ట్ చైర్మన్ గుర్రపు రవీందర్ తెలిపారు. శుక్రవారం భూపాలపల్లి మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన బొమ్మ తిరుపతమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. ఆమె పిల్లలు ముగ్గురు సంఘమిత్ర డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో చదువుకున్నారు. కావున శుక్రవారం సంఘమిత్ర ట్రస్ట్ సభ్యులు బొమ్మ తిరుపతమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సంఘమిత్ర ట్రస్ట్ చైర్మన్ మాట్లాడుతూ సంఘమిత్ర కళాశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని, ట్రస్టు తరపున నిరుపేదలైన పూర్వ విద్యార్థులకు ఆర్థిక సహాయాన్ని కూడా అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘమిత్ర కళాశాల ప్రిన్సిపల్ ఇ. హరికృష్ణ, లెక్చరర్స్ ఆనంద్, టీ.నరేష్, ఎన్. ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు నవోదయ ఎంపిక పరీక్ష

*ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో*

జవహర్ నవోదయ విద్యాలయ ఎంపిక పరీక్ష నేడు ఉదయం 11.30 గంటలకు 80 మంది విద్యార్థుల అడ్మిషన్ కోసం నిర్వహించేందుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వరంగల్ జవహర్ నవోదయ కళాశాల ప్రిన్సిపాల్ బి. పూర్ణిమ తెలిపారు. 202526 విద్యా సంవత్సరం పూర్వపు వరంగల్ నుండి 6వ తరగతిలో ప్రవేశానికి ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. పరీక్ష రోజున పరీక్షా కేంద్రాల వద్ద పోలీసు బందోబస్త్ ఉంటుందని, విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ప్రశాంతంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆమె తెలిపారు. ఫ్లయింగ్ స్క్వాడ్ పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేయడానికి జిల్లా అధికారులను నియమించడం జరిగిందని ఆమె తెలిపారు.

# సరస్వతి పుష్కరాలను ఘనంగా నిర్వహిస్తాం

### జయశంకర్ భూపాలపల్లి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

### ఫిబ్రవరి 7, 8, 9న

### మహా కుంభాభిషేకం

*కాళేశ్వరం, జనవరి 17, ప్రభాతవార్త*



పవిత్ర పుణ్యక్షేత్రం కాళేశ్వరంలో ఫిబ్రవరి 7, 8, 9 వ తేదీలలో జరిగే మహా కుంభాభిషేకం, మే లో జరుగు సరస్వతి పుష్కరాలు ఘనంగా నిర్వహిస్తామని కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.మే15 నుండి 26 వరకు జరుగు సరస్వతీ పుష్కరాలు, ఫిబ్రవరి 7, 8, 9 తేదీల్లో జరిగే మహా కుంభాభి షేకం కార్యక్రమాలు నిర్వహణ,ఆలయ అభివృద్ధి పనులపై శుక్రవారం కాళేశ్వరం ఈఓ కార్యాలయంలో దేవస్థానం, పోలీస్, రెవెన్యూ, పంచాయతీ రాజ్, ఇరిగేషన్, ఆర్ అండ్ బి, వైద్య శాఖల జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..శ్రీ కాళేశ్వర దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే మహా కుంభాభిషేకానికి సుమారు 20 వేల వరకు భక్తులు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. గోపురం పనులు పూర్తి చేయాలని దేవస్థానం అధికారులను ఆదేశించారు. సరస్వతి పుష్కరాలకు వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా మరుగుదొడ్లు, లైటింగ్, దుస్తులు మార్చుకొను గదులు, స్నానాలు చేయడానికి కుళాయిలు, ఘాట్స్, రహదారుల మరమ్మతులు, వాహనాల పార్కింగ్ స్థలాల ఏర్పాట్లపై అధికారులకు చేయాల్సి న పనులపై దిశానిర్దేశం చేశారు. పెండింగ్ ఉన్న పనులను అన్నిశాఖల అధికారులతో సమన్వయంతో త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశించారు. పుష్కరాలు నిర్వహణకు అన్ని శాఖల అధికారులు మాస్టర్ ప్లాన్ తయారు చేయాలని సూచించారు. చేపట్టాల్సిన పనులకు సంబంధించి ఇచ్చిన నివేదకలల్లో మార్పులు, చేర్పులు ఉంటే ప్రతిపాదనలు పంపాలని సూచించారు. సరస్వతి పుష్కరాలకు అన్ని ఏర్పాట్లు ఏప్రిల్ 30వ తేది వరకు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు ఇచ్చిన నివేదికలు ఆధారంగా తయారు చేసిన ప్రణాళికలపై ఆర్కిటెక్చర్ జి.ఎస్.వి సూర్యనారాయణ మూర్తి వివరించారు. మే15 నుండి 26 వరకు నిర్వహించే సరస్వతి పుష్కరాలకు అన్ని ప్రణాళిక బద్ధంగా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని పుష్కరఘాట్ల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని సూచించారు. గోదావరి నదిలోకి వెళ్ళడానికి అనువుగా తాత్కాలిక రోడ్డు నిర్మించాలని తెలిపారు. వీఐపీ ఘాట్ నుండి పుష్కర ఘాట్లను అనుసంధానం చేసే విధంగా తాత్కాలిక రోడ్డు నిర్మించాలని తాత్కాలిక రోడ్డు నిర్మాణానికి రైతులను సంప్రదించి పుష్కారాల వరకు రహదారి నిర్మాణానికి అవకాశం ఇచ్చే విధముగా చర్యలు తీసుకోవాలని సూచించారు. పుష్కరాలకు పెద్ద ఎత్తున భక్తులు వాహనాలలో వచ్చే అవకాశం ఉంటుందని పార్కింగ్ సౌకర్యం కల్పించాలని తెలిపారు. వీఐపీ ఘాట్ వద్ద ఉన్న రోడ్డును సైతం విస్తరణ చేయాలని రైతులతో మాట్లాడి రెండు వైపులా వాహనాలు వెళ్లేందుకు తాత్కాలిక రోడ్డు నిర్మాణం చేపట్టాలని తెలిపారు. గోదావరి నది ప్రమాదాలు జరగకుండా ప్రమాదం హెచ్చరికల సూచిక బోర్డులతో కూడిన ఇనుప పెన్సింగ్ ఏర్పాటు చేయాలని, గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలని సూచించారు. ఆర్ అండ్ బి నుండి గంగారం క్రాస్, కాళేశ్వరం వరకు రోడ్డును మరమ్మత్తు చేసి అందుబాటులోకి తేవాలని, ప్రమాదాలు జరగకుండా సూచిక బోర్డులు, స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహణకు తాత్కాలికంగా పారిశుద్య ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అనంతరం తాత్కాలిక బస్ స్టాండ్ ఏర్పాటు స్థలం, విఐపి ఘాట్, ప్రధాన ఘాట్ నుండి విఐపి ఘాట్ వరకు రహదారి నిర్మాణం, మెయిన్ రోడ్డు నుండి ఘాట్ వరకు రెండు వరుసల రహదారి నిర్మాణం చేపట్టే పనులను పరిశీలించారు.ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఎస్పీ బోనాల కిషన్, డిపిఓ నారాయణ రావు, జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్, పీఆర్ ఈ ఈ వెంకటేశ్వర్లు, ఇరిగేషన్, ఆర్ అండ్ బి, విద్యుత్ శాఖల అధికారులు, ఆలయ పర్యవేక్షకులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ కట్టడాలపై అధికారుల కొరడా

### ఇంటి సామాగ్రి పనిముట్లను

### స్వాధీన పరుచుకున్న జిపి సిబ్బంది

*కాటారం, జనవరి 17, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం రేగులగూడెం గ్రామపంచాయతీ పరిధిలో గల గంగారం మూల రోడ్డు వద్ద ప్రభుత్వ భూములలో అక్రమ కట్టడాల నిర్మాణాలు జోరుగా కొనసాగుతున్నాయి. ఎలాంటి అనుమతులు లేకుండా ఇండ్ల నిర్మాణాలు చేపడుతున్నారనే సమాచారంతో రేగులగూడెం పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో అక్రమ నిర్మాణాలు చేపడుతున్న వారికి నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. అయినను కూడా అక్రమ నిర్మాణాలదారులు సంక్రాంతి పండుగ నేపథ్యంలో, ప్రభుత్వ కార్యాలయాలకు సెలవు దినాలను ఆసరా చేసుకొని నిర్మాణాల దారులు అక్రమ కట్టడాలను జోరుగా కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం అధికారులు ప్రత్యేక దృష్టి సారించి అక్రమ కట్టడాల నిర్మాణాల వద్దకు వెళ్లి సంబంధిత గ్రామపంచాయతీ సిబ్బందిచే కట్టడాలకు సంబంధించిన పనిముట్లు, ఇతర సామాగ్రిని గ్రామపంచాయతీ ట్రాక్టర్ సహాయంతో పంచాయతీ కార్యాలయానికి తరలించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా మండల పంచాయతీ అధికారి వీరస్వామి మాట్లాడుతూ... మండలంలోని ప్రభుత్వ భూములలో అక్రమ కట్టడాలు చేపడితే చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మండలంలోని పంచాయతీ కార్యదర్శులు ప్రభుత్వ భూములలో అక్రమ కట్టడాలు చేపడితే వెంటనే నూతన పంచాయతీ రాజ్ యాక్ట్ ప్రకారం తగు చర్యలు తీసుకోవాల్సిందిగా సూచించారు.



## అర్హులైన లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా ఉండాలి

### అదనపు కలెక్టర్ అశోక్ కుమార్

*టేకుమట్ల జనవరి 17 ప్రభాతవార్త :*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలైన ఆహార భద్రత కార్డు ( రేషన్ కార్డు) లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు లాంటి సంక్షేమ పథకాలలో అర్హులను గుర్తించి పారదర్శకంగా జాబితాలు తయారుచేసి ప్రభుత్వానికి సమర్పించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా అదనపు కలెక్టర్ పి అశోక్ కుమార్ శుక్రవారం అన్నారు. ఈ సందర్భంగా టేకుమట్ల మండలంలోని అంకుశాపూర్ గ్రామంలో నిర్వహిస్తున్న సర్వేను అదనపు కలెక్టర్ పి అశోక్ కుమార్, బిసిఎస్ఓ శ్రీనాథ్ సందర్శించి సర్వేను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుకు నిర్వహిస్తున్న సర్వేలో అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయాలని, ప్రతి గ్రామ పంచాయతీ నందు పరిశీలన నిమిత్తం క్షేత్రస్థాయిలో సర్వే టీమ్లను ఏర్పాటు చేయడం జరిగిందని, అర్హులైన లబ్ధిదారుల ఎంపిక అనంతరం గ్రామసభల ద్వారా ఆమోదం పొందుటకు సంబంధిత జాబితాలు పారదర్శకంగా ఉండాలని సర్వే టీం లకు పలు సూచనలు సలహాలు చేశారు. రైతు భరోసా నిమిత్తం నిర్వహిస్తున్న సర్వేలో సాగులో ఉన్న భూములను మాత్రమే పరిగణలోకి తీసుకోవాలని, సాగు లో లేకుండా ఉన్న భూములను రైతు భరోసా పథకానికి ఎంపిక చేయరాదని వారు అన్నారు. టేకుమట్ల తహసిల్దార్ కె విజయలక్ష్మి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి పనస అనిత, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ సంతోష్, గ్రామపంచాయతీ కార్యదర్శి నరేష్, వ్యవసాయ విస్తరణ అధికారి భరత్ కుమార్, ఎంజీఎన్ఆర్ఇజిఎస్ సాంకేతిక సహాయకులు వినీల గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# మాతా శిశు ఆస్పత్రిలో డాక్టర్లను నియమించండి

## మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు

మంథని ప్రభాతవార్త:



మంథని పట్టణంలోని మాతా శిశు ఆసుపత్రిలో వైద్యులు లేక గత రెండు నెలల నుండి మహిళలు ఇబ్బందులు పడుతున్నారని ఇక్కడ వెంటనే మహిళ డాక్టర్ నియమించే విధంగా చర్యలు తీసుకోవాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మాత శిశు ఆసుత్రిని సందర్శించిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు.ఆడబిడ్డల కాన్పు తల్లిదండ్రులకు భారం కాకూడదనే బీఆర్ఎస్ ప్రభుత్వంలో మాతా శిశు ఆస్పత్రి నిర్మాణం చేసి మెరుగైన సేవలు అందిస్తే నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆ ఆస్పత్రిపై పట్ల నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. మాతా శిశు ఆస్పత్రిలో ఒక వైద్యుడిని నియమించకపోవడం విచారకరమనీ ఆయన అన్నారు. రెండు నెలలుగా మాతా శిశు ఆస్పత్రిలో ఒక గైనకాలజిస్ట్ డాక్టర్‌ను నియమించడంలో ప్రభుత్వం విఫలం అయిందన్నారు.తాము ప్రజల సమస్యలపై ప్రశ్నిస్తే వాటికి సరైన సమాధానం చెప్పకుండా కింది స్థాయి నాయకులతో తనను దూషించిపిస్తున్నారని, మాతా శిశు ఆస్పత్రి విషయంలో ఒక స్పష్టత ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. మాతా శిశుఆసుపత్రిలో వైద్యురాలు లేకపోవడంతో ఆస్పత్రిలో సుమారు 20మంది సిబ్బంది ఖాళీగా ఉండాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయని ఆయన అన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి మాతా శిశు ఆస్పత్రిలో వెంటనే వైద్యురాలును నియమించి మెరుగైన సేవలుఅందించేలా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఆయన వెంట బిఆర్ఎస్ నాయకులు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఆరెపెల్లి కుమార్ శంకర్ లాల్, శంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా అంగారక చతుర్థి

## గణనాథున్ని దర్శించుకున్న భక్తులు

మంథని ప్రభాతవార్త:

గణనాథుని పూజిస్తే అంతా శుభం జరుగుతుందని సంవత్సరంలో ఒకసారి మాత్రమే వచ్చే అంగారక చతుర్థి రోజున పూజిస్తే మరింత పుణ్యం వస్తుందని భక్తులు భావించి శుక్రవారం మంథని పట్టణంలోని గణపత దేవాలయంలో భక్తులు పూజలు నిర్వహించారు. కొత్తగా చతుర్థి ఉపవాస దీక్ష చేసేవారు అంగారక చతుర్థి రోజున దీక్ష తీసుకోవడం ఒక ఆనవాయితీ. శుక్రవారం రోజు న అంగారక చతుర్థి రావటంతో అనేకమంది ఉపవాస దీక్ష చేపట్టారు. మంథని పట్టణంలోని శ్రీ మహా గణపతి దేవాల యంలో సిద్ధి, బుద్ధి సమేతంగా కొలువు తీరిన గణనాథున్ని సంకష్టహర చతుర్థిని పురస్కరించుకొని శుక్రవారం భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. ప్రతి నెలలో పౌర్ణమి తర్వాత వచ్చే చవితి తిథి రోజున సంకష్టహర చతుర్థి వస్తుంది. . ఈ రోజున ఉపవాస దీక్ష స్వీకరిస్తే జీవితంలో ఎదుర్కొం టున్న విఘ్నాలన్ని తొలగిపోతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. ఈ సందర్భంగా శ్రీ మహాగణత దేవాలయాన్ని ఎంతో అందంగా అలంకరించారు. దేవతలలో మొట్టమొదట పూజించబడే ఎంతో విశిష్టత కలిగిన శ్రీ విఘ్నేశ్వరున్ని పూజించడం వల్ల అన్ని కష్టాలు తొలగిపోయి అంతా శుభం జరుగుతుందనే విశ్వాసంతో సంకష్టహర చతుర్థి దీక్షను స్వీకరిస్తారు. ఆలయ పూజారి పల్లి రాము భక్తుల సౌకర్యార్థం అన్ని రకాల ఏర్పాట్లు చేశారు.

# కారుణ్య నియామకాల ఉత్తర్వుల అందజేత

రామగిరి ప్రభాతవార్త:



రామగుండం3 ఏరియాలోని వివిధ గనులు, విభాగాలలో విధులు నిర్వహిస్తూ అనారోగ్య కారణాల వల్ల మెడికల్ ఇన్వాలిడేషన్ అయిన, మృతి చెందిన ఉద్యోగులకు సంబంధించిన 10 మందికి కారుణ్య నియామక ఉద్యోగాల ఉత్తర్వులను శుక్రవారం జి.ఎం. కార్యాలయం నందు నిర్వహించిన కార్యక్రమంలో రామగుండం 3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర రావు అందజేశారు. ఈ సందర్భంగా వారు మా ట్లాడుతూ ఉన్నత చదువులు చదివినప్పటికీ ప్రభుత్వ ఉద్యోగానికి ఉన్న ప్రాధాన్యతను గుర్తించి సింగరేణి సంస్థలో బదిలీ వర్కర్ ఉద్యోగంలో చేరుతున్నారని, అయితే ఆ స్థాయికి తగ్గట్టుగా పని చేస్తూ, అధికారులు, సూపర్ వైజర్ల ఆదేశాలను పాటిస్తూ అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ, భద్రతతో విధులు నిర్వహించాలని కోరారు. సింగరేణి సంస్థలో ఉద్యోగం రావడం ఒక వరం లాంటిదని, చెడు అలవాట్లకు బానిసై విధులకు గైర్హాజరు కావద్దని, సీనియర్ ఉద్యోగుల దగ్గర క్రమశిక్షణతో పని నేర్చుకొని, కలిసి కట్టుగా పనిచేసి మున్ముందు మంచి పదోన్నతులు సాధించి కుటుంబం తో పాటు సంస్థ అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు ఎం.రామచంద్ర రెడ్డి, కోట రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం అధ్యక్షుడు సి.హెచ్. వెంకట రమణ, ఎస్వోటుజీఎం గుంజపడుగు రఘుపతి, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, డివైపిఎం వి.సునీల్ ప్రసాద్ పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు

రామగిరి ప్రభాతవార్త:




రామగిరి మండలం వెంకట్రావుపల్లి గ్రామంలో మాజీ సర్పంచ్ బుర్ర శశికళ ముత్యాలు గౌడ్ సహకారంతో లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటీనరీకాలని ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. రేకుర్తి కంటి ఆసుపత్రి, కరీంనగర్ ఆధ్వర్యంలో డాక్టర్ ప్రభాకర్ మరియు డాక్టర్ శరణ్య ఆధ్వర్యంలో పరీక్షలు చేసి ఆపరేషన్ అవసరం ఉన్న వారిని ఎంపిక చేసి ఉచిత రవాణా సౌకర్యం కల్పించి రేకుర్తి హాస్పిటల్ తీసుకెళ్లడం జరిగింది. అనంతరం క్లబ్ అధ్యక్షుడు మొలుమూరి శ్రీనివాస్,మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ కార్పొరేట్ హాస్పిటల్ ధీటుగా కంటి ఆపరేషన్ రెకుర్తి హాస్పటల్లో అన్ని సౌకర్యాలు కల్పించి ఉచితంగా ఆపరేషన్ చేయడం జరుగుతుందన్నారు. భవిష్యత్తులో ఇంకా ఎంతో మంది పేదవారికి సహాయం చేయడం లక్ష్యంగా లయన్స్ క్లబ్ ముందుకు వెళ్తుందని తెలిపారు. మీ గ్రామంలో కూడా వైద్య శిబిరం ఏర్పాటు చేయాలనుకుంటే లయన్స్ క్లబ్ ను సంప్రదించాలని కోరారు.ఇట్టి కార్యక్రమానికి సహకరించిన రేకుర్తి హాస్పిటల్ చైర్మన్ కొండ వేణుమూర్తి, వైస్ చైర్మన్ సిదుర సురేష్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు మేకల మారుతి యాదవ్, పరంకుసం శ్రీనివాస్ చారి మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# సింగరేణిలో భూసేకరణ పై యజమాన్యం దృష్టి

## -ఎస్టేట్ జీఎం నలజాల రాధాకృష్ణ

రామగిరి ప్రభాతవార్త:

సింగరేణిలో పలు ఓపెన్ కాస్ట్ ల విస్తీర్ణకు భూసేకరణ చేయడంపై యాజమాన్యం దృష్టిసారించిందని శుక్రవారం కొత్తగూడెం కార్పొరేట్ నుండి వచ్చిన ఎస్టేట్ జీఎం నలజాల రాధాకృష్ణ తెలిపారు. సెంటినరీ కాలనీ ఆర్జీ 3, గోదావరిఖనిలోని ఆర్జీ1 జీఎంలు నరేంద్ర సుధాకర్ రావు, డి.లలిత్ కుమార్ లను ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. భూ సేకరణ పై వారితో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్జీ3 డివిజన్ ఓసీపీ1 లో 330 హెక్టార్ల అటవీ శాఖ భూమి, ఓసీపీ2లో 88 ఎకరాల పట్టా భూమి ,జీడికే5 వ ఓపెన్ కాస్ట్ లో 103 ఎకరాల భూమికి అవార్డు పాస్ చేయడం జరిగిందని తెలిపారు. ఆర్.జీ1 సుందిల్లలో 265 ఎకరాల భూమి మైనింగ్ లీజ్ కింద ఉందని, కొందరు వ్యక్తులు వాటిలో పంటలు పండిస్తున్నారని, దీనిని త్వరలో స్వాధీనం చేసుకుంటామని తెలిపారు. మణుగూరు వీకే ఓపెన్ కాస్ట్ లో 928 హెక్టార్ల భూమి ఫేజ్1 కింద క్లియరెన్స్ వచ్చిందని, ఫేజ్2 కు ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు.మణుగూరు ఓపెన్ కాస్ట్ కు 58 ఎకరాల అటవీ శాఖ భూమి, 160 హెక్టార్ల పట్టా భూమి, జె.కె ఓపెన్ కాస్ట్ లో 152 నుండి హెక్టార్ల భూమి, గోలేటి ఓపెన్ కాస్ట్ కి 615 హెక్టార్ల భూమి, శ్రీరాంపూర్ ఓపెన్ కాస్ట్ కు 200 హెక్టార్ల భూమి, ఆర్.కే ఓసీపీకి ఫేజ్2 లో 365 హెక్టార్ల అటవీ శాఖ భూమి అవసరం ఉందని తెలిపారు. ఇతర ఓపెన్ కాస్ట్ లకు భూమి అవసరం ఉందని అన్నారు. ముఖ్యంగా సీ అండ్ ఎండీ బలరాం, డైరెక్టర్(పా) జి. వెంకటేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో భూసేకరణ వేగవంతంగా పూర్తి చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ఎస్టేట్ ఆఫీసర్ కనేవెన.ఐలయ్య, అడిషనల్ మేనేజర్ సురేష్, డిప్యూటీ మేనేజర్ శ్రీనివాస్,జూనియర్ ఎస్టేట్ ఆఫీసర్ ఆకుల శ్యామల ఉన్నారు.

# బ్యాంకింగ్, ఆర్ ఆర్ బి పరీక్ష కోసం 100 రోజుల ఉచిత శిక్షణ

భూపాలపల్లి రూరల్, జనవరి 17, ప్రభాతవార్త:

ఆర్ఆర్‌బి,ఎస్ ఎస్ సి, బ్యాంకింగ్ రిక్రూట్మెంట్ ఫౌండేషన్ కోర్సు కోసం 100 రోజుల ఉచిత శిక్షణ ఇవ్వనున్న శ్రీమతి. టి శైలజ జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత గల అభ్యర్థులు డబ్ల్యు డబ్ల్యు డాట్. టీజీ బిసి స్టడీ సర్కిల్. సిజీజీ. గౌడ్ డాట్ ఇన్ ఆన్ లైన్ ద్వారా ఈనెల 20వ తేదీ నుండి ఫిబ్రవరి 9వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన సూచించారు

# రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగుల డైరీ ఆవిష్కరించిన ఎస్టిఓటి

మంథని ప్రభాతవా ర్త:



రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం డైరీ, క్యాలెండర్ ను శుక్రవారం మంథనిలో సబ్ ట్రెజరీ అధికారినీ అరుణ రేఖ ఆవిష్కరించారు. మంథని సబ్ ట్రెజరీ అధికారి కార్యాలయం లో జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న సంఘబాధ్యులు కొమురోజు శ్రీనివాస్,ఖాజా మహ్మద్ , కుక్కడపు రామయ్య , చందుపట్ల సుధాకర్ రెడ్డి తో పాటు పలువురు పాల్గొన్నారు.

# ఉద్యోగులకు క్వార్టర్ల కేటాయింపు కొరకు కౌన్సిలింగ్

రామగిరి ప్రభాతవార్త:



రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు ఆదేశాల మేరకు రామగుండం3 అడ్రియాల ప్రాజెక్టు ఏరియాలలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు సెంటినరీ కాలనీలో గల క్వార్టర్ల కేటాయింపు కొరకు శుక్రవారం నాడు సెక్యూరిటీ కార్యాలయ ఆవరణలో క్వార్టర్ల కేటాయింపు కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. మొత్తము 175 ఖాళీ క్వార్టర్లు ఉండగా, ఫ్రెష్ అలాట్మెంట్, చేంజ్ ఆఫ్ క్వార్టర్ల కొరకు 61 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకోగా, 26 మంది ఉద్యోగులు హాజరై, 21 మంది క్వార్టర్లను ఎంపిక చేసుకున్నారు. వారికి త్వరలోనే క్వార్టర్ల కేటాయింపు పత్రాలు ఇస్తామని ఎస్వోటుజీయం జి.రఘుపతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం. రామచంద్రారెడ్డి, సాయికృష్ణ, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, సివిల్ డిజియం రాజేంద్ర కుమార్, ఎస్టేట్స్ అధికారి కె.ఐలయ్య, డి.పి.ఎం.గుర్రం శ్రీహరి, క్వార్టర్ల విభాగం సిబ్బంది మహేందర్, సదయ్య తదితరులు పాల్గొన్నారు.

# నూతన ప్రభుత్వ పథకాలపై గ్రామ సభలు

## - ముత్తారం ఎంపిడిఓ సురేష్

ముత్తారం, ప్రభాతవార్త.

ఈ నెల 26 నుంచి రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా అమలు చేయనున్న 4 ప్రభుత్వ పథకాలకు సంబంధించి గ్రామ సభలు నిర్వహించనున్నట్లు ముత్తారం ఎంపిడిఓ సురేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 22, 23 తేదీలలో మండలంలోని అన్ని గ్రామాల్లో గ్రామ సభలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 22న దరియాపూర్, లక్కారం, ఓడేడు, సీతంపేట, 23న అడవి శ్రీరాంపూర్, హరిపురం, ఇప్పల్లపల్లి, కేశనపల్లి, ఖమ్మంపల్లి, మచ్చుపేట, ముత్తారం, మైదంబండ, పారుపల్లి, పోతారం, జిల్లెల్లపల్లి గ్రామాల్లో గ్రామ సభలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. సకాలంలో ప్రజలందరూ సభల్లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# విద్యుత్ సరఫరాలో అంతరాయం

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండలంలోని అడవీ శ్రీరాంపూర్, లక్కారం సబ్ స్టేషన్ పరిధిలో మరమ్మత్తుల దృష్ట్యా నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ ముత్తారం అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ ఒక ప్రకటనలో తెలిపారు. మూడవ శనివారం సందర్భంగా సబ్ స్టేషన్‌లో మరమ్మత్తులను చేపట్టడం జరుగుతుందని, ఇందులో భాగంగా నేడు మధ్యాహ్నం 3.30గంటల నుంచి 5గంటల వరకు విద్యుత్ సరఫరాల నిలిపివేయబడుతుందని, విద్యుత్ వినియోగదారులకు అంతరాయంకు సహకరించాలని కోరారు.

# సాగుకు యోగమైన భూములకే రైతు భరోసా

## జిల్లా కలెక్టర్ హనుమంతరావు

భువనగిరి, బొమ్మలరామారం, తుర్కపల్లి, బీబీనగర్ ,యాదగిరిగుట్ట జనవరి 17 ప్రభాతవార్త :

రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు,



ఇందిరమ్మ ఇండ్లు వంటి ప్రభుత్వ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందజేయడం కోసం క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహిస్తున్నామని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు. శుక్రవారం యాదగిరిగుట్ట మున్సిపాలిటీలోని యాదగిరి పల్లి, తుర్కపల్లి మండలంలోని వెలుపులపల్లి, బొమ్మలరామారం మండలం లోని ప్యారారం గ్రామం, బీబీనగర్ మండలం, గ్రామ పంచాయతీ, భువనగిరి మండలం లోని అనంతారం గ్రామాల్లో రైతు భరోసా, రేషన్ కార్డుల జారీ ప్రక్రియ ను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆయా సర్వే నంబర్లు లలో గల రైతులకు సంబంధించిన పట్టా భూములను, అసైన్డ్ స్థలాలను పరిశీలించి అధికారులను వివరాలను అడిగి తెలుసుకున్నారు. సర్వే లో భాగంగా వ్యవసాయ భూమి దగ్గరికి వెళ్లి రైతు దగ్గర నుండి వివరాలు సేకరించారు. కలెక్టర్ రైతు తో మాట్లడుతూ ఎంత వ్యవసాయ భూమి ఉందని, దానిలో ఎంత మేరకు ఇల్లు, ప్లాట్లు చేయడం జరిగిందని ఆరా



తీశారు. ఇందులో వ్యవసాయ యోగ్యమైన భూమికి మాత్రమే రైతు భరోసా వర్తిస్తుందని తెలిపారు. అర్హుల ఎంపిక ఎంత ముఖ్యమో అనర్హుల ఏరి వేత కూడా అంతే ముఖ్యం అన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలకూ అనుగుణంగా రైతు భరోసా పథకానికి సంబంధించిన వ్యవసాయ యోగ్యమైన భూములకు మాత్రమే రైతు భరోసా వర్తిస్తుందని కలెక్టర్ తెలిపారు. భూభారతి (ధరణి ) పోర్టల్ లో నమోదైన వ్యవసాయ భూములకే రైతు భరోసా చెల్లిస్తుందని, లేఅవుట్లు చేసిన భూములు,రాళ్లు, రప్పలు, నాలా కన్వర్షన్, చేసిన భూములు, సాగుకు అనువుగా లేని భూములను నిశితం గుర్తించి రైతు భరోసా తొలగించాలని సంబంధిత అధికారులకు సూచించారు. రేషన్ కార్డు ల కోసం దరఖాస్తు చేసుకున్న వారి వివరాల ప్రకారం పలు లబ్ధిదారుల ఇళ్ల కు వెళ్లి వారి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఇంటి సభ్యులతో మాట్లాడారు ఇంట్లో ఎంతమంది కుటుంబ సభ్యులు వుంటారని , ఏమి వృత్తి చేస్తారు, ఇల్లు ఎవరి పేరు మీద ఉందని, ఏమి అయినా పొలం వుందా అని వివరాలు సేకరించారు. రికార్డులను పరిశీలించారు. ఫీల్డ్ వెరిఫికేషన్ లో తప్పిదాలకు తావు లేకుండా పూర్తి పారదర్శకంగా లబ్ధిదారుల జాబితాను రూపొందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. దారిద్ర రేఖకు దిగువన ఉన్న వారికీ ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో తాసిల్దార్లు, రాజా ఎంపీడీవోలు దేశ నాయక్, శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ ,ఝాన్సీ భాయ్, రాజా త్రివిక్రమ్, శ్రీనివాస్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం

మఠంపల్లి. జనవరి 17 ప్రభాతవార్త:



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీ లక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం ను అర్చకులు శుక్రవారంశాస్త్రోక్తంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు ,అర్చనలు నిర్వహించారు . స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లి రావు, విజయ్ కుమార్ ,ఆలయ కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు పద్మనాభచార్యులు, రామాచార్యులు, లక్ష్మీనరసింహమూర్తి, బద్రి నారాయణ చార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. .

# గ్రామ కమిటీల ద్వారానే అభివృద్ధి సాధ్యం

మాడుగులపల్లి, జనవరి 17 మాడుగులపల్లి.

మన ఊరు మన ఎమ్మెల్యే కార్యక్రమం లో భాగంగా, మిర్యాలగూడ నియోజకవర్గం, మాడుగులపల్లి మండల గ్రామాలైన, పాముల పాడు, చిరుమర్తి, చర్ల గూడెం, ఆగా మోత్కూర్, కల్వల పాలెం, బొమ్మకల్, గంద్రవాని గూడెం, కుక్కడం గ్రామాలలో పర్యటించిన మిర్యాలగూడ శాసన సభ్యులు బత్తుల లక్ష్మా రెడ్డి, ఈ సందర్భంగా, ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీలా ద్వారానే, అభివృద్ధి సాధ్యమవుతుందని మాట్లాడారు. మండల వ్యాప్తంగా, 89 మందికి కళ్యాణ లక్ష్మి చెక్కులను అందచేసినట్లు, దాదాపు యనభై తొమ్మిది లక్షల పదివేల రూపాయలను పంపిణి చేసినట్లు తహసీల్దార్ శ్రీరామ్ సురేష్ తెలిపారు. ఈ కార్యక్రమం లో మండల ఎమ్ పి డి ఓ తిరుమల స్వామి, ఏ ఈ లు, పంచాయతీ కార్యదర్శి లు, కాంగ్రెస్ వేణుగోపాల్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు,



కాంగ్రెస్ యూత్ ప్రెసిడెంట్ చింత కాయల సురేష్,మీనా రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,చింత కాయల సతీష్, మోహన్ రెడ్డి, అందెం యాదయ్య, వళ్ళోజు ప్రసాద్, భూపతి ఊషయ్య, చింత కుంట్ల శ్రీనివాస్ రెడ్డి, ఆర్ సి రెడ్డి, బట్టు మాధవ రెడ్డి మొదలగువారు పాల్గొన్నారు.

# రహదారుల నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

## కలెక్టర్ తేజస్ నందలాల్‌పవర్

ప్రభాతవార్త, నడిగూడెం (సూర్యాపేట)




రోడ్ల పనులను నాణ్యత ప్రమాణాలతో ప్రజావసరాలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పనులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. శుక్రవారం సాయంత్రం పంచాయతీరాజ్, రోడ్లు భవనాల శాఖ ఆధ్వర్యంలో రోడ్లు నిర్మాణాలు చేపట్టే క్రమంలో తీసుకోవాల్సి న జాగ్రత్తలు తదితర అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టే క్రమంలో సంబంధిత శాఖ ఇంజనీర్లు మిషన్ భగీరథ ఇంజనీరింగ్ అధికారులు సమన్వయంతో రోడ్ల నిర్మాణ కు సహకరించాలని కొన్నిచోట్ల నీటి సరఫరా పాత పైపులైన్లు పరిశీలించాలని, కాల పరిమితి ఆయనచో వాటి స్థానంలో రోడ్లకు ఇరువైపులా ముందస్తుగా క్షేత్ర స్థాయిలో పరిశీలించి నేటి సరఫరా పైపులైన్లు నిర్మాణం చేపట్టాలని వాటి అంచనా నివేదిక సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. రోడ్డు భవనాల శాఖ ఆధ్వర్యంలోని రోడ్లన్నీ టెండర్లు పూర్తయ్యాయని ఈఈ సీతారామయ్య కలెక్టర్కు వివరించారు. గడేపల్లి టు జాన్పాడు రోడ్, అనంతగిరి టు చాన్పల్లి, దొండపాడు ఎన్హెచ్ 9 పనులు పూర్తయ్యాయని టెండర్లు పూర్తయిన పనులన్నీ 24 నుండి పనులు మొదలు పెడతామని తెలిపారు. కొన్నిచోట్ల ఎలక్ట్రికల్ స్తంభాలు షిఫ్టింగ్ జరుగుతుందని అది పూర్తయిన వెంటనే బీటీ రోడ్డు నిర్మాణం చేపడతామని ఈఈ పేర్కొన్నారు సూర్యాపేట పట్టణంలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ కొరకు స్థల పరిశీలన చేయాలని కలెక్టర్ ఈఈకి ఆదేశించారు. మంజూరైన పనులు చేపట్టడంలో జాప్యం ఉండకూడదని రోడ్ల పనులు త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. పంచాయతీరాజ్ శాఖ చేపట్టిన సిసి రోడ్లు డ్రైన్లు ఎంజిఎన్ఆర్ఇజిఎస్ కింద చేపట్టిన రోడ్లన్నీ మార్చి 30 ఒకటో తేదీ కల్లా పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాలో చేపట్టిన ఆయుష్ బిల్డింగులని ఏప్రిల్ మొదటి వారంలో పూర్తయ్యేటట్లుగా పనులు జరగాలన్నారు. మండలాల్లోని అన్ని పాఠశాలలో టాయిలెట్స్ నిర్మాణం మార్చి రెండో వారంలో పూర్తి చేయాలన్నారు. ఎమ్మార్ఆర్,సి ఆర్ ఆర్ కింద చేపట్టిన పనులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. మిగిలి ఉన్న 2తీబీరీ పనులు త్వరగా పూర్తి చేయాలని పంచాయతీ అధికారులకు కలెక్టర్ ఆదేశించారు . ఈ కార్యక్రమంలో ్ఖు ఎస్సీ ప్రకాష్ ,ఈఈ వెంకటయ్య,ఈ ఈ ఆర్ అండ్ బి సీతారామయ్య, డి ఈ పవన్, మిషన్ భగీరథ ఇంజనీర్లు అరుణ్ కుమార్ రెడ్డి అధికారులు పాల్గొన్నారు.

# క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో వ్యవహరించాలి

. మిర్యాలగూడ. జనవరి 17 ప్రభాతవార్త:



క్రీడలలో గెలుపు ఓటములు సహజమని అదే స్ఫూర్తితో క్రీడాకారులు వ్యవహరించాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తు ల లక్ష్మారెడ్డి(తీలిళి) అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నూకల వేనన్న మిత్ర బృందం ఆధ్వర్యంలో గత 6 రోజులుగా నిర్వహిస్తున్న ఎన్వీఆర్ క్రికెట్ కప్ నియోజకవర్గం స్థాయి క్రికెట్ టోర్నమెంట్ శుక్రవారం ముగిసింది. తుది పోరులో సి బి కే జు/ళీ ఎన్ వి ఆర్ జట్ల మధ్య జరిగిన హోరాహోరిపోరులో సీబీకే జట్టు విజేతగా నిలిచి కప్పును సొంతం చేసుకున్నట్లు తెలిపారు. క్రీడలు ముగింపు సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ క్రీడలలో గెలిచినవారు బాధ్యతతో వ్యవహరించాలని, ఓడినవారు అదే స్ఫూర్తితో తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకుని గెలుపు వైపు పయనించాలన్నారు. తప్పుడు మార్గంలో పయనించకుండా సన్మార్గంలో పయనించేందుకు క్రీడలు దోహదం చేస్తాయని, వాటితో పాటు శారీరకదారుఢ్యం, మానసికోల్లా సం కలుగుతుందన్నారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించిన నిర్వాహకులను అభినందించారు. గుమ్మిత వెంకటరెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారుడు భూమిత నవీన్ రెడ్డి మ్యాన్ ది మ్యాచ్, మ్యాన్ ఆఫ్ దసిరీస్, బెస్ట్ బ్యాట్మెంటన్, బెస్ట్ బౌలర్, బెస్ట్ ఫీల్డర్ కు తమ సొంత ఖర్చులతో ప్రోత్సకానందిస్తూ క్రీడాకారులకు క్రికెట్ బ్యాట్, బూట్లు పంపిణీ చేశారు. ఈ క్రీడా పోటీల్లో ద్వితీయ బహుమతి సాధించిన ఎన్ వి ఆర్ 11 గ్రౌండ్ టీం ను అభినందించారు. విజేతలకు మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ యూసుఫ్ తో కలిసి ఆయన బహుమతుల ం దజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ వి ఆర్ ఫౌండేషన్ అధినేత నూకల వేణుగోపాల్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాల కృష్ణ, కౌన్సిలర్లు రవి నాయక్, ఎండి జానీ పాషా, ముది రెడ్డి నర్సిరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు దీ రావత్ ధర్మానాయక్, ఇన్చార్జిలు రమేష్ నాయక్ చక్రి నాయక్, పార్టీసామాజిక మాధ్యమ కన్వీనర్ పాతూరి శరత్, ఫౌండేషన్ సభ్యులు అశోక్ నాయక్, అశోకా చారి, కృష్ణ, అనిల్ కుమార్, నాగునాయక్, భీమేష్ కోటి మస్తాన్ లతో పాటు కాంగ్రెస్ నాయకులు, బి ఎల్ ఆర్ బ్రదర్స్ తదితరులున్నారు